PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 149 | విజయవాడ, బుధవారం 31 డిసెంబర్ 2025 | 8 + 10 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 31 December 2025 | Rs

లౌకికత్వానికే ప్రమాదం

- ఆర్ఎస్ఎస్ దాడులపై న్యూయార్క్ టైమ్స్ కథనం
- మత విభజన తీవ్రం
- అన్ని వ్యవస్థల్లోకి చొరబాటు
- పారదర్శకత కరువు

5

గ్రూప్-2 పోస్టుల భర్తీకి లైన్ క్లియర్

ప్రజాశక్తి-అమరావతి

గ్రూప్-2 పోస్టులను భర్తీ చేసేందుకు ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి హైకోర్టు పచ్చ జెండా ఊపింది. 2023లో ఎపిపిఎస్‌సి 829 గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో మహిళలు, వికలాంగులు, మాజీ సైనికులు, క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్ల కేటాయింపు వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను డిస్మిస్ చేస్తూ జస్టిస్ న్యాపతి విజయ్ మంగళవారం తీర్పు చెప్పారు. ఆర్కే సబర్వాల్ కేసులో సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా గ్రూప్-2 పోస్టుల భర్తీకి రిజర్వేషన్ల రోస్టర్‌ను ఖరారు చేసేలా ఉత్తర్వులివ్వాలంటూ విశాఖకు చెందిన ఎం పార్థసారథి.. హైకోర్టును ఆశ్రయించారు. మహిళలు, వికలాంగులు, మాజీ సైనికులు, క్రీడాకారులకు ప్రత్యేక రోస్టర్‌ను ఖరారు చేయడాన్ని కడపకు చెందిన కనుపర్తి పెంచలయ్య సహా నలుగురు ఇంకో పిటిషన్ వేశారు. ఇతరులు కూడా వ్యాజ్యాలను దాఖలు చేశారు. పిటిషనర్లతోపాటు అర్హులైన అభ్యర్థుల తరపున వాద ప్రతివాదనలు పూర్తికావడంతో హైకోర్టు మంగళవారం నాడు ఈ తీర్పు వెలురించింది.

టి20 సిరీస్ క్లీన్‌స్వీప్

చివరి మ్యాచ్‌లో శ్రీలంక మహిళలపై 15పరుగులతో టీమిండియా గెలుపు

తిరువనంతపురం: ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌ను నెగ్గిన భారతజట్టు శ్రీలంకతో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను 5-0తో క్లీన్‌స్వీప్ చేసింది. శ్రీలంకతో మంగళవారం జరిగిన చివరి, ఐదో టి20లో హర్మన్‌ప్రీత్ సేన 15 పరుగుల తేడాతో గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 175పరుగులు చేయగా.. ఛేదనలో శ్రీలంక మహిళలు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 7వికెట్లు కోల్పోయి 160పరుగులే చేయగల్గింది. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(68) అర్ధసెంచరీకి తోడు అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి బ్యాటింగ్‌లో రాణించగా.. శ్రీలంకజట్టులో ఓపెనర్ పెరీరా(65), ఇమేషా దులాని(50) అర్ధసెంచరీతో మెరిసినా.. మిగిలిన బ్యాటర్లు నిరాశపరిచారు. దీంతో ఆ జట్టు విజయానికి 15 పరుగుల దూరంలో నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు, సిరీస్ షెఫాలీ వర్మకు దక్కాయి. విశాఖ వేదికగా జరిగిన తొలి రెండు టి20లతోపాటు తిరువనంతపురంలో జరిగిన మిగిలిన మూడు మ్యాచుల్లోనూ ఓడిన శ్రీలంక జట్టు వైట్‌వాష్‌కు గురైంది. విశాఖ రెండు టి20ల్లో 130 పరుగులు దాటని లంక జట్టు.. తిరువనంతపురంలో జరిగిన మూడో టి20లో కేవలం 112 పరుగులకే పరిమితమైంది. ఈ మూడు మ్యాచుల్లో సునాయాసంగా నెగ్గిన భారతజట్టు మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో టీమిండియా ఓపెనర్ షెఫాలీ వర్మ మూడు అర్ధసెంచరీలతో రాణించగా.. తెలుగు తేజం, కడప అమ్మాయి శ్రీచరణి తొలి టి20లో ఒక వికెట్ మాత్రమే తీసినా.. రెండో టి20లో కేవలం 23 పరుగులకే రెండు వికెట్లు పడగొట్టి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించింది. నాలుగు, ఐదు టి20ల్లో ఒక్కో వికెట్‌తో మెరిసింది.

టి20 సిరీస్ ట్రోఫీతో అమన్‌జ్యోత్‌కౌర్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తిశర్మ

కొడవలూరు మండలం రాజుపాలెం వద్ద సిపిఎం, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నిర్బంధం మధ్య ప్రజాభిప్రాయ సేకరణ

- నెల్లూరు జిల్లా ఇఫ్‌కో సెజ్ వద్ద అడుగడుగునా పోలీసుల అడ్డంకులు
- కాలుష్య పరిశ్రమలు మాకొద్దంటూ ముక్తకంఠంతో తేల్చి చెప్పిన జనం

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాలో స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న ఇథనాల్ ప్లాంట్లపై మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రహసనంగా మారింది. ముందస్తు అరెస్టులు, నిర్బంధాల నడుమ అధికారులు మమా అనిపించారు. నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాచర్లపాడులోని కిసాన్ సెజ్‌లో ఏర్పాటు తలపెట్టిన రెండు ఇథనాల్ పరిశ్రమలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యాన అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులను, ప్రజలను రానీయకుండా అడ్డుకున్నారు. ప్రజలు 'మాకు పరిశ్రమలు కావాలి. కానీ, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు మాత్రం వద్దు. మా పిల్లలకు ఉద్యోగాలు, ఉపాధి చూపించండి. అలాగని చిమ్మె, మరుగుదొడ్లు శుభ్రం చేసే ఉద్యోగాలు ఇస్తామంటే ఒప్పుకోం' అంటూ తేల్చిచెప్పారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించిన సిపిఎం, ఇతర వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులను రాజుపాలెం సెంటర్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలువురు సిపిఎం నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. ఇథనాల్ పరిశ్రమలను వ్యతిరేకిస్తూ ఇఫ్‌కో కిసాన్ సెజ్ బయట మహిళలు నిరసన తెలిపారు.

కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ ఎన్.అశోక్‌కుమార్ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కిసాన్ సెజ్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సిఇఒ సుధాకర్‌రావు వివరించారు. రామ్మీ బయో ప్రైవేట్ లిమిటెడ్ 370 కిలోలీటర్లు, గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ 200 కిలోలీటర్ల ఇథనాల్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ అభిప్రాయాలు తెలియాలని కోరారు. తొలుత రేగడచెలిక సర్పంచ్ శ్రీనివాసులు మిగతా 2లో

ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి

- నెల్లూరు జిల్లాలో పోలీసు నిర్బంధానికి వామపక్షాల ఖండన

2

నేటి నుంచి అమల్లోకి కొత్త జిల్లాలు

- తుది నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో ఆమోదించిన నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు, చేర్పులకు సంబంధించి మంగళవారం తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెరిగింది. మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాను మదనపల్లె కేంద్రంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. వీటితోపాటు 5 రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దులు ఏర్పాటు చేస్తూ తుది నోటిఫికేషన్ విడుదలైంది. నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలికి మార్చారు. సామర్లకోట మండ లాన్ని కాకినాడ నుంచి పెద్దాపురానికి మార్చారు. పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీ స్ట్రక్చర్ చేశారు. పెనుగొండ పేరును వాసవీ పెనుగొండగా మార్చారు. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మారుస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నెల్లూరు జిల్లా కందుకూరు, బాపట్ల జిల్లా నుంచి అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపారు.

మరోసారి

బడులు మూత

- విలీనం పేరుతో కసరత్తు
- విద్యార్థులు తక్కువ ఉన్నారంటూ సాకు
- వివరాల సేకరణకు ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆగడం లేదు. విలీనం పేరుతో గత వైసిపి ప్రభుత్వం వేల సంఖ్యలో పాఠశాలలకు మూతవేసిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న సాకుతో పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్ని స్తోంది. దీనికి పాఠశాలల విలీనమన్న పేరు పెడు తోంది. మండల విద్యాశాఖ అధికారుల (ఎంఇవో)తో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సోమవారం నిర్వహిం చిన వెబెక్స్ సమావేశంలో విద్యార్థుల తక్కువగా ఉన్న పాఠశాలల వివరాలు సేకరించాలని మౌఖికంగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పాఠశాలల్లో విద్యార్థులను తరలించేందుకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల కూడా సేకరించాలని చెప్పినట్లు తెలిసింది. విద్యార్థుల సంఖ్య 5లోపు ఉన్న ఫౌండేషన్ స్కూల్స్, విద్యార్థుల సంఖ్య 10లోపు ఉన్న బేసిక్ స్కూల్స్, 30లోపు ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్స్, విద్యార్థుల సంఖ్య 50 లోపు ఉన్న హైస్కూళ్లను గుర్తించాలని కమిషనర్ ఎంఇఓలను ఆదేశించినట్లు తెలిసింది. వీటి వివరాలు తయారు చేసి, ఆ స్కూళ్లల్లో ఉన్న విద్యార్థులను ఎక్కడ కలపాలో వివరాలతో కూడిన నివేదికను అందించాలని చెప్పినట్లు సమాచారం. విలీనం పేరుతో 3,4,5 తరగతుల విద్యార్థులను కిలోమీటర్ పరిధిలో ఉన్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోకి విద్యాశాఖ పంపేసింది. ఈ ప్రక్రియ వల్ల సుమారు 2వేల పాఠశాలలు మూతపడ్డాయి. అదేవిధంగా కొన్ని వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ టీచర్లకే పరిమితమయ్యాయి. కూటమి ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్ పేరుతో ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను విలీనం చేసింది. ఈ విధానం వల్ల సుమారు 2వేల బేసిక్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 10లోపు, సుమారు వెయ్యి ఫౌండేషన్ పాఠశాలల్లో 5లోపు విద్యార్థుల సంఖ్య పడిపోయినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

సంఖ్య పెంచేందుకు చర్యలేవి?

ఒక్క పాఠశాల కూడా మూతవేయబోమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పదేపదే చెబుతున్నారు. ఇప్పుడు విద్యాశాఖ అధికారులు పాఠశాలలను విలీనం పేరుతో పాఠశాలలకు తాళం వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. విద్యార్థుల తక్కువగా ఉన్న పాఠశాలలను ఎలా బలోపేతం చేయాలనే అంశంపై ప్రభుత్వం గానీ, విద్యాశాఖ అధికారులు గానీ దృష్టి సారించలేదు. ఈ ఏడాది సుమారు 4,750 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. ఈ పాఠశాలల్లో విద్యార్థులను పెంచేందుకు విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మరోపక్క ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. 2020-21 విద్యాసంవత్సరంలో మిగతా 2లో

సర్వాంగ సుందరంగా ముస్తాబైన విశాఖ

- అరుణ తోరణాలతో ఎరుపెక్కిన సాగర తీరం

నేటి నుంచి సిఐటియు 18వ అఖిల భారత మహాసభ

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

కార్మికోద్యమానికి దిక్సూచిగా ఉన్న సిఐటియు పద్దెనిమిదవ అఖిల భారత మహాసభకు ఆతిథ్యమిస్తున్న విశాఖ ఉక్కు నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. బుధవారం నుండి అయిదు రోజుల పాటు జరిగే ఈ మహాసభకు దేశ నలుమూలల నుంచి 1600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. పలు పోరాటాల్లో రాటు దేలిన కార్మిక యోధులకు సాదరంగా స్వాగతం పలుకుతూ బ్యానర్లు, హోర్డింగ్‌లు వెలిశాయి. నగరంలోని ప్రధాన కూడళ్లన్నీ ఎర్ర తోరణాలతో ధగధగలాడుతున్నాయి. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఉదయం ఆరు గంటలకు విశాఖ సాగర తీరంలో 'రెడ్ షర్ట్ వలంటీర్ల' కవాతు ఉత్తేజపూరితంగా సాగింది. బీచ్ రోడ్డు పొడవునా ఎర్ర జెండాలు రెపరెపలాడుతున్నాయి. మహాసభ జరిగే హాలుకు బాసుదేవ ఆచార్య, ఎంఎన్.లారెన్స్‌గా వేదికగా నామకరణం చేశారు. మహాసభ ప్రాంగణానికి కామ్రేడ్ అనతలవట్టం ఆనందన్ నగర్ పేరు పెట్టారు.

నిరంతర పోరాటాలే లక్ష్యంగా...

కార్మికవర్గ హక్కులపై దాడి, కార్పొరేట్, మనువాద దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక, కర్షక ప్రజా ఐక్యతే లక్ష్యంగా, నిరంతర పోరాటాలే మార్గంగా మహాసభలో ప్రతినిధుల చర్చలు సాగనున్నాయి. గత మహాసభ నుంచి ఇప్పటి వరకూ నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్రం విరమించుకోవాలని ఇప్పటికే నాలుగున్నరేళ్లుగా సాగుతున్న పోరాటాలకు ఈ మహాసభ మరింత ఊపునివ్వనుంది. లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా పోరాటాలకు దిశానిర్దేశం చేయనుంది. పతాకావిష్కరణతో మహాసభ ప్రారంభమువుతుంది. అనంతరం కన్వెన్షన్ సెంటర్‌లోనే ప్రతినిధుల సభ జరుగుతుంది. మహా సభ ముగింపు రోజు అయిన జనవరి 4న మధ్యాహ్నం మూడు గంటలకు నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించను న్నారు. దీనికి ముందు భారీ కార్మిక ప్రదర్శన జరుగుతుంది. ఈ సభలో సిఐటియు అఖిల భారత నాయకులు ప్రసంగించనున్నారు. ఇప్పటికే ఈ నెల 27 నుంచి 'శ్రామిక ఉత్సవ్' పేరుతో ప్రారంభమైన సాంస్కృతిక, సాహిత్య, వైజ్ఞానిక ప్రదర్శనలు అందరిలో ఉత్సాహం నింపుతున్నాయి. అన్ని తరగతులనూ అలరిస్తూ మహాసభ విజయవంతానికి పురికొల్పేవిగా ఉన్నాయి. శ్రామిక ఉత్సవ్‌కు ప్రతి రోజూ ముఖ్య అతిథులుగా సినీ ప్రముఖులు, జిల్లాకు చెందిన ఐఎఎస్ అధికారులు హాజరవుతూ వాటిని విజయవంతం చేస్తున్నారు.

నేటి ఉదయం పది గంటలకు ప్రారంభ సభ

మహాసభ బుధవారం ఉదయం పది గంటలకు విశాఖ బీచ్‌రోడ్డు ఎయు కన్వెన్షన్ హాలులో ప్రారంభ మవుతుంది. సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత పతాకావిష్కరణ చేయనున్నారు. పది ట్రేడ్ యూనియన్లకుపైగా జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు సౌహార్ద్ర సందేశాలను ఇవ్వనున్నారు.

ప్రతినిధుల సభకు సిద్ధమైన ఎయు కన్వెన్షన్ సెంటర్ హాలు

'పినాక' విజయవంతం

- రాకెట్‌ను పరీక్షించిన డిఆర్‌డిఓ

న్యూఢిల్లీ : ఒరిస్సాలోని చాందీపూర్‌లో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్) వద్ద పినాక దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ (ఎల్ఆర్‌జిఆర్-120) తొలి పరీక్షని డిఆర్‌డిఓ విజయవంతంగా నిర్వహించింది. 120 కిలోమీటర్ల దూరంలో గల లక్ష్యాలను ఛేదించగల ఈ ప్రయోగం విజయవంతమైన రోజునే భారత సైన్యంలోకి తీసుకోవడానికి ఆమోదముద్ర కూడా లభించింది. సోమవారం మధ్యాహ్నం సమావేశమైన రక్షణ సేకరణ మండలి (డిఎసి) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పరీక్ష సందర్భంగా రాకెట్‌ను గరిష్ట రేంజ్‌లో 120 కిలోమీటర్ల దూరానికి ప్రయోగించారు. ప్రణాళిక ప్రకారం రూపొందించిన అన్ని విన్యాసాలను విజయవంతంగా పూర్తి చేసిన డిఆర్‌డిఓను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. సైన్యంలోకి దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్లను విజయవంతంగా మోహరించడం వల్ల సాయుధ బలగాల సామర్థ్యాలు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. డిఆర్‌డిఓ కార్యదర్శి సమీర్ వి.కామత్ ఈ పరీక్షను తిలకించారు. అన్ని లక్ష్యాలను విజయవంతంగా నెరవేర్చిన సిబ్బందిని అభినందించారు.

బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా కన్నుమూత

ఢాకా : బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) చైర్ పర్సన్, మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా (79) మంగళవారం ఉదయం కన్నుమూశారు. గుండె, కాలేయం, కిడ్నీ, ఊపిరితిత్తులు, ఉబ్బసం ఆర్థరైటిస్, కంటికి సంబంధించిన రుగ్మతలు ఇలా వరుసగా ఆరోగ్య సమస్యలతో చాలా కాలంగా బాధపడుతున్న ఖలీదా మంగళవారం ప్రార్థనల అనంతరం ఉదయం 6 గంటలకు కన్నుమూసినట్లు బిఎన్‌పి సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపింది. బ్రిటీష్ ఇండియాలోని అవిభక్త దినాజ్‌పూర్ జిల్లాలో భాగమైన జల్పాయిగురిలో ఆమె జన్మించారు. ఆమెకు పెద్ద కుమారుడు తారిక్ రెహ్మాన్, ఇద్దరు కోడళ్లు, ముగ్గురు మనుమలు, మనుమరాండ్రు ఉన్నారు. ఆమె తన నాయకత్వ తీరు, ప్రతిపక్షాలతో ఘర్షణా వైఖరి, మతతత్వ శక్తుల పట్ల మెతక వైఖరి, అవినీతి ఆరోపణలతో వివాదాస్పదురాలైనప్పటికీ బంగ్లాదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. లండన్‌లో ఆధునిక వైద్య చికిత్స పొందిన తర్వాత ఢాకా వచ్చిన ఖలీదా ఎవర్‌కేర్ ఆస్పత్రిలో తరచూ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆమె కుమారుడు తారిక్ రెహ్మాన్ 17 సంవత్సరాల పాటు స్వీయ ప్రవాస జీవితం అనంతరం డిసెంబరు 25న స్వదేశానికి తిరిగి

చేరుకున్నారు. అయితే బంగ్లాదేశ్ ప్రధానిగా పదవిని చేపట్టిన తొలి మహిళ ఖలీదాయే కావడం విశేషం. 1960లో ఆమె జియావుర్ రెహ్మాన్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన 1977లో దేశాధ్యక్షుడు అయ్యారు. 1981లో జరిగిన సైనిక కుట్రలో జియావుర్ హత్యకు గురైన తర్వాత క్రియాశీలక రాజకీయాలలోకి ఆమె ప్రవేశించారు. 1984లో బిఎన్‌పి ఛైర్‌పర్సన్ అయ్యారు. 1991-96, 2001-2006 మధ్య బంగ్లా దేశ్ ప్రధానిగా ఖలీదా వ్యవహరించారు. 2018లో అవినీతి ఆరోపణల కేసలో ఆమెకు జైలు శిక్ష పడింది. కోవిడ్ సమయంలో షరతులతో కూడిన బెయిలుపై విడుదలయ్యారు. ఆ తర్వాత ఆరోగ్య పరీక్షల నిమిత్తం తరచూ ఆసుపత్రికి వెళ్లి వస్తుండేవారు. ఈ ఏడాది ఆగస్టు 6న అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 49 కింద తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించి ఆమెను శిక్ష నుంచి విముక్తి కల్పించారు.

వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు

3

రెండోదశ పూలింగుకు ఏర్పాట్లు

- ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లు

పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి!

- తిప్పికొట్టిన బలగాలు
- ఆందోళన కలిగించిందన్న మోడీ, ట్రంప్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసం

మాస్కో/వాషింగ్టన్ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికారిక నివాసంపై ఆదివారం రాత్రి ఉక్రెయిన్ డ్రోన్‌లతో దాడికి యత్నించింది. రష్యన్ విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్ మంగళవారం ఈ విషయాన్ని మీడియాకు తెలియజేశారు. మాస్కోకు సమీపంలోని నొవొగార్డ్ ప్రాంతంలోని అధ్యక్షుని నివాసంపైకి ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి డ్రోన్లను ప్రయోగించిందని, అయితే, రష్యా వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ చర్య ఉగ్ర దాడి కిందికే వస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఉక్రెయిన్‌ను ఆయన హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు ప్రస్తుతం జరుగుతున్న శాంతి చర్చలపై దీని ప్రభావం కచ్చితంగా ఉంటుందన్నారు. ఇలాంటి నిర్లక్ష్యపూరితమైన, బాధ్యతారహితమైన చర్యకు సమాధానం చెప్పకుండా వదిలివేసే ప్రసక్తే లేదన్నారు. దాడి జరిగిన సమయంలో పుతిన్ ఆ నివాసంలో వున్నారా లేదా అనేది స్పష్టం కాలేదు.

ట్రంప్ ఆగ్రహం

ఈ దాడి గురించి పుతిన్ స్వయంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సోమవారం ఫోన్ చేసి చెప్పారు. ఈ ఘటనపై ట్రంప్ స్పందిస్తూ ' అత్యంత సమయంలో ఈ దాడి జరగడం తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. ఉక్రెయిన్‌ను రష్యాపైకి ఎగదోస్తున్న యూరప్ దేశాలు మాత్రం ఇంతవరకు దీనిని ఖండించకపోవడం గమనార్హం. రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు.

తీవ్ర ఆందోళన కలిగించింది : మోడీ

పుతిన్ నివాసంపై దాడి వార్త తనకు తీవ్ర ఆందోళన కలిగించిందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. దౌత్య యత్నాలు శాంతిని నెలకొల్పే దిశగా సాగుతున్న దశలో అందుకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోరాదని ఆయన తన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

విబి జి ఆర్ఎంఎం జిపై అవగాహన

- 5న గ్రామ సభలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్-రోజ్‌గార్, అజీవికా మిషన్ (విబి జి ఆర్ఎంఎం జి) కొత్త చట్టంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ చేసింది. కేవలం జనవరి 5న ఒక్కరోజు మాత్రమే ఈ చట్టంపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆ శాఖ కమిషనరు ఎం కృష్ణతేజ మంగళవారం ఆదేశించారు. ఈ గ్రామ సభలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధి శ్రామికులు, మేట్లు, మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి బలహీన తరగతుల కుటుంబాలు పాల్గొనేటట్లు చూడాలన్నారు. పంచాయతీ నిర్ణయ్ యాప్ లేదా ఐఇసి విబి-జి ఆర్ఎంఎం జి మొబైల్ యాప్ ద్వారా టైమ్ స్టాంప్‌తో జియోట్యాగ్ చేసిన ఫొటోలు, వీడియోలతోపాటు గ్రామసభ వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు.

'పొదిలి' ఘటనపై విచారణకు సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్థానిక వ్యాపారి అవినాష్‌కు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణపై సిఎం చంద్రబాబు మంగళవారం విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిజిపికి సూచించారు. స్థానిక వ్యాపారులపై ఎస్ఐ వేమన అకారణంగా దాడి చేశారనే వ్యాపారుల ఆరోపణపై విచారణ జరపాలన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రోడ్లపై రద్దీ కారణంగా ట్రాఫిక్ క్లియర్ చేసే క్రమంలో వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. తమపై ఎస్ఐ లాఠీతో దాడి చేశారని వ్యాపారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఇందుకు సంబంధించి సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ముందుగా చార్జి మెమో ఇచ్చి వివరణ తీసుకున్నామని, ప్రాథమిక నివేదిక అనంతరం ఎస్ఐ వేమను విఆర్‌కు పంపినట్లు డిజిపి వివరించారు. సాధారణ ప్రజల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సిఎం సూచించారు. వ్యాపారుల గౌరవానికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

పండుగలా 'ప్రజల సేవలో ప్రభుత్వం' : పల్లా శ్రీనివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు.. ఆ పార్టీ నేతలకు సూచించారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులపై ఉందని మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డిసెంబరు 31, జనవరి ఒకటో తేదీల్లో ప్రజలకు వివరించాలన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లతో పాటు మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, నేతన్నలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పార్టీ అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తుందని, అందరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు. మై టిడిపి యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును తెలుసుకోవాలన్నారు.

మరోసారి బడులు మూత

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలల్లో 45లక్షల మంది విద్యార్థులు చదువుకున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ఈ సంఖ్య 29.30 లక్షలకు పడిపోయింది. అంటే గడిచిన ఐదేళ్లల్లో 15.50లక్షల మంది ప్రభుత్వ బడులకు దూరమయ్యారు. గతేడాది నుంచి ఈ విద్యాసంవత్సరానికే 2లక్షల మంది విద్యార్థులు దూరమయ్యారు.

కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి

'ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు బలహీన పడుతున్నాయో సరైన కారణాలు వెతక్కకుండా పాఠశాలలు మూసివేయడం సరికాదు. ఇలా మూసివేస్తే ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ భవిష్యత్‌లో కనుమరుగవుతుంది. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలి. గ్రామసభలు, తల్లిదండ్రులు, పాఠశాల విద్య కమిటీలు చర్చించి పాఠశాల లను కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవాలి. లేదంటే సమాజం నుంచి పూర్తి వ్యతిరేకత వస్తుంది. మూసివేత చర్యలను యుటిఎఫ్‌గా వ్యతిరేకిస్తున్నాం'

కెఎస్ఎస్ ప్రసాద్, ఎన్ వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ అధ్యక్షులు

ఆలోచన విరమించుకోవాలి

'విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో పాఠశాలల మూసివేత తగదు. విలీనం పేరుతో చేసే ఈ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలి. ఇటువంటి ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఏ ఒక్క పాఠశాలలను మూసివేయమని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాట మార్చడం సరైంది కాదు.'

ఎం రఘునాథరెడ్డి, ఎల్ సాయి శ్రీనివాస్, ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు, చేర్పులకు సంబంధించి మంగళవారం తుది నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలవరం జిల్లాలో రంపచోడవరం, చింతూరు రెండు రెవెన్యూ డివిజన్లు, 12 మండలాలు ఉన్నాయి. రంపచోడవరం డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, మండలాలు ఉన్నాయి. చింతూరు రెవెన్యూ డివిజన్‌లో ఎటపాక, చింతూరు, కూనవరం, వర రామచంద్రాపురం మండలాలు ఉన్నాయి.

మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా

మార్కాపురం కేంద్రంగా నూతనంగా ఏర్పాటైన జిల్లాలో 21 మండలాలు ఉన్నాయి. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. మార్కాపురం డివిజన్ పరిధిలో గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు, మార్కాపురం, తర్లుపాడు, యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు మండలాలు ఉన్నాయి.

కొత్త రెవెన్యూ డివిజన్లు

అడ్డరోడ్డు జంక్షన్ (7 మండలాలు) : యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్ రాయవరం

అద్దంకి (10 మండలాలు) : అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు, ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి, దొనకొండ, కురిచేడు

పీలేరు, అన్నమయ్య జిల్లా (8 మండలాలు) : సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లి, కలికిరి, వాల్మీకీపురం

మడకశిర, సత్యసాయిజిల్లా (5 మండలాలు) : మడకశిర, గుడిబండ, రోళ్ల, అమరాపురం, అగలి

బనగానపల్లి, నంద్యాల జిల్లా (5 మండలాలు) : బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల

కొత్త మండలం : ఆదోని మండలం రెండుగా విభజన

ఆదోని-1 (29 గ్రామాలు), ఆదోని-2 (17 గ్రామాలు)

అన్నమయ్య జిల్లా సర్దుబాటు

రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలోకి చేరింది. నందలూరు, రాజంపేట, వీరబల్లి, టి.సుండుపల్లి, మండలాలతో కూడిన రాజంపేట రెవెన్యూ డివిజన్ కడప జిల్లాలోకి సర్దుబాటు చేశారు. మదనపల్లె కేంద్రంగా ఏర్పాటయ్యే అన్నమయ్య జిల్లాలోకి రాయచోటి, సంబేపల్లి, చినమండ్యం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలతో కూడిన రాయచోటి రెవెన్యూ డివిజన్ మదనపల్లె కూడా జిల్లాలోనే ఉంటుంది. వీటితో పాటు పలు డివిజన్‌లలో మార్పులు, చేర్పులు చేశారు. కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు డివిజన్‌లో కలిపారు. కందుకూరు డివిజన్‌లోని వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లో కలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని 5 మండలాలను బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలోకి మార్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్‌లోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలిపారు. తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్‌లో మార్పులు, చేర్పులు చేశారు. గూడూరు, చిల్లకూరు, కోట మండలాలతో కూడిన గూడూరు రెవెన్యూ డివిజన్‌ను నెల్లూరు జిల్లాలో కలిపారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లోకి కలువాయి మండలాన్ని కలిపారు. నెల్లూరు డివిజన్‌లో రాపూరు, సైదాపురం మండలాలు కొనసాగనున్నాయి.

ఇమ్మిగ్రేషన్ నిఘాతో భయం.. భయం

వాషింగ్టన్ : అమెరికాకు వలసలను పరిమితం చేసేందుకు ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతుండడంతో అనేక మంది వలసదారులు భయాందోళలనతో గడపుతున్నారు. ముఖ్యంగా ఇంటిలోనే కాలక్షేపం చేస్తున్నారు. విదేశీ ప్రయాణాలంటే భయపడుతున్నారు. వలసదారులే కాదు...అమెరికా పౌరులు సైతం దేశం విడిచి వెళ్లడానికి ఇష్టపడడం లేదు. అవసరమైన పత్రాలు చేతిలో ఉన్నప్పటికీ వారు విదేశీ ప్రయాణమంటేనే జంకుతున్నారని కేఎఫ్ఎఫ్-ఎస్‌వైటీ సర్వే తెలిపింది. వలసదారులలో 27 శాతం మంది...అంటే ప్రతి పది మందిలో ముగ్గురు ఉద్దేశపూర్వకంగానే దేశంలోనూ, విదేశాలకు ప్రయాణాలను మానుకుంటున్నారు. ఇమ్మిగ్రేషన్ అధికారుల నిఘానేత్రానికి ఎక్కడ చిక్కుతామోనని వారు భయపడుతున్నారు. హెచ్-1బి వీసాలు ఉన్న వారిలో 32 శాతం మంది, పౌరుల్లో 15 శాతం మంది ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారని సర్వే చెబుతోంది.సరైన పత్రాలు లేని వలసదారులలో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంది. వీరిలో మూడింట రెండు వంతులు లేదా 63 శాతం మంది దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలు మానుకుంటున్నారు. అమెరికాలో వార్షిక సెలవుల సీజన్‌లో ఇప్పటికే సగం పూర్తయింది. ఈ సీజన్‌లో సాధారణంగా అమెరికాలో ప్రయాణాలు అధికంగా జరుగుతుంటాయి. లక్షలాది అమెరికన్లు రోడ్డు, గగనతల మార్గాలలో ప్రయాణిస్తుంటారు. ఇలాంటి సీజన్‌లో సైతం ప్రయాణాలు పెద్దగా జరగకపోవడం గమనార్హం. ఇమ్మిగ్రేషన్ అధికారుల దృష్టిలో పడడం ఎందుకనే భావనలో వలసదారులు ప్రయాణాలకు సిద్ధపడడం లేదని సర్వే తెలిపింది. అదీకాక దేశీయ విమానాలపై అధికారులు దృష్టి సారించడం ఇదే మొదటిసారి. సాధారణంగా డిసెంబర్ వరకూ వారు వాటి జోలికి పోరు. అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉంటున్న వలస దారుల అరెస్ట్, నిర్బంధం, అప్పగింతకు వీలుగా ప్రభుత్వ సంస్థలన్నీ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు ట్రంప్ ప్రభుత్వం వీలు కల్పించింది. భారత్ వంటి దేశాలకు వెళ్లి తిరిగి అమెరికా చేరుకోవాలనుకునే హెచ్-1బి వీసాదారులపై అధికారులు తనిఖీలు పెంచారు. వారి వీసా అపాయింట్‌మెంట్లు కూడా ఆలస్యమవుతున్నాయి. వలసదారులు ప్రయాణాలు మానుకోవడానికి ఇది కూడా కారణమేనని సర్వే చెబుతోంది.

మద్యం అమ్మకాల వేళలు సవరించాలి

- ఎక్సైజ్‌శాఖ కమిషనరుకు ఐద్వా వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాల వేళలను సవరించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు ఎక్సైజ్‌శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందించారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబరు 30 నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారు జాము వరకు మద్యం అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గత అనుభవాలు తెలుపుతున్నాయని వివరించారు. యువత మద్యం అధికంగా సేవించి రోడ్లపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారని వెల్లడించారు. రోడ్ల ప్రమాదాలకు గురై కొందరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. కాబట్టి డిసెంబరు 30 నుంచి జనవరి వరకు మద్యం అమ్మకాలను రాత్రి 7 గంటల వరకే జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తున్న ప్రభుత్వ విధానాన్ని నిలదీస్తేనే కొత్త సంవత్సరం మహిళల జీవితాల్లో వెలుగులు ఉంటాయని చెప్పారు. కోడి పందేల పేరుతో సంక్రాంతిని కూడా క్రాంతి లేకుండా చేసే ప్రయత్నాలను ప్రశ్నించాలని కోరారు. మద్య నియంత్రణ కోసం ప్రయత్నం చేస్తూ కొత్త ఏడాదికి ఆహ్వానం పలకాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఐద్వా కార్యదర్శి వి సావిత్రి, కోశాధికారి డి శ్రీనివాసకుమారి, నాయకులు జి గిరిజ, జి అమలాశ్రీ, శ్రీదేవి తదితరులు న్నారు.

'డిజిటల్' దోపిడీ

- రాష్ట్రంలో రెండేళ్లలోనే రూ.1,789 కోట్లు మాయం
- పెరుగుతున్న మోసాలు.. తగ్గుతున్న రికవరీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు దాదాపు రూ.1,789 కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.

రాష్ట్రంలో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ కావడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోదయ్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది.

సిఐటియు పోరాట ఫలితం

- దిగొచ్చిన తాజ్ బీడీ కంపెనీ యాజమాన్యం
- బీడీ కార్మికుల హర్షం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రెండు రోజుల నుంచి తాజ్ బీడీ కంపెనీ కార్మికులు చలిని సైతం లెక్కచేయకుండా కంపెనీ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విజయం సాధించారు. దిగొచ్చిన యాజమాన్యం బీడీ కార్మికులకు చెల్లించాల్సిన సర్వీస్ డబ్బులను మంగళవారం పంపిణీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తాజ్ బీడీ కంపెనీ వద్ద యూనియన్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులతో కలిసి రెండ్రోజులపాటు ధర్నా చేపట్టామని తెలిపారు. మహిళలు ఎముకలు కొరికే చలిని కూడా లెక్కచేయకుండా పోరాట బాట పట్టారన్నారు. ఆ పోరాట ఫలితంగా యాజమాన్యం దిగొచ్చి సర్వీస్ డబ్బులను జమ చేసిందని చెప్పారు. ఇది కార్మికుల విజయమని, నెల రోజుల పరిధిలో మూడేళ్ల పిఎఫ్ డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్ డబ్బులను, 14 క్వింటాళ్ల ఆకు, కార్మికులకు చెల్లించాల్సిన బట్వాడా చెల్లింపుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, నెల రోజుల పరిధిలో పిఎఫ్ డబ్బులు జమ చేయకుంటే పిఎఫ్ కార్యాలయం ఎదుట పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు, బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి మోహన్, లలిత, లావణ్య, సునీత, సారిక, లత పాల్గొన్నారు.

నిర్బంధం మధ్య ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

సభలో మాట్లాడుతున్న రేగడచెలిక సర్పంచ్ శ్రీనివాసులు

మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం రైతుల నుంచి తక్కువ ధరకు భూములు తీసుకున్నారని, అప్పుడు ఎరువుల పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఏమీ ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. పరిశ్రమలు రావడానికి తాము వ్యతిరేకం కాదని, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు మాకొద్దని తేల్చి చెప్పారు. ఈ పరిశ్రమలపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని, గతంలో క్రిబ్స్ పరిశ్రమ ఏర్పాటు సమయంలోనూ ఇలానే చెప్పారని, తర్వాత దుర్వాసన, నీటి కాలుష్యం, పశువులు చనిపోవడం వంటి సమస్యలు వచ్చాయని గుర్తు చేశారు. పర్యావరణానికి ఇబ్బంది లేకుండా ఏం చేస్తారో చెప్పాలని కోరారు. రాచర్లపాడు గ్రామానికి చెందిన రైతు అప్పలరెడ్డి మాట్లాడుతూ భూములిచ్చి అన్నీ కోల్పోయామని, స్థానికులకు జీవనోపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తాగు, సాగునీరు దెబ్బతినకుండా చూడాలని, పరిశ్రమలకు నీరు ఇచ్చి రైతులకు అన్యాయం చేస్తారనే భయం ఉందని తెలిపారు.

కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ తాము నిర్వహించనున్న ఇథనాల్ పరిశ్రమలో నూతన పద్ధతుల్లో ఉత్పత్తి జరుగుతుందని, ఎక్కడా కాలుష్యం ఉండదని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కాంట్రాక్టు పనులు కూడా స్థానికులకే ఇస్తామని చెప్పుకొచ్చారు. ఇథనాల్ పరిశ్రమల కోసం జరిగిన పబ్లిక్ హియరింగ్ పోలీసు వలయంలో సాగింది. జిల్లాలోని అందరూ డిఎస్‌పిలు, సిఐలు ఇక్కడే కనిపించారు. స్థానికులకు ప్రజాభిప్రాయానికి రావాలని నోటీసులిచ్చి తీరా అక్కడకు రానివ్వకుండా కొందరిని అడ్డుకున్నారు. ఎవరు, ఎక్కడివారు, అంతా విచారించుకొని లోనికి అనుమతించారు. బయట వ్యక్తులను ఎవరినీ అనుమతించలేదు. అదనపు ఎస్‌పి సౌజన్య, దగ్గరుండి బందోబస్తు నిర్వహించారు. కావలి ఆర్‌డిఒ ఎం.వంశీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌ను గృహ నిర్బంధ చేసిన దృశ్యం

అరెస్టులు, గృహనిర్బంధాలు

ప్రజాభిప్రాయ సేకరణ నేపథ్యంలో సోమవారం రాత్రి సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌ను అరెస్ట్ చేసి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసిన పోలీసులు రాత్రి పది గంటల నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు గృహనిర్బంధంలో ఉంచారు. నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులును ఇంటి నుంచి బయటకు రానివ్వలేదు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లను కొద్దిసేపు గృహనిర్బంధంలో ఉంచి అనంతరం ఐదో నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం నాయకులపైనా, కార్యకర్తలపైనా పోలీసు నిర్బంధం కొనసాగింది. పోలీసుల నిర్బంధాన్ని ఛేధించుకొని మంగళవారం ఉదయం కొడవలూరు మండలం రాజుపాలెం వద్దకు కొందరు సిపిఎం నేతలు, కార్యకర్తలు చేరుకొని అక్కడ నుంచి ప్రదర్శనగా కిసాన్ సెజ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ ఉన్న పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మూలి వెంగయ్య, తుళ్లూరు గోపాల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు సిఎస్ సాగర్, సిపిఐ ఎంఎల్ నాయకులు లక్ష్మీరెడ్డి, రమణయ్య, ఎస్‌యుసిఐ నాయకులు బసవరాజు, బిఎస్‌పి నాయకులు ఎంబేటి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బిపి నరసింహ, పిడిఎస్‌యు నాయకుల సునీల్, పౌరహక్కుల సంఘం నాయకులు శివకుమార్, చేతివృత్తిదారుల సంఘం నాయకులు గుంజి దయాకర్ తదితరులను అరెస్ట్ చేసి వ్యానులో కోవూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వారిని విడుదల చేశారు. పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తీవ్రంగా ఖండించారు.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి

- నెల్లూరు జిల్లాలో పోలీసు నిర్బంధానికి వామపక్షాల ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీలపై మంగళవారం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ సభకు వెళుతున్న వామపక్ష పార్టీల నాయకులు, ఆయా గ్రామాల రైతు ప్రతినిధులను అడ్డగించి, అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు పి ప్రసాద్, ఎం రామకృష్ణ, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు బి బంగార్రావు, ఎస్‌యుసిఐసి నాయకులు అమర్‌నాథ్, ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, ఆర్ఎస్‌పి నాయకులు జానకిరాములు మంగళవారం సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.

కిసాన్ సెజ్ పేరిట దాదాపు 25 ఏళ్ల క్రితం భూమిని రైతుల నుంచి సేకరించి, ఇప్పటి వరకు ఏమీ లేకుండా ఇప్పుడు విషపూరిత వ్యర్థాలతో వాతావరణాన్ని, అక్కడి భూమిని సైతం విషపూరితం చేసే రసాయన పరిశ్రమల ఏర్పాటుకు పూనుకోవడం దారుణమని తెలిపారు. తమ జీవనానికి, గ్రామాలకు, భూములకు నష్టం జరుగుతుందని, కాలుష్యకారక పరిశ్రమలు వద్దని ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. బాధిత ప్రజానీకానికి వామపక్ష పార్టీలు మద్దతుగా నిలిచినందున ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. సోమవారం నాడు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌ను అరెస్టు చేశారని, మంగళవారం జిల్లాలో అనేకమంది సిపిఎం, అనేక మంది వామపక్ష నాయకులను గృహ నిర్బంధం చేశారని తెలిపారు. ప్రభుత్వమే ప్రజాభిప్రాయ సేకరణకు నోటీసులిచ్చి అభిప్రాయాలు చెప్పేవారిని అడ్డుకోవడం గర్హనీయమని, తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పోలీసు నిర్బంధాన్ని అధిగమించి, ప్రజాభిప్రాయ సేకరణ ప్రదేశానికి వెళుతున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకొని, అరెస్టుచేసి కోవూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని అన్నారు. వాస్తవ ప్రజాభిప్రాయం వెల్లడికాకుండా అరెస్టులతోనూ, గృహ నిర్బంధాలతోనూ గొంతు నొక్కి నిర్వహించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ప్రజలకు నష్టదాయకమైన కాలుష్యకారక రసాయన పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టయిన సిపిఎం జిల్లా నాయకులు ఎం మోహనరావు, మూలి వెంగయ్య, టి గోపాల్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు సాగర్, సిపిఐ (ఎంఎల్) నాయకులు లక్ష్మరెడ్డి, ఎస్‌యుసిఐ(సి) నేత బసవరాజు, బిఎస్‌పి నాయకులు ఎం బేటి శ్రీనివాసులు తదితరులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌తో సహా నాయకులందరిపై గృహ నిర్బంధం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యయుతంగా అందరూ పాల్గొనేలా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు.

అత్తింటి వేధింపులు తాళలేక... బిడ్డలతో సహా కాల్వలో దూకిన తల్లి

- ఇద్దరి మృతదేహాలు లభ్యం

ప్రజాశక్తి - గడివేముల

తల్లి లక్ష్మీదేవి (ఫైల్)

అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక ఇద్దరు ఆడపిల్లలతో సహా ఓ తల్లి శ్రీశైలం రైట్‌బ్యాంక్ కెనాల్ (ఎస్ఆర్‌బిసి)లో దూకారు. వారిలో ఇద్దరి మృతదేహాలు మంగళవారం లభ్యమయ్యాయి. గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి కథనం ప్రకారం... నంద్యాల జిల్లా గడివేముల మండలం ఉండుట్ల గ్రామానికి చెందిన ఎల్ల రమణయ్య, అదే గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (23) నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు వైష్ణవి (3), నాలుగు నెలల పాప సంగీత ఉన్నారు. లక్ష్మీదేవికి ఇద్దరూ ఆడపిల్లలే పుట్టారని భర్త రమణయ్య, అత్త నాగలక్ష్మమ్మ, ఆడపడుచు రామలక్ష్మమ్మ నిత్యం వేధిస్తుండేవారు. ఆమె చనిపోతే రమణయ్యకు మరో వివాహం చేస్తామని హింసించేవారు. దీంతో, వేధింపులు తాళలేక లక్ష్మీ దేవి తన ఇద్దరు బిడ్డలతో సహా ఈ నెల 28న నక్కలవాగు బ్రిడ్జి వద్ద ఎస్ఆర్‌బిసిలో దూకింది. ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టగా తల్లి లక్ష్మీదేవి, కూతురు వైష్ణవి మృతదేహాలు లభ్యమయ్యాయి. నాలుగు నెలల సంగీత మృతదేహం లభ్యం కాలేదు. మృతురాలి తండ్రి తలారి మద్దిలేటి ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవి భర్త, అత్త, ఆడపడుచులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

బార్ అసోయేషన్ ప్రధానకార్యదర్శి సుబోధుకు వినతిని అందిస్తున్న న్యాయవాదులు

హైకోర్టు న్యాయవాదులకు బస్ పాసులు ఇవ్వాలి

- బార్ అసోసియేషన్‌కు వినతి

ప్రజాశక్తి - అమరావతి

ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు బస్సు పాసులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎపి బార్ అసోసియేషన్‌కు పలువురు న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సేకరించిన సంతకాలను మంగళవారం నాడు అసోయేషన్ ప్రధానకార్యదర్శి సుబోధుకి సమర్పించారు. హైకోర్టు న్యాయవాదులకు సిఆర్‌డిఎ పరిధిలో వర్తించేలా బస్సు పాసులు మంజూరుకు కృషి చేస్తామని, ఈ విషయమై త్వరలో జరిగే సర్వసభ్య సమావేశంలో చర్చిస్తామని సుభోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాలం నాసరయ్య, నరేంద్ర, సద్దాం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మే 4 నుంచి తెలంగాణ ఎప్‌సెట్

- 11 వరకు రాతపరీక్షల నిర్వహణ
- అదేనెల 12న ఎడ్‌సెట్, 13, 14 తేదీల్లో ఐసెట్
- 15న ఇసెట్, 18న లాసెట్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ సహా వివిధ వృత్తి విద్య, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ పరీక్షల తేదీలను ప్రభుత్వం ఖరారు చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. బిఇ, బిటెక్, బి ఫార్మసీ, ఫార్మాడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ (టిజిఎప్) సెట్‌కు మే నాలుగు నుంచి 11 వరకు రాతపరీక్షలు జరుగుతాయి. ఇందులో మే నాలుగు, ఐదు తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ రాతపరీక్షలు, తొమ్మిది నుంచి 11 వరకు ఇంజనీరింగ్ విభాగం రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఇఎపిసెట్‌ను ఎఎన్‌టియు హైదరాబాద్ నిర్వహించనుంది. బిఇడి కోర్సులో ప్రవేశానికి నిర్వహించే ఎడ్‌సెట్ పరీక్ష మే 12న ఉంటుంది. దీన్ని కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఐసెట్ పరీక్షలు అదే నెల 13, 14 తేదీల్లో జరుగుతాయి. దీన్ని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. మే 15న ఈసెట్ పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్షను ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. అదే నెల 18న మూడేళ్ల లా కోర్సు, ఐదేళ్ల లా కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే లాసెట్ జరుగుతుంది. అదే రోజు పిజి లాసెట్‌ను నిర్వహిస్తారు. లాసెట్, పిజి లాసెట్‌లను ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. ఎంఇ, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మాడీ (పిబి) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజిఇసెట్ పరీక్షలు మే 28 నుంచి 31 వరకు జరుగుతాయి. జెఎన్‌టియు హైదరాబాద్ నిర్వహించనుంది. బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పిఇసెట్ పరీక్షలు మే 31 నుంచి జూన్ మూడో తేదీ వరకు జరుగుతాయి. దీన్ని శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించనుంది.

వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతిష్టాత్మకమైన వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీవారి దర్శనానంతరం యాత్రికులు వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. శ్రీవారి ఆలయం, బయటి క్యూలైన్లలో ఏర్పాట్లను టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు, ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏర్పాట్లపై పలువురు యాత్రికులను అభిప్రాయాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని, కట్టుదిట్టమైన ఏర్పాట్లతో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయని చెప్పారు. టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వేకువజామున 12.05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరిచిన అనంతరం అర్చకులు స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహించి దర్శనాలు ప్రారంభించామన్నారు. తొలిమూడు రోజులు ఇ-డిప్ ద్వారా టోకెన్లు పొందిన యాత్రికులకు మాత్రమే దర్శనం ఉంటుందని, టోకెన్ లేని యాత్రికులు జనవరి 2 నుండి 8వ తేదీ వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శనాలు చేసుకోవచ్చని చెప్పారు. 3,500 మంది పోలీసు, విజిలెన్స్ సిబ్బంది పగడ్బందీ ప్రణాళికలతో భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఎఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

యాత్రికులతో కిక్కిరిసిన తిరుమల

వైభవంగా స్వర్ణ రథోత్సవం

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుమలలో స్వర్ణ రథోత్సవం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు వరకు పురమాడ వీధుల్లో నిర్వహించారు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

శ్రీవారి ఆలయంలో శోభాయమానంగా పుష్పాలంకరణ

శ్రీవారి ఆలయంలో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. మహాద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా అలంకరణలు చేపట్టారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే యాత్రికులకు గొప్ప అనుభూతి పొందేలా ముస్తాబు చేశారు. పది రోజుల పాటు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, నాలుగు టన్నుల కట్ ఫ్లవర్స్ అలంకరణలకు వినియోగించనున్నారు.

వైకుంఠ ద్వార దర్శనంలో ప్రముఖులు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి మిథున్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర శాసన సభాపతి సిహెచ్.అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసులు రెడ్డి, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, కుమార్తెలు సుస్మిత, శ్రీజ, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, నారా రోహిత్ దంపతులు, నిర్మాత డివివి దానయ్య, సినీనటుడు శివాజీ, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్‌కె.రోజా, తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబం

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవులు కుటుంబం

మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు చేస్తున్న దృశ్యం

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని ప్రధాని మోడీతో చెప్పించాలి

- ధర్నాలో సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి జగన్

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని, ప్రభుత్వం రంగంలోనే కొనసాగుతుందని ప్రధాని మోడీతో ఎందుకు ప్రకటన చేయించలేకపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి జగన్ ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాలు జెఎసి చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 1737వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు, ఐద్వా గోపాలపట్నం జోన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విశాఖ ఎంపి శ్రీభరత్, రాష్ట్ర ఎంపిలు కేంద్ర ఉక్కుశాఖ మంత్రివద్దకు వెళ్లి స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు అడగకుండా ప్రైవేట్ ఆర్సిలార్ మిట్టల్‌కు సొంతగనులు కేటాయించాలని కోరడమంటే స్టీల్‌ప్లాంట్‌ను ఏం చేయాలనుకున్నారో తెలపాలని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ కాదు అని అంటూనే ఇఒఐ పేరుతో 32 విభాగాలను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడానికి చర్యలు తీసుకున్నారా? లేదా? తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్య ఎక్కువ కావడం వల్లే కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించినట్లు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెప్పినదానిలో వాస్తవం లేదన్నారు. తొలగించిన ఐదు వేల మంది స్థానంలో ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి ఎందుకు పనులకు నియమించుకుంటున్నారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రభుత్వం చెప్పడమేకాకుండా దానికి అవసరమైన చర్యలన్నీ చేపట్టిందని వివరించారు. ప్లాంట్‌ను రక్షించలేక కార్మికులపైనా, కార్మిక సంఘాలపైనా దుష్ప్రచారానికి పల్లా శ్రీనివాసరావు పాల్పడడాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి అనసూయ, ఐద్వా జిల్లా నాయకులు బి రమణి, జి అన్నపూర్ణ, జి విజయ, ఎన్ ప్రభుదేవా తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాకాణికి వెసులుబాటు

- సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఊరట

ప్రజాశక్తి-అమరావతి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదైన కేసులో హైకోర్టు వెసులుబాటు కల్పించింది. టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురించి అనుచితంగా మాట్లాడారని, అసభ్యంగా ధూషించారని పేర్కొంటూ వి.సత్రం పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేశారు. దీనిని కాకాణి హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు మంగళవారం విచారణ చేపట్టారు. ఈ కేసులో తదుపరి చర్యలను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటాచలం మండలం, కాకుటూరు శివాలయ భూముల గురించి విలేకరుల సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురించి అసభ్యకరంగా మాట్లాడారని పేర్కొంటూ నిడిగుంటపాలెం గ్రామస్తుడు రావూరు రాధాకృష్ణమ నాయుడు ఈ నెల 6న చేసిన ఫిర్యాదు ఆధారంగా వి.సత్రం పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ కాకాణి వేసిన పిటిషన్ తరపున న్యాయవాది బి శశిభూషణరావు వాదించారు. ఫిర్యాదుదారు రాధాకృష్ణమ నాయుడు తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే జి.వి.ప్రసాద్ మృతి

ప్రజాశక్తి - రైల్వేకోడూరు (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ (74) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. తిరుపతిలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన అక్కడ తుది శ్వాస విడిచారు. గుంటి ప్రసాద్ 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుల్లో ఒకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, ఒకరు హైకోర్టు అడ్వకేట్‌గా చేస్తున్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. గుంటి ప్రసాద్ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సమతుల్యతతో కూడిన అభివృద్ధి అవసరం

- గిరిజన యువత ముఖాముఖిలో విశాఖ ఎంపి శ్రీభరత్

ప్రజాశక్తి-మధురవాడ (విశాఖ)

దేశం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, గీతం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఎం శ్రీభరత్ పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యాటకం, మైనింగ్ అవసరాలు, రహదారుల నిర్మాణంలో అటవీ ప్రాంతాలను తొలగించే సందర్భంలో అడవుల పునరుద్ధరణకు ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం విశ్వవిద్యాలయం ఆవరణలో జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన యువతీయువకులతో మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వారు అడిగిన ప్రశ్నలకు శ్రీభరత్ సమాధానాలు ఇచ్చారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలు ప్రజల సహకారంతో అమలు చేయాలన్నారు. అభివృద్ధి పేరుతో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అడవుల నరికివేతల విషయంలో ప్రభుత్వాలు సమతుల్యత పాటించక పోతే జరిగే నష్టాలను వివరించారు. బాల్యంలో పదేళ్ల వరకు మాతృభాషను పూర్తిగా నేర్చుకోవాలని, తరువాత ఆంగ్ల భాష, ఇతర భాషల గురించి ఆలోచించాలని గిరిజన యువతకు సూచించారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉచిత విద్యను అందిస్తున్నామని, దీనికి గీతం ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీభరత్

విద్యా వ్యవస్థ అస్తవ్యస్థం

- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వంలో అనాలోచిత నిర్ణయాలు, ప్రయోగాలతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యారంగంలో ఇష్టం వచ్చినట్లు చేస్తున్న మార్పులతో విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందని, నాడు-నేడు, సిబిఎస్ఇ, ఐబి, టోఫెల్‌మాయం అయ్యాయని అన్నారు. విద్యా పథకాలన్నీ బకాయిలతో కుదేలవుతున్నాయని పేర్కొన్నారు. సర్కారీ బడులను 4.6 లక్షల మంది విద్యార్థులు వీడిపోయారని అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభంతోనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని పేర్కొన్నారు. యాప్‌లు వద్దన్నవారే ఇప్పుడు యాప్‌లు తెస్తున్నారన్నారు. సింగిల్ టీచర్లు, సబ్జెక్టు టీచర్లు లేక స్కూళ్లలో అవస్థలు పడుతున్నారని అన్నారు.

డిజిపి వాఖ్యలు చట్ట ఉల్లంఘన : సుదర్శన్‌రెడ్డి

పెట్రోలింగ్ వాహనం లేకపోవడంతో రోడ్డుపై నడిపించామని డిజిపి చెప్పడం చట్ట ఉల్లంఘనని వైసిపి లీగల్‌సెల్ వర్కింగు ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆ వ్యాఖ్యలు చట్టాలను ఉల్లంఘిస్తున్న పోలీసులకు వంతపాడటమేనని అన్నారు. గాడి తప్పిన శాంతిభద్రతలకు ఇదే నిదర్శనమని, ఈ రకమైన పనితీరుతోనే పోలీసు వ్యవస్థ పనితీరు దిగజారిందని విమర్శించారు.

రెండోదశ పూలింగుకు ఏర్పాట్లు

- ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమల్లెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

మూడేళ్లలో పసిడి రుణాలు పైపైకి

- తనఖా వ్యాపారంపై మైక్రో ఫైనాన్స్ సంస్థల దృష్టి

న్యూఢిల్లీ : గడిచిన మూడేళ్లలో బంగారం రుణాలు నాలుగు రెట్లు పెరిగాయని అంచనా. గత కొన్ని ఏళ్లుగా అన్‌సెక్యూర్డ్ రిటైల్ రుణాలు, డిజిటల్ రుణాలపై అనేక విత్త సంస్థల దృష్టి ఉన్నప్పటికీ అత్యంత వేగంగా బంగారం తనఖా రుణలు పెరుగుతోన్నాయని యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ బిఎఫ్ఎస్ఐ కాన్ఫరెన్స్ 2025లో నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న బంగారు ధరలు, సగటు రుణ పరిమాణం పెరగడం, చిన్న పట్టణాలు, గ్రామీణ రుణగ్రహీతల నుండి నిరంతర డిమాండ్ కారణంగా గత మూడేళ్లలో పసిడి రుణాలు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయని తెలిపారు. కొత్త రిటైల్ రుణాలలో 60 శాతం కంటే ఎక్కువ చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్నాయని పేర్కొన్నారు. బంగారాన్ని సులభంగా నగదుగా మార్చుకోదగ్గ పూచీకత్తుగా ఉండటమే ఇందుకు నిదర్శనమని భావిస్తున్నారు.

పసిడి రుణ మార్కెట్లలో వేగవంతమైన పంపిణీ, సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు ఎంపికలు, తక్కువ ప్రభావవంతమైన వడ్డీ రేట్ల కారణంగా అన్‌సెక్యూర్డ్ క్రెడిట్ కంటే గోల్డ్ లోన్స్‌నే గ్రహీతలు ఎక్కువగా ఇష్టపడుతున్నారని యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ నివేదిక పేర్కొంది. అనేక బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు రాబోయే రెండేళ్లలో తమ బ్రాంచ్ నెట్‌వర్క్ అంతటా గోల్డ్ లోన్ పంపిణీని విస్తరించాలని యోచిస్తున్నాయి. తద్వారా తమ బ్యాలెన్స్ షీట్లను స్థిరంగా చేసుకోవాలని భావిస్తున్నాయి.

మైక్రోఫైనాన్స్ రుణాల్లో పెరుగుదల పరిమితం కావడంతో ఆ సంస్థలు కూడా బంగారం రుణాలు, ఇతర సెక్యూర్డ్ అప్పుల జారీపై దృష్టి సారిస్తున్నాయి. అదే విధంగా బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఫిన్‌టెక్ సంస్థలు తమ వృద్ధి వ్యూహాలపై కీలక దృష్టి సారించాయి. వేగంగా బ్యాలెన్స్ షీట్‌ను పెంచుకోవడం, విస్తరణ, ఆస్తి నాణ్యత, సెక్యూర్డ్ రుణాల జారీ, లాభదాయకతకు ప్రాధాన్యత ఇస్తున్నాయని నివేదిక తెలిపింది.

గృహ రుణాలు, బంగారం లోన్స్, ఆస్తుల తనఖా వ్యాపారం, ఎంఎస్ఎంఇ ఫైనాన్సింగ్ వంటి రిటైల్ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇటీవల కార్పొరేట్ క్రెడిట్, అన్‌సెక్యూర్డ్ రిటైల్ విభాగాలపై అచీతూచి వ్యవహరిస్తున్నాయి. రుణదాతలు ఆస్తుల రద్దును కఠినతరం చేయడం, వసూళ్లపై దృష్టి సారించడంతో మైక్రోఫైనాన్స్, చిన్న చిన్న అన్‌సెక్యూర్డ్ రుణాలు మందగించాయి. 2025 ఫిబ్రవరి నుండి బంగారు ఆభరణాలపై రుణాలు మూడంకెల వృద్ధి రేటును నమోదు చేస్తున్నాయని ఇటీవల ఆర్‌బిఐ ఓ రిపోర్ట్‌లో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసింది. ఇది మొత్తం క్రెడిట్ విస్తరణ కంటే చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది. ఇది రుణగ్రహీతల ప్రాధాన్యతలలో వేగవంతమైన మార్పును సూచిస్తోందని తెలిపింది.

ఇనుమూరు గిరిజనులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- దున్నేసిన పంటకు నష్టపరిహారం చెల్లించాలి
- రైతు నేత అప్పలరాజుపై పీడీ యాక్ట్ తొలగించి విడుదల చేయాలి
- సంఘాలు, పార్టీల ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గిరిజనులపై అక్రమంగా బనాయించిన పోలీసు కేసులు ఎత్తివేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు దౌర్జన్యంగా దున్నేసిన గిరిజనుల పంటకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యాన ఏలూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. అనకాపల్లి జిల్లా రైతు సంఘం నాయకుడు ఎం అప్పలరాజుపై బనాయించిన పీడీ యాక్ట్ ఉపసంహరించి జైలు నుండి విడుదల చేయాలని, గిరిజనులపై పోలీసు నిర్బంధం ఆపాలని, గిరిజన భూ సమస్యలు పరిష్కరించాలని ఆందోళనకారులు నినదించారు.

ధర్నాలో నినదిస్తున్న నేతలు

ధర్నానుద్దేశించి ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి ప్రసాద్, నగర కార్యదర్శి పి రవికుమార్, రైతుకార్మిక సంఘం (ఎపి) ఎస్‌కె బాషా, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ శ్యామలారాణి మాట్లాడారు. ఏజెన్సీ గిరిజన చట్టాలకు విరుద్ధంగా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ తప్పుడు ప్రొటెక్షన్ ఆర్డర్ ఇవ్వడం దారుణమని విమర్శించారు. జిఒ 1049 ప్రకారం ఏజెన్సీ భూ సమస్యల్లో పోలీసులు జోక్యం చేసుకోకూడదన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు చట్టాలను ఉల్లంఘిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాములకు కొమ్ముకాస్తూ గిరిజనులపైనా, గిరిజనుల నాయకులపైనా హత్యాయత్నం, దోపిడీ, దొంగతనం వంటి తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గమని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు పరిశ్రమల పేరుతో రైతుల భూములను కట్టబెట్టే రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన పోరాడుతున్న రైతుసంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజుపై పీడీ యాక్ట్ బనాయించి జైలులో నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ చర్యలకు నిదర్శనమన్నారు. అప్పలరాజుపై పీడీ యాక్ట్ ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలపై టిడిపి కూటమి ప్రభుత్వం నిర్బంధ చర్యలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం ఇస్సాకు, జె గోపి, సిపిఎం నాయకులు ఎస్ సత్యనారాయణ, మీసాల సత్యనారాయణ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లోక్‌భవన్ సిబ్బందికి సిపిఆర్‌పై శిక్షణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అండ్ భారతీయ రీసస్సిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ సహకారంతో లోక్‌భవన్ (రాజ్‌భవన్)లో సిబ్బందికి సిపిఆర్‌పై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ పి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రాణాధార శిక్షణను కేవలం వైద్య సిబ్బందికే పరిమితం చేయకుండా సమాజంలోని ప్రతి పౌరునికి విస్తరించాలనే విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎఫ్ చైర్మన్ ఎస్‌ఎస్‌సి చక్రరావు, రిజిస్ట్రార్, ఎపి నర్సింగ్ అండ్ పారా మెడికల్ కౌన్సిల్ కె సుశీల సమన్వయకర్తగా వ్యవహరించారు.

కేరళ గ్రామీణ బ్యాంక్‌తో మారుతి సుజుకి ఒప్పందం

కొచ్చి : కేరళ గ్రామీణ బ్యాంక్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు మారుతి సుజుకి తెలిపింది. కేరళలో తన కార్ల ఫైనాన్సింగ్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని మారుతీ సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. కొత్త కార్లు మాత్రమే కాకుండా, సెకండ్ హ్యాండ్ కార్లు, కమర్షియల్ వాహనాల కొనుగోలుకు కూడా బ్యాంక్ ఫైనాన్స్ సదుపాయం అందించనుందన్నారు.

బ్యాంక్ డైరెక్టర్లు విజిలెన్స్ సమాచారం ఇవ్వాల్సిందే

- బ్యాంక్‌లకు ఆర్థిక శాఖ ఆదేశం

న్యూఢిల్లీ : ప్రభుత్వరంగ బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థల హోల్‌టైమ్ డైరెక్టర్లకు సంబంధించి విజిలెన్స్ వ్యవహారాలను వెంటనే నివేదించాలని కేంద్ర ఆర్థిక శాఖ ఆదేశించింది. బోర్డు స్థాయిలో నియామకాలకు సంబంధించి వారికి సంబంధించిన ప్రతికూల సమాచారాన్ని సకాలంలో నివేదించని పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆర్థిక సేవల విభాగం గుర్తు చేసింది. హోల్‌టైం డైరెక్టర్లకు సంబంధించి కీలక సమాచారాన్ని విజిలెన్స్ క్లియరెన్స్ ఫార్మాట్‌ల నుంచి తొలగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. దీంతో బోర్డు స్థాయిలో అధికారులకు సంబంధించి ప్రతికూల సమాచారాన్ని తక్షణమే తెలపాలని ఆదేశించింది.

రైల్‌వన్ యాప్‌లో టికెట్లపై 3 శాతం డిస్కౌంట్

న్యూఢిల్లీ : రైల్‌వన్ యాప్ లేదా ఏదైనా డిజిటల్ పద్దతిలో చెల్లింపు చేసి అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లను కొనుగోలు చేస్తే 3 శాతం తగ్గింపును అందించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ తగ్గింపు జనవరి 14 నుండి జులై 14 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం, రైల్‌వన్ యాప్‌లో ఆర్ వాలెట్ పేమెంట్ ద్వారా అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి 3 శాతం క్యాష్‌బ్యాక్ ఇస్తోన్నట్లు తెలిపింది.

"డిజిటల్ బుకింగ్‌ను విస్తృతం చేయడానికి, రైల్‌వన్ యాప్‌లో అన్ని డిజిటల్ పేమెంట్ మోడ్‌ల ద్వారా అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లను బుక్ చేసేటప్పుడు 3 శాతం తగ్గింపును అందించాలని నిర్ణయించాము." అని రైల్వే శాఖ పేర్కొంది. దీనికి సంబంధించి సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌లో అవసరమైన మార్పులు చేయాలని మంగళవారం సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

తగ్గిన ఎటిఎంలు

ముంబయి : బ్యాంక్‌లు ఎటిఎం కేంద్రాల సంఖ్యను కుదిస్తోన్నాయి. రిజర్వు బ్యాంక్ సమాచారం మేరకు.. ఆర్థిక సంవత్సరం 2024-25లో బ్యాంక్‌లు శాఖలను పెంచుకోగా.. మరోవైపు ఎటిఎం కేంద్రాలను మాత్రంగా తగ్గించుకున్నాయి. 2025 మార్చి 31 నాటికి దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఎటిఎంలు 2,51,057కి తగ్గాయి. అంతక్రితం ఏడాది 2,53,417గా ఉన్నాయి. పలు ప్రభుత్వరంగ బ్యాంకులు విలీనం కావడంతో వీటి సంఖ్య తగ్గిపోయాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామీణ, సెబీ అర్బన్, అర్బన్ ప్రాంతాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు అత్యధికంగా ఎటిఎంలను కలిగి ఉండగా.. ప్రయివేటు బ్యాంకులు మాత్రం అర్బన్, మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే ఎక్కువగా ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రయివేటు బ్యాంక్ ఎటిఎంలు 79,884 నుంచి 77,117కు పరిమితమయ్యాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎటిఎంల శాఖ 1,34,694 నుంచి 1,33,544కు తగ్గాయి. మరోవైపు వైట్ లేబుల్ ఎటిఎంల సంఖ్య 34,602 నుంచి 36,216కి పెరిగాయి. దేశవ్యాప్తంగా బ్యాంక్ శాఖలు 2.8 శాతం పెరిగి 1.64 లక్షలకు చేరాయి.

బంగారం ధరల్లో తగ్గుదల

న్యూఢిల్లీ: అమాంతం ఎగిసిన బంగారం ధరలు కొంత దిగివచ్చాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడిపై రూ.3,050 తగ్గి రూ.1,36,200గా నమోదయ్యింది. గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2800 దిగివచ్చి రూ.1,24,850గా పలికింది. కిలో వెండిపై ఏకంగా రూ.23,000 తగ్గి రూ.2,58,000కు దిగివచ్చింది. దీంతో 10 గ్రాముల వెండి ధర రూ.2,580గా నమోదయ్యింది.

VIROHAN

విరోహన్‌కు రూ.65 కోట్ల నిధులు

హైదరాబాద్ : హెల్త్‌కేర్ ఎడ్యుటెక్ స్టార్టప్ అయిన విరోహన్ ఇటీవల సిరీస్ బి ఫండింగ్ రౌండ్‌లో భాగంగా రూ.65 కోట్ల (దాదాపు 7.5 మిలియన్ డాలరు) పెట్టుబడిని సమీకరించినట్లు ప్రకటించింది. జపాన్‌కు చెందిన హెచ్‌ఆర్ సంస్థ మైనవి కార్పొరేషన్ ఈ రౌండ్‌కు నాయకత్వం వహించింది. బ్లూమ్ వెంచర్స్, భారత్ ఇంక్లూజివ్ టెక్నాలజీస్ సీడ్ ఫండ్, రీబ్రైట్ పార్టనర్స్ వంటి ప్రస్తుత పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొన్నారని ఆ సంస్థ పేర్కొంది. ఈ నిధులను ప్రొడక్ట్ ఇన్నోవేషన్, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, సంస్థను లాభదాయకత దిశగా తీసుకెళ్లడానికి ఉపయోగించనున్నట్లు విరోహన్ సిఇఒ కునాల్ దుడేజా పేర్కొన్నారు.

సంపాదకీయం

దిద్దుబాటు!

న్యాయవ్యవస్థ ప్రతిష్ట మసకబారుతున్న సమయంలో అత్యున్నత న్యాయస్థానం దిద్దుబాటు చర్యలు చేపట్టటం మంచిదే! ఉన్నావో అత్యాచార కేసులో దోషిగా తేలిన బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెంగార్‌కు బెయిల్ ఇచ్చి ఢిల్లీ హైకోర్టు తీవ్ర తప్పిదానికి పాల్పడింది. దానిపై దేశమంతా భగ్గుమంది. ఆరావళి పర్వతాల్లో యథేచ్ఛగా మైనింగ్ చేపట్టేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. వీటి పర్యవసానంగా అత్యున్నత న్యాయస్థానం పునరాలోచన చేసినట్టు కనిపిస్తోంది.

ఉన్నావోలో 15 ఏళ్ల నిరుపేద దళిత బాలికపై 2018లో... అప్పటి బిజెపి ఎమ్మెల్యే సెంగార్ అత్యాచారానికి ఒడిగట్టడం, ఆమె తండ్రిని పోలీస్ కస్టడీలోనే పొట్టనపెట్టుకోవడం అత్యంత దుర్మార్గం. అత్యాచారం కేసులో జీవిత ఖైదు (మరణించే వరకూ జైలులోనే), పోలీసు కస్టడీలో బాలిక తండ్రిని హత్య చేయించిన కేసులో పదేళ్ల జైలు శిక్ష పడింది. బాలిక వెళ్తున్న కారును లారీతో ఢీకొట్టించి చంపే ప్రయత్నంలో ఆమె, న్యాయవాది తీవ్రంగా గాయపడగా, బాధితురాలి ఇద్దరు అత్తలు ప్రాణాలు కోల్పోయారు. మరో కీలక సాక్షి అనుమానాస్పదంగా మరణించాడు. జైలులో ఉండే అనేక ఘాతుకాలు చేయించిన సెంగార్‌కు ట్రయల్ కోర్టు విధించిన శిక్షను సస్పెండ్ చేస్తూ ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. శిక్షను సస్పెండ్ చేస్తున్నామని ఇచ్చిన తీర్పు ఉన్నావో బాధితురాలికే కాదు... సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలందరికీ పెను ముప్పే! బాధితురాలు, సిబిఐ పిటిషన్లు దాఖలు చేయడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ విచారణ జరిపింది. 'ఒక కానిస్టేబుల్ పబ్లిక్ సర్వెంట్ అయినప్పుడు శాసన సభ్యుడు ప్రజాసేవకుడు కాడా? ఎమ్మెల్యేను మినహాయించడం సరైందేనా?' అన్న సుప్రీం ప్రశ్న అత్యంత సమంజసం. కేసుకు సంబంధించిన ప్రత్యేక పరిస్థితులను, వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని నిలిపివేస్తున్నామన్న ప్రకటన బాధిత కుటుంబానికి ఊరట. ఇలాంటి నేరగాళ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ... అందలమెక్కిస్తున్న అధికార పార్టీ కూడా దోషే!

ఆరావళి శ్రేణిలో వంద మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న కొండలనే పర్వతాలుగా పరిగణిస్తూ కేంద్రం ఇచ్చిన కొత్త నిర్వచనానికి అనుకూలంగా తానే ఇచ్చిన ఉత్తర్వులను నిలుపు చేస్తూ సుప్రీంకోర్టు పునరాలోచనలో పడింది. ఫలానా ఎత్తున్న కొండలనే ఆరావళి పర్వతాలుగా పరిగణించాలనే నిర్వచనం అమలులోకి వస్తే 95 శాతం కొండలు అంతరిస్తాయని పర్యావరణవేత్తలు మొదలు సామాన్య ప్రజానీకం వరకూ రోడ్డెక్కారు. పర్వతాల ఎత్తుపై నిర్వచనం ఇవ్వడంలో సహేతుకత లోపించిందని, సంబంధిత కమిటీ నివేదికలో, తీర్పులో ఇలాంటి పలు సంక్లిష్టమైన, కీలక అంశాలపై దృష్టి పెట్టలేదని పేర్కొంటూ.. ఇటీవల ఇచ్చిన తీర్పును అన్వయిస్తూ ఎటువంటి మైనింగ్ కార్యకలాపాలు చేపట్టకూడదని సిజెఐ నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ తాజాగా ఆదేశించడం తాత్కాలిక ఊరట. పర్యావరణానికి పెట్టని కోటగా, థార్ ఎడారి విస్తరించకుండా అడ్డుకుంటున్న కోట్ల సంవత్సరాల చరిత్ర ఉన్న ఆరావళి ప్రస్తుతానికి ఊపిరిపీల్చుకుంది. కార్పొరేట్ల అత్యాసకు వంతపాడుతున్న పాలకుల చర్యల వల్ల ఇప్పటికే అడవులు, కొండలు, పలు రకాల పక్షులు, జంతువులు అంతరించిపోతున్నాయి. ప్రకృతి ప్రకోపిస్తోంది. కాలుష్యం దావానలంలా కమ్మేస్తోంది. ఈ పరిస్థితుల్లో దేశంలో అత్యంత పురాతనమైన పర్వతాలు, కొండలు 'కార్పొరేట్ బకాసురుల' చేతికి చిక్కకుండా కాపాడగలిగితేనే నేటి దిద్దుబాటుకు అర్థం ఉంటుంది. అన్ని వ్యవస్థలనూ భ్రష్టుపట్టిస్తూ, ఉత్తర ప్రదేశ్‌లో నిరుపేద దళిత బాలిక కుటుంబంపై పగబట్టిన 'మను ధర్మ' దాష్టీకానికి, కార్పొరేట్‌లకు 'పర్వతాలను', భవిష్యత్ తరాల ఆశలను దోచిపెట్టేందుకు సిద్ధమైన పాలకులను నిలువరించగలిగేది ప్రజా గళమే. స్వతంత్రంగా వ్యవహరించి...ప్రజల మౌలిక హక్కులను, రాజ్యాంగాన్ని, ప్రకృతిని పరిరక్షిస్తేనే అత్యున్నత న్యాయస్థానం చర్యలు అర్థవంతమౌతాయి.

మంచి మాట

శ్రమ చేసేవారు, శ్రమ దోపిడీకి గురయ్యేవారు ఎప్పటికీ పేదలుగానే వుంటారు. స్వేచ్ఛా మార్కెట్‌లో కార్మికులు ఎప్పటికీ స్వేచ్ఛను పొందలేరు.

- ఫ్రెడరిక్ ఏంగెల్స్

F. Engels

రైతాంగానికి శరాఘాతంగా మారిన ప్రభుత్వ విధానాలు

విశ్లేషణ

బి. గంగారావు

రాష్ట్ర రైతాంగం ఈ విపత్కర పరిస్థితుల్లో ఏ పంట వేయాలో అర్థంకాని పరిస్థితిలో చిక్కుకున్నారు. ఓ ఏడాది మొక్కజొన్న, శనగ పంటల ధర కొంచెం ఆశాజనకంగా ఉంటే అదే ఏడాది నష్టానికి గురైన పత్తి, పొగాకు పంటలను వీడి వచ్చే ఏడాది మొక్క జొన్న, శనగ పంటలకు మరలుతున్నారు. తీరా ఈ పంటలు చేతికి వచ్చేసరికి వీటి ధరలు తగ్గిపోతున్నాయి. మళ్ళీ వేరే పంటలకు మారుతున్నారు. ఇలా రైతులు సర్కస్ కంపెనీలా ఏడాదికేడాది పంటలు వెతుక్కోవాల్సి వస్తున్నది. స్థిరమైన పంటల నుండి నిరంతర అస్థిర పంటల సుడిగుండంలోకి నెట్టబడుతున్నారు. పండ్ల తోటల రైతుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుంది. నాలుగైదేళ్లు మొక్కలు పెంచి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, తీరా పంట చేతికొచ్చే సరికి వాటి ధరలు పడిపోయి నష్టాల బారిన పడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేని విధంగా రైతులు తమ పంటలకు సరైన ధరలు లేక అత్యంత దారుణమైన పరిస్థితులను చవిచూస్తున్నారు. ఏడాది పొడవునా ఒక పంట తర్వాత మరొక పంట ధరలు పాతాళానికి పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితికి నెట్టబడుతున్నారు. బర్లీ పొగాకు ధర పతనంతో ప్రారంభమై కోకో, తోతాపురి మామిడి, ఆయిల్ పామ్, మిరప, మొక్కజొన్న, శనగ, అరటి, పత్తి....ఇలా అన్ని రకాల వాణిజ్య పంటల ధరలు మార్కెట్లో దారుణంగా పడిపోయాయి. ఆఖరికి కొబ్బరి, టమాటా, ఉల్లి పంటల ధరలు కూడా ఊహించని విధంగా పతనమయ్యాయి. ఇప్పుడు వీటితో సహా ఆహారధాన్యాలు కూడా కనీసం మద్దతు ధరలకు కొనుగోలు చేయని పరిస్థితి రాష్ట్ర రైతాంగానికి దాపురించింది.

ఇది ఏదో ఈ ఏడాదికే పరిమితమా లేక ఇక నిరంతరం కొనసాగుతాయా అన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. గత కొంతకాలం నుండి రాష్ట్ర వ్యవసాయ రంగంలో తీవ్రమైన మార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. ఆహార పంటల నుండి వాణిజ్య, ఉద్యాన పంటల వైపు మార్పులు జరుగుతున్నాయి. వ్యవసాయ పంటలకు మద్దతు, ధరల నిర్ణయంలోను, పంటల సేకరణ, కొనుగోలు, ప్రైవేట్ దోపిడీ నియంత్రణ వంటి రైతు రక్షణ చర్యల నుండి ప్రభుత్వం తప్పుకొని పూర్తిగా స్వేచ్ఛా మార్కెట్ శక్తులకు అప్పజెప్తున్నది. దీంతో పాటు కేంద్ర సర్కార్ విదేశీ వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలపై కోత పెట్టడం, కొన్నింటిపై ఎత్తివేయడం, దిగుమతులకు భారీగా అనుమతులు ఇవ్వడంతో రాష్ట్ర రైతాంగం ఈ దారుణ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తున్నది.

రాష్ట్ర రైతాంగం ఈ విపత్కర పరిస్థితుల్లో ఏ పంట వేయాలో అర్థంకాని పరిస్థితిలో చిక్కుకున్నారు. ఓ ఏడాది మొక్కజొన్న, శనగ పంటల ధర కొంచెం ఆశాజనకంగా ఉంటే అదే ఏడాది నష్టానికి గురైన పత్తి, పొగాకు పంటలను వీడి వచ్చే ఏడాది మొక్క జొన్న, శనగ పంటలకు మరలుతున్నారు. తీరా ఈ పంటలు చేతికి వచ్చేసరికి వీటి ధరలు తగ్గిపోతున్నాయి. మళ్ళీ వేరే పంటలకు మారుతున్నారు. ఇలా రైతులు సర్కస్ కంపెనీలా ఏడాదికేడాది పంటలు వెతుక్కోవాల్సి వస్తున్నది. స్థిరమైన పంటల నుండి నిరంతర అస్థిర పంటల సుడిగుండంలోకి నెట్టబడుతున్నారు. పండ్ల తోటల రైతుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుంది. నాలుగైదేళ్లు మొక్కలు పెంచి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, తీరా పంట చేతికొచ్చేసరికి వాటి ధరలు పడిపోయి నష్టాల బారిన పడుతున్నారు. ఇతర పంటల్లా తోటలను తొలగించి వేరే పంటకు మారిపోలేని పరిస్థితి వారిది.

ఆహార పంటల ధరల కన్నా వాణిజ్య పంటల ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు గురవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం వీటి ధర నిర్ణయంలో ప్రభుత్వ పాత్ర లేదా కనీస జోక్యం ఉండటం లేదు. ఇటీవల నల్ల బర్లీ పొగాకు, ఆయిల్ పామ్, కోకో గింజలు, తాజాగా అరటి గెలలు, శనగ పంటల ధరలు దారుణంగా పడిపోయిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు చూశాం. వ్యాపారస్తులతో సమావేశమై పంటలు కొనండని ప్రాధేయపడటం, అరకొరకగా సేకరణ చేయడం తప్ప చేసిందేమీ లేదు. రైతు సంఘాలతో కనీసం సమావేశం అయ్యేందుకు కూడా తిరస్కరించారు. ఈ పరిస్థితుల్లో రైతులు కష్టపడి పండించిన పంటలను అతి తక్కువ ధరకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారు.

పత్తి, మొక్కజొన్న వంటి వాటికి మినహా ఇతర వాణిజ్య, ఎగుమతి పంటలకు కేంద్ర ప్రభుత్వం నుండి కనీస మద్దతు ధర లేదు. కొన్ని వాణిజ్య పంటలకు కేంద్ర స్థాయిలో బోర్డులు ఉన్నాయి. ఇవి చురుగ్గా మార్కెట్లో జోక్యం చేసుకొని పని చేస్తే ధరల హెచ్చుతగ్గులను నిరోధించి రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించొచ్చు. కాని వీటి పాత్రను నామమాత్రంగా మార్చేశారు. ధరల నిర్ణయం, ధరలు పడిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టడం నుండి వైదొలుగుతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయటానికి కూడా వీటికి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు ఇవ్వడం లేదు. ఆచరణలో ఇవి ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సహించేలా మారాయి. ఇక మన రాష్ట్రంలో ఇటువంటి బోర్డులు లేనే లేవు. రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నా రాష్ట్ర పాలకులు నిరాకరిస్తున్నారు. మార్క్‌ఫెడ్ ఉన్నా అది అరకొరగానే కొంటోంది. ఇక రాష్ట్రంలో ధరల స్థిరీకరణ నిధి చూస్తే రైతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమౌతుంది. కేవలం ఈ ఏడాది రూ.350 కోట్లు మాత్రమే ప్రకటించింది. ఇది ఏ మూలకూ సరిపోదు. పైపెచ్చు ప్రకటించిన వివిధ పంటల ధరల మార్జిన్ నిధి కూడా ఎక్కువ భాగం మాటలకే పరిమితమయ్యింది.

కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర ఉన్న వరి, ఇతర ఆహార పంటలను కూడా రాష్ట్రంలో ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదు. అనేక నిబంధనలు విధిస్తున్నారు. కొనుగోలులో తీవ్ర జాప్యం చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలను కూడా సకాలంలో ప్రారంభించడం లేదు. దీంతో తక్కువ ధరలకు పంటలను ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఈ ఏడాది ఒక్క వరి రైతే ధర పడిపోవడంతో ఎకరాకు కనీసం రూ.12 నుండి రూ.15 వేలు నష్టపోయారు. మొక్కజొన్న, పత్తి వంటి పంటల రైతులు కూడా ఇదే విధంగా నష్టానికి గురయ్యారు.

వాణిజ్య పంటల ధరలు దారుణంగా పడిపోవడంతో రైతులు రుణగ్రస్తులుగా మారుతున్నారు. ఎందుకంటే ఆహార పంటల సాగు కంటే వాణిజ్య పంటల సాగుకు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వ పరపతి తగ్గడంతో ప్రైవేట్ నుండి ఎక్కువ వడ్డీ రేటుకు పెట్టుబడి సమకూర్చుకోవలసి వస్తుంది. కౌలు రైతులు అయితే పూర్తిగా ప్రైవేట్ రుణాల మీదే ఆధార పడాలి. దీంతో పెట్టిన పెట్టుబడి తిరిగి రాక, అప్పులు తీర్చలేక దివాళా తీస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇందుకు నల్ల బర్లీ పొగాకు రైతులే తాజా ఉదాహరణ. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో విడుదల చేసిన లెక్కల ప్రకారం రైతుల ఆత్మహత్యలలో దేశంలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలోకి ఎగబాకింది.

రాష్ట్రంలో మరొక మార్పు కూడా చోటు చేసుకుంటున్నది. వాణిజ్య సాగు పెరగడంతో వ్యవసాయ రంగంలో ఉపాధి కూడా క్షీణిస్తున్నది. ఆహార పంటల సాగు కంటే వాణిజ్య పంటల సాగులో ఉపాధి చాలా తక్కువగా ఉంటుంది. ఈ పరిణామం వల్ల పెద్ద సంఖ్యలో ప్రతి ఏడాది వ్యవసాయ రంగంలో ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మారడమో లేదా పట్టణాలకు వలస బాట పట్టడమో జరుగుతున్నది. దాంతో వీరు కొనుగోలు శక్తి కోల్పోవడం, తిరిగి ఇది రాష్ట్ర ఆర్థిక పురోగమనానికి ప్రతిబంధకం కావడంతో పాటు ఆకలి, దారిద్ర్యాన్ని పెంచుతున్నది.

మరొకటి వ్యవసాయ ఆదాయ వాటా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (ఎస్ జిడిపి)లో 37 శాతానికి చేరిందని ఘనంగా ప్రభుత్వం ప్రచారం చేస్తున్నా లోతుగా పరిశీలిస్తే మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల ఆదాయంలో చేపలు, రొయ్యలు, పౌల్ట్రీ, మాంసం, అటవీ ఆదాయాలను మినహాయిస్తే నికరంగా 13.12 శాతం మాత్రమే! మిగిలిన వ్యవసాయ ఉత్పత్తుల నుండి ఆదాయం వస్తున్నది. అంటే నూటికి 90 మంది రైతులు పండించే ఆహార ధాన్యాలు, వాణిజ్య, ఎగుమతి పంటలు, పండ్ల తోటల నుండి వచ్చే ఆదాయం ఇది. రాష్ట్ర జిడిపి లో దీని వాటా క్రమేణా క్షీణిస్తున్నది. వ్యవసాయంలో అత్యధిక మంది రైతుల ఆదాయాలు దారుణంగా పడిపోతున్న దానికి సంకేతంగా దీనిని చూడాలి.

ఇంకో పరిణామం రాష్ట్రంలో భూవినియోగంపై ప్రభుత్వ నియంత్రణలన్నీ సడలించి స్వేచ్ఛా మార్కెట్ శక్తులకు చంద్రబాబు ప్రభుత్వం వదిలేసింది. ఎగుమతి, వాణిజ్య పంటల వైపు రాష్ట్ర వ్యవసాయాన్ని మార్చేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వ్యవసాయ భూ వినియోగంలో అనేక మార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. ఆహార పంటలు పండించే భూమి తగ్గిపోతున్నది. గత 5 ఏళ్లలో 30 లక్షల టన్నులు ఆహారధాన్యాలు తగ్గిపోయాయి. వరి ధాన్యం ఒక్కటే 136 లక్షల టన్నుల నుండి 112 లక్షల టన్నులకు పడిపోయింది.

అంతేగాక ఈ కాలంలో వ్యవసాయ భూమి పెద్ద ఎత్తున వ్యవసాయేతర కార్యకలాపాలకు విచ్చలవిడిగా మార్చబడుతున్నది. ప్రభుత్వమే నిరంకుశ పద్ధతుల్లో ఈ చర్యలకు పాల్పడుతున్నది. పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, ఫార్మా, రసాయన పార్కులు, ఎలక్ట్రానిక్, ఐ.టి, టూరిజం...ఇలా అనేక పేర్లతో రైతుల నుండి బలవంతాన భూ సేకరణ సాగిస్తున్నది. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పేర లక్షల ఎకరాల వ్యవసాయ భూమిని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నది.

ఇక రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు అదుపు ఆజ్ఞ లేకుండా వ్యవసాయ భూముల మళ్లింపుకు ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది. గతంలో ఉన్న వ్యవసాయేతర భూ వినియోగ చట్టం (నాలా)ను కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల రద్దు చేసింది. దీంతో ప్రభుత్వం నుండి వ్యవసాయ భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించు కోవడానికి ముందుగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. ఈ చర్య వల్ల వ్యవసాయ భూములు ఇంకా వేగంగా రియల్ ఎస్టేట్ వంటి కార్యకలాపాలకు బదిలీ అవుతాయి.

భూవినియోగం సామాజిక ఉమ్మడి ప్రయోజనాలు రక్షించేలా ఉండాలి. భూ వినియోగంపై ప్రభుత్వ నిబంధనలు, జోక్యం ఎప్పుడూ బలంగా ఉండాలి. స్వేచ్ఛా మార్కెట్ శక్తులకు వదిలివేయకూడదు. భూమి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరణను నిరోధించడానికి భూసంస్కరణలు ఎంత ముఖ్యమో భూవినియోగంపై కూడా ప్రభుత్వ నియంత్రణలు అత్యంత అవసరం. అత్యధిక సమాజ ప్రయోజనాలకు తిలోదకాలిచ్చి వ్యవసాయ భూములను కొద్దిమంది ప్రయోజనాలకు అనుగుణంగా మార్చకూడదు. అలా జరిగితే సమాజానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది.

ఈ విపత్కర దారుణ పరిస్థితులు రాష్ట్రంలో అధిక వ్యవసాయ ఉత్పత్తి వలనో లేదా పంటలు సరిగ్గా పండకపోవడమో లేదా పకృతి వైపరీత్యాల వలనో దాపురిస్తున్నవి కావు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధ్వంసకర వ్యవసాయక విధానాల వల్ల ఈ హానికర మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కేంద్రంలో మోడీ సర్కారుతో తెలుగుదేశం-జనసేన జత కట్టడంతో ఆంధ్రరాష్ట్ర రైతాంగం మరింత ప్రమాదంలో పడింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని పంటలకు ధరల మద్దతు ఇవ్వకపోయినా, మద్దతు ఉన్న పంటలు సకాలంలో సేకరించక పోయినా లేదా కొనక పోయినా టిడిపి కూటమి పెద్దలు నోరు మెదపడం లేదు. ఆఖరికి పత్తి, మొక్కజొన్న, ఆయిల్‌పామ్, అరటి తదితర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు దారుణంగా దిగకోసినా, రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బ తీసేలా విచ్చలవిడిగా విదేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటున్నా కనీసంగానైనా మోడీ ప్రభుత్వాన్ని నిలేయడం లేదు. అడుగడుగునా లొంగిపోతున్నది. రాష్ట్ర రైతాంగాన్ని చావు దెబ్బతీస్తున్నది. ఈ రైతు వ్యతిరేక కార్పొరేట్ పోకడను నిలవరిస్తేనే రాష్ట్రంలో రైతు సేద్యం రక్షించబడుతుంది. అందుకు పార్టీలతో నిమిత్తం లేకుండా యావత్ రాష్ట్ర రైతాంగం ఐక్యమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై శక్తివంతమైన ప్రతిఘటనతో తలపడటానికి సిద్ధమవ్వాలి.

/ వ్యాసకర్త సెల్: 9490098792 /

పశ్చిమాఫ్రికాపై పట్టు కోసమే క్రైస్తవులపై దాడులు!

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

నైజీరియాలో అమెరికాకు అవసరమైన విలువైన ఖనిజాలు ఉన్నాయి. చమురు నిల్వలు కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఉగ్రవాదులను నిరోధించటంలో అక్కడి ప్రభుత్వాలు విఫలం చెందాయి. అధికారంలోకి వచ్చిన పాలకులందరూ నీకిది నాకది అంటూ ఆశ్రితులతో కలసి దేశ సంపదలను పంచుకొనేవారే తప్ప జన సంక్షేమాన్ని గాలికి వదిలారు. దాన్ని అవకాశంగా తీసుకొని అక్కడి పాలకుల మద్దతుతోనే అమెరికా రంగంలోకి దిగి సహజ సంపదలను స్వంతం చేసుకొనేందుకు ఉగ్రవాదాన్ని ఒక ముసుగుగా చేసుకుందన్నది స్పష్టం. తాజా దాడులకు ప్రభుత్వం కూడా మద్దతు ఇచ్చిందని వార్తలు వచ్చాయి.

శాంతి, మానవాళి అభ్యున్నతి కోరుకోవటానికి జరుపుకొనే క్రిస్మస్ రోజున...పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజీరియాలోని వాయువ్య ప్రాంతంపై అమెరికా వైమానిక, క్షిపణి దాడులు చేసింది. ఆ ప్రాంతంలో ఉన్న ఇస్లామిక్ రాజ్య ఉగ్రవాదులను హతమార్చినట్లు చెప్పుకుంది. క్రిస్మస్ రోజున జరిగిన ఈ దాడిలో ఎందరు మరణించారు? వారిలో ఉగ్రవాదులెందరు? గొర్రెలు, మేకలు, పశువుల కాపరులెందరు అనేది తెలియదు. ఇలా అమాయకులపై దాడులు చేసి, ప్రాణాలు తీయటం ద్వారా ఇస్లామిక్ రాజ్య ఉగ్రమూకలు మరింతగా రెచ్చిపోయేందుకు ట్రంప్ దోహదం చేసినట్లు కొందరు భావిస్తున్నారు. నైజీరియాలోని క్రైస్తవులపై జరుపుతున్న మారణకాండకు ఇది ప్రతీకారమని, క్రిస్మస్ కానుక అని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. నోబెల్ శాంతి బహుమతి కావాలంటూ నానా యాగీ చేసిన ఆ పెద్దమనిషి నాయకత్వంలో ఇది తొమ్మిదో దేశంపై జరిగిన దాడి అని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు ఏ అధ్యక్షుడి హయాంలోనూ ఇన్నిదేశాల మీద దాడులు జరగలేదు. నైజీరియాలో ఉగ్రవాద మూకలు దశాబ్దాలుగా మారణకాండకు పాల్పడుతున్నమాట నిజం. వారికి మతం లేదు. పోనీ క్రిస్మస్‌కు ముందు పెద్ద ఉదంతం జరిగి క్రైస్తవులను చంపేశారా అంటే అదీ లేదు. మరెందుకు దాడి చేయించినట్లు?

నైజీరియాలో మత ప్రాతిపదికన ఉగ్రదాడులు జరగటం లేదు, ఇందుకు అనేక కారణాలున్నాయి. అలాంటపుడు క్రైస్తవుల రక్షణ పేరుతో జరిపే దాడులు ఆ సామాజిక తరగతిని మరింతగా లక్ష్యం చేసుకొనేందుకే తోడ్పడతాయి. లేని ఆలోచన కలిగించటం తప్ప మరొకటి కాదు. ప్రపంచంలో ఆరవ పెద్ద దేశంగా ఇరవై మూడు కోట్ల మంది జనాభా ఉన్న నైజీరియాలో 56 శాతం మంది ముస్లింలు, 43 శాతం క్రైస్తవులు. ఉత్తర ప్రాంతంలో ముస్లింలు కేంద్రీకృతం కాగా దక్షిణ ప్రాంతంలో ముస్లింలు ఉన్నారు. మనదేశంలో ఒకే మతంలో వివిధ కులాలు ఉన్నట్లే అక్కడ రెండు మతాల్లోనూ తెగలవారీ విభజన ఉంది. బోకోహారమ్, ఐసిస్ వంటి ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు పని చేస్తున్నాయి. అవి రెండు మతాలకు చెందిన వారినీ చంపుతున్నాయి. మృతుల్లో ఎక్కువ మంది ముస్లింలే ఉన్నారని అనేక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉగ్రవాద చర్యలు, పశువుల కాపరులు-రైతాంగం మధ్య, పశువులను మేపుకోవటం దగ్గర తలెత్తిన వివాదాలు, బందిపోట్ల చర్యలు, హత్యలు అక్కడ సర్వసాధారణం. వాటిలో రెండు మతాలకు చెందిన వారు ఉన్నారు తప్ప క్రైస్తవుల ఊచకోత అనేది ఒక సాకు మాత్రమే. దానికి ఎలాంటి ఆధారాలు లేవని అనేక విశ్లేషణలు వెల్లడించాయి. అక్కడి జనాభా తీరుతెన్నులను చూసినపుడు ఒక మతంవారిపై మరొక మతం లేదా రాజ్యమే పనిగట్టుకొని ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకున్న ఉదంతాలు, అలాంటి అవకాశాలు కూడా లేవు. సహజ సంపదలు, పరిసర దేశాలను అదుపులో ఉంచుకొనేందుకు, ఆఫ్రికా ఖండంలో రష్యా, చైనా ప్రభావాన్ని అడ్డుకొనేందుకు అమెరికా సామ్రాజ్యవాదులు పన్నిన కుట్రలో భాగంగానే క్రిస్మస్ రోజు ట్రంప్ సేనల దాడులు జరిగాయి.

నైజీరియాలో అమెరికాకు అవసరమైన విలువైన ఖనిజాలు ఉన్నాయి. చమురు నిల్వలు కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఉగ్రవాదులను నిరోధించటంలో అక్కడి ప్రభుత్వాలు విఫలం చెందాయి. అధికారంలోకి వచ్చిన పాలకులందరూ నీకిది నాకది అంటూ ఆశ్రితులతో కలసి దేశ సంపదలను పంచుకొనేవారే తప్ప జన సంక్షేమాన్ని గాలికి వదిలారు. దాన్ని అవకాశంగా తీసుకొని అక్కడి పాలకుల మద్దతుతోనే అమెరికా రంగంలోకి దిగి సహజ సంపదలను స్వంతం చేసుకొనేందుకు ఉగ్రవాదాన్ని ఒక ముసుగుగా చేసుకుందన్నది స్పష్టం. తాజా దాడులకు ప్రభుత్వం కూడా మద్దతు ఇచ్చిందని వార్తలు వచ్చాయి. నైజీరియా పొరుగు దేశమైన నైజర్‌లో యురేనియం ఖనిజ వెలికితీతలో రష్యా ఉంది. ఆఫ్రికాలోని విలువైన ఖనిజాల్లో 30 శాతం నైజీరియాలో ఉన్నాయి. ఆఫ్రికా ప్రాంతాన్ని వలసగా చేసుకున్న ఫ్రెంచి, అమెరికా ప్రోత్సహించిన పాలకులను అనేక దేశాలలో మిలిటరీ తిరుగుబాట్లతో వదిలించుకొని పశ్చిమ దేశాల ప్రభావం నుంచి బయటపడేందుకు పూనుకున్నారు. ఇటీవల చైనా తన బెల్ట్ అండ్ రోడ్ కార్యక్రమంలో భాగంగా ఆఫ్రికా దేశాలలో పెట్టుబడులకు శ్రీకారం చుట్టింది. బ్రిక్స్ కూటమిలో చేరేందుకు ఆసక్తి చూపిన నైజీరియాను అడ్డుకొనేందుకు అమెరికా రంగంలో దిగిందని చెబుతున్నారు. ఆ ప్రాంతంలో బుర్కినాఫాసో, మాలి, నైజర్ దేశాలు ఒక సమాఖ్యగా ఏర్పడి ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు పూనుకున్నాయి. దాన్లో భాగంగానే ఒక మిలిటరీ బెటాలియన్ ఏర్పాటును ప్రకటించాయి. ఈ కూటమికి రష్యా మద్దతు ఉంది. ఈ పరిణామంతో ఎక్కడ చొరవ వాటి చేతిలోకి పోనుందో అనే ఆతృతతో అమెరికా దాడులు జరిపింది. అంతేకాదు, అమెరికాలోని మతవాద క్రైస్తవుల మద్దతు పొందేందుకు, అమెరికాను మరోసారి గొప్పగా చేయాలన్నవారి ప్రశంసలు అందుకొనేందుకు, 2026 నవంబరులో జరగనున్న పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా కూడా ఈదాడులను ఉద్దేశించినట్లు భావిస్తున్నారు. ఈ పూర్వరంగంలో నైజీరియా పాలకులు ఎందుకు వాషింగ్టన్‌తో చేతులు కలుపుతున్నారంటే జూనియర్ భాగస్వామిగా ప్రాంతీయంగా పెత్తనం సాగించాలని తప్ప మరొకటి కాదు. ఇప్పటి వరకు తెర వెనుక ఉండి రాజకీయం చేస్తున్న వాషింగ్టన్ నేరుగా రంగంలోకి దిగింది. ఇదంతా సామ్రాజ్యవాద ప్రాజెక్టులో భాగమే. మొదటిసారి అధికారానికి వచ్చినపుడు 2017 నుంచి దిగిపోయే వరకు తిరిగి రెండవసారి పదవి చేపట్టిన తరువాత డోనాల్డ్ ట్రంప్ ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, పాకిస్తాన్, సోమాలియా, సిరియా, ఎమెన్, తాజాగా నైజీరియా మీద దాడులు చేయించాడు. వెనిజులా మీద యుద్ధానికి సిద్ధం అవుతున్నాడు. గతంలో జార్జి డబ్ల్యు బుష్ ఐదు, బరాక్ ఒబామా ఏడు దేశాల మీద దాడులు చేయిస్తే "శాంతి దూత" డోనాల్డ్ ట్రంప్ కొత్త రికార్డు సృష్టించాడు. ఉగ్రవాదం మీద పోరు పేరుతో అమెరికా చేయించిన దాడుల్లో 4,32,000 మంది పౌరులతో సహా 9,40,000 మంది మరణించినట్లు బ్రౌన్ విశ్వవిద్యాలయం యుద్ధ ఖర్చు అనే పరిశోధనలో వెల్లడించింది.

2009లో ఏర్పడిన బోకో హరామ్ అనే సంస్థ సున్నీ తెగ ముస్లింలను "శుద్ధి" చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించుకుంది. నైజీరియా ఉత్తర ప్రాంతంలో ముస్లింలు ఎక్కువగా ఉన్నందున అక్కడే కేంద్రీకరించి అనేక దాడులు చేసింది. వాటిలో పెద్ద సంఖ్యలో పెద్దలు, పిల్లలు మరణించారని, లక్షలాది మంది నిరాశ్రయులైనట్లు అంచనా, అనేక ప్రాంతాలను ఆక్రమించి ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నది. దాని బాధితులలో ఎక్కువ మంది ముస్లింలే. క్రైస్తవులు కూడా ఉన్నారు. మసీదుల్లో ప్రార్థనలు చేస్తున్న వారిని ఊచకోత కోసింది, ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని మార్కెట్లను దగ్ధం చేసింది. ఈ క్రమంలోనే ఆ ప్రాంతాల్లో ఉన్న చర్చిలను కూల్చివేసింది. క్రైస్తవులపై కూడా దాడులు చేసింది. వాటికి మతంతో సంబంధం లేదు. 2025లో పౌరులపై దాడులు జరిగిన ఉదంతాలు 1,923 ఉంటే వాటిలో కేవలం 50 ఘటనల్లో మాత్రమే క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్నట్లు నైజీరియా ప్రభుత్వం ప్రకటించింది. అక్కడ జరిగినట్లు చెబుతున్న మరణాలకు సంబంధించి నిర్దిష్ట సమాచారం లేదు.

నిజానికి అమెరికా ఐసిస్ మీద దాడులు చేయటం కొత్త కాదు. బరాక్ ఒబామా 2014లోనే ఇరాక్, సిరియాల్లో ప్రారంభించాడు. అప్పటి నుంచి దాని కార్యకలాపాలు పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. అయినప్పటికీ 2018లో దాని మీద విజయం సాధించినట్లు ట్రంప్ గొప్పలు చెప్పుకున్నాడు. ఇప్పుడు తిరిగి నైజీరియాలో దాడులు చేయించటం వెనుక అతగాడి బూతుపురాణాలను వెల్లడించే ఎప్‌స్టెయిన్ ఫైల్స్‌ను ధ్వంసం చేయించాడనే అంశం బయటపడటంతో జనాలను పక్కదారి పట్టించేందుకు చూశాడని సోషల్ మీడియా కోడై కూస్తున్నది. నైజీరియాలో 2011 నుంచి వివిధ ఉదంతాల్లో లక్షమందికి పైగా మరణించారని, ఒక్క 2025 లోనే 8 వేల మంది ఉన్నట్లు ఒక అంచనా. నిజానికి మానవత్వం గురించి మాట్లాడే ట్రంప్ ఇప్పుడే ఎందుకు మేలుకున్నట్లు? ముస్లింలవి ప్రాణాలు కావా? అమెరికా అందించే మానవతాపూర్వక సాయాన్ని ట్రంప్ నిలిపివేయించాడు. ఫలితంగా అనేక మంది నైజీరియన్లు సరైన వైద్యం అందక మరణించారు. ఇది ఉగ్రవాదం కాదా ? ★

కవిత్వం

తెగువ

దుర్భిణి వేసినా కానరాని
ఉపాధి చిరునామా వెతుక్కుంటూ
ఊళ్ళకు ఊళ్ళే రైళ్ళెక్కిపోయే
వలస పక్షులే ఇక్కడంతా.
అదను చూసి
కన్నేసిన కొన్ని రాబందులు
నగరాల్నించొచ్చి వలస పక్షుల
గూళ్ళపై వాల్తున్నాయ్.
పచ్చని ఉద్యానపు తోటల్లో
రాంచిలకల ఉసురు తీయాలని
దురాశల రన్ వే పై దూసుకొచ్చి
గగనంలో స్వైర విహారం చేస్తున్నాయ్.
చిత్తడి నేలల్లో చేపల్ని
పొడుచుకు తిన్నా తీరని రక్తదాహం వాటిది
ఈ తడవ కొండల్లో కుంపటి పెట్టాయి.
గూడల్లో గుట్టుగా దాగున్న
చిట్టిగువ్వలపై గురి
వాటి వెన్నెలను కమ్మేసి వలసల్ని కుమ్మేస్తూ
రాకాసి పొగ మబ్బుల్లా
రాబందుల రెక్కలు.
అయితే,
తూరుపు అరుణ కిరణాల్లో
ఏం మహత్ ఉందో గాని
ఆ వెచ్చని స్పర్శతో చిలకలు,
చిట్టి గువ్వలు శివాలెత్తుతున్నాయి
శత్రుమూకల్ని వెంటాడే వీరసైనికుల్లా.

- కేతవరపు శ్రీనివాసు,
సాహితీ స్రవంతి కన్వీనర్, శ్రీకాకుళం.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

మద్రాసు వర్శిటీ సవరణ బిల్లు వెనక్కి

- తమిళనాడు అసెంబ్లీకి తిప్పిపంపిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ : మద్రాసు యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలనే సవరణ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెనక్కి తిప్పి పంపించారు. 168ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ యూనివర్శిటీపై తమ హక్కుల కోసం ఉద్దేశించిన ఈ బిల్లును 2022 ఏప్రిల్‌లో తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి అనంతరం రాష్ట్రపతి ఆమోదం నిమిత్తం పంపింది. గత రెండేళ్ళుగా వైస్ ఛాన్సలర్ లేకుండానే ఈ వర్శిటీ కార్యకలాపాలు సాగుతున్నాయి. వైస్ ఛాన్సరల్ నియామకం, తొలగింపు అధికారాలు గవర్నర్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించడం ద్వారా మద్రాసు యూనివర్శిటీ చట్టాన్ని సవరించాలని బిల్లు కోరుతోంది. చట్టంలో ఛాన్సలర్ అని వున్న చోట ప్రభుత్వం అని మార్చాలని కోరుతోంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా వుందనే పేరుతో రాష్ట్రపతి పరిశీలన కోసం పంపాల్సిన బిల్లును తన వద్దే గవర్నర్ ఆర్.ఎన్.రవి అట్టిపెట్టుకున్నారు. ఈ బిల్లును పున:పరిశీలించాల్సిందిగా ఇటీవలే రాష్ట్రపతి బిల్లును అసెంబ్లీకి తిప్పి పంపారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును చర్చించాల్సి వుందని సంబంధిత అధికారులు తెలిపారు. రెగ్యులర్ విసిలు లేకపోవడంతో 22వర్శిటీల్లో 14 వర్శిటీలు కన్వీనర్ కమిటీల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. వాటిలో మద్రాసు యూనివర్శిటీ కూడా ఒకటి.

మోడీ కార్పొరేట్-మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో నిరసనలు

- 19న 'కార్మిక-కర్షక ఐక్య దినం'

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ, మతోన్మాదంతో ప్రజల మధ్య విద్వేషాలు రగిలిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటాలకు సమయం ఆసన్నమైందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూయు) ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని పనగర్‌లో జరిగిన సంఘం రాష్ట్ర మహాసభల ముగింపు సభలో ఆయన ప్రసంగించారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్-కమ్యూనల్ (మతోన్మాద) విధానాలను ఓడించడానికి శ్రామిక వర్గాల ఐక్యతే ఏకైక ప్రత్యామ్నాయమని ఉద్ఘాటించారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 19న జిల్లా కేంద్రాల్లో భారీ సభలు నిర్వహిస్తామన్నారు. దేశవ్యాప్తంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యూయు ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'కార్మిక - కర్షక ఐక్య దినం' జయప్రదం చేయాలని వెంకట్ కోరారు.

పాన్ - ఆధార్ లింక్‌కు నేడే చివరి రోజు

న్యూఢిల్లీ : ఆధార్ కార్డుతో పాన్ కార్డును అనుసంధానం చేయడం తప్పనిసరి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. దీనికి ఈ రోజే గడువు మిగిలి ఉంది. డిసెంబరు 31లోగా లింక్ చేయకపోతే 2026 జనవరి 1 నుంచి పాన్ కార్డు పనిచేయకుండా (డిఆక్టివ్) చేయబడుతుంది. పాన్ కార్డు లేకుండా ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయడం సాధ్యం కాదు. అలాగే బ్యాంక్ ఖాతా, ముఖ్యంగా సాలరీ అకౌంట్ తెరవాలన్నా పాన్ తప్పనిసరి. అదేవిధంగా రోజుకు రూ.50,000కు పైగా నగదు డిపాజిట్ లేదా విత్‌డ్రా చేయాలన్నా పాన్ నంబర్ అవసరం. పాన్ డీయాక్టివ్ అయితే షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, ఈటీఎఫ్‌లలో ట్రేడింగ్ చేయలేరు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ లబ్ధులు పొందాలన్నా పాన్ కీలకం. పాన్ లేకుండా లోన్లు, వాహనం కొనుగో లు, ఇల్లు కొనుగోలు చేయడం కూడా కష్టమవుతుంది. అలాగే రూ.50,000కు పైగా లావాదేవీలు, రూ.10 లక్షలకుపైగా విలువైన స్థిరాస్తుల కొనుగోలు లేదా విక్రయాలు చేయాలన్నా పాన్ అవసరం. అందువల్ల పాన్ డీఆక్టివ్ అయితే అనేక సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి వెంటనే ఆధార్-పాన్ లింక్ చేయడం చేసుకోవాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. రూ.1,000 ఫీజు చెల్లించి, వైబ్‌సైట్ ద్వారా సెల్‌ఫోన్ ద్వారా కూడా పాన్- ఆధార్‌ను లింక్ చేసుకోవచ్చని ఇన్‌కం ట్యాక్స్ అధికారులు తెలిపారు.

అసభ్యకర కంటెంట్ తొలగించండి

- సోషల్ మీడియా సంస్థలకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ : ఆన్‌లైన్‌లో అశ్లీల, అభ్యంతరకర కంటెంట్‌పై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. పిల్లలపై లైంగిక వేధింపులు, అసభ్యకర, అశ్లీల కంటెంట్‌పై కఠినంగా వ్యవహరించాలని సోషల్ మీడియా సంస్థలు, ఇతర ఆన్‌లైన్ వేదికలకు స్పష్టం చేసింది. లేదంటే చట్టపరంగా తీవ్ర పరిణామా లు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అసభ్యకర, అశ్లీల, అనుచిత, చట్టవిరుద్ధ కంటెంట్‌పై సోషల్ మీడియా వేదికలు కఠినంగా వ్యవహరించడం లేదని ఐటీ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో ఐటీ చట్టంలోని సెక్షన్ 79 ప్రకారం థర్డ్‌పార్టీ సమాచారాన్ని ఆయా వేదికల్లో అప్‌లోడ్, ప్రచురణ, లేదా వ్యాప్తి చేస్తే.. అందుకు సోషల్ మీడియా సంస్థలు సహా ఆయా ప్రచురణ వేదికలదే బాధ్యత అని గుర్తుచేస్తున్నట్లు అడ్వైజరీలో పేర్కొంది. నిబంధనలు పాటించకుంటే.. ఐటీ యాక్ట్, బిఎన్ఎస్ సహా ఇతర చట్టాల కింద ఆయా వేదికలు, సంబంధిత సంస్థలు, వినియోగదారులకు తీవ్ర పరిణామాలు తప్పవని ఉద్ఘాటించింది.

లౌకికతత్వానికే ప్రమాదం

- ఆర్‌ఎస్‌ఎస్ దాడులపై న్యూయార్క్ టైమ్స్ కథనం
- మత విభజన తీవ్రం
- అన్ని వ్యవస్థల్లోకి చొరబాటు
- పారదర్శకత కరువు

న్యూయార్క్ : భారతదేశ లౌకిక స్వరూపాన్ని మార్చి, దానిని ఒక హిందూ దేశంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) పనిచేస్తోందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ముస్లిములను, క్రైస్తవులను విదేశీ ఆక్రమణదారుల వారసులుగా చూపే ధోరణి పెరిగిందని, అందువల్ల దేశంలో మతపరమైన విభజనలు తీవ్రమవుతున్నాయని తెలిపింది. ఆర్‌ఎస్‌ఎస్ 100వ వార్షికోత్సవం తరుణంలో, అంతర్జాతీయ పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' (ఎన్‌వైటి) ఆ సంస్థ ప్రభావం, విస్తృతి, భారతదేశంపై దాని ముద్ర గురించి ఒక సమగ్ర కథనాన్ని ప్రచురించింది. 'నీడల నుండి అధికారంలోకి: హిందూత్వ శక్తులు భారతదేశాన్ని ఎలా మారుస్తున్నాయి' అనే శీర్షికతో వచ్చిన ఈ కథనం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

తొలిసారి బహిరంగంగా ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రశంసించిన ప్రధాని మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ తన 11 ఏళ్ల పాలనలో ఎన్నడూ లేని విధంగా, గత ఆగస్టులో ఎర్రకోట నుండి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను బహిరంగంగా ప్రశంసించారని పత్రిక పేర్కొంది. తన జీవితాన్ని మలచిన సంస్థగా ఆర్‌ఎస్‌ఎస్‌ను ఆయన అభివర్ణించారని, ఇది ఆ సంస్థకు ఉన్న 'కింగ్ - మేకింగ్' శక్తికి నిదర్శనమని కథనం విశ్లేషించింది.

అన్ని వ్యవస్థల్లోకి చొరబాటు

ఆర్‌ఎస్‌ఎస్ ఒక సామాజిక సేవా సంస్థ మాత్రమే కాదని, అది భారతదేశంలోని దాదాపు అన్ని వ్యవస్థల్లోకి చొచ్చుకుపోయిందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ప్రభుత్వం, న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ, మీడియా, విద్యా సంస్థల్లో ఆర్‌ఎస్‌ఎస్ తన మూలాలను బలంగా నాటుకుందని పత్రిక తెలిపింది. బిజెపితో పాటు విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, సేవా సంస్థల ద్వారా దేశవ్యాప్తంగా ఒక భారీ నెట్‌వర్క్‌ను ఆర్‌ఎస్‌ఎస్ నడుపుతోందని వివరించింది.

మతపరమైన దాడులు, వేధింపులు

ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థల పేరుతో జరుగుతున్న కొన్ని దాడులు, మతపరమైన వేధింపులు, చర్చిలపై దాడుల గురించి కూడా కథనం ప్రస్తావించింది. న్యాయవ్యవస్థలో కూడా హిందూత్వ భావజాలం ప్రభావం చూపుతోందని చెబుతూ, అలహాబాద్ హైకోర్టులో ఒక న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలను ఉదాహరణగా చూపింది.

పారదర్శకతపై ప్రశ్నలు

ప్రపంచంలోనే అతిపెద్ద మితవాద సంస్థగా ఎదిగినప్పటికీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పారదర్శకత లోపించిందని కథనం విమర్శించింది. సంస్థకు సంబంధించిన కచ్చితమైన రికార్డులు ఉండవని, దాని ఆస్తులు అనేక చిన్న ట్రస్టుల రూపంలో విస్తరించి ఉన్నాయని పేర్కొంది. ఆర్‌ఎస్‌ఎస్ తన శతాబ్ది ఉత్సవాల వేళ అత్యంత శక్తిమంతమైన సంస్థగా ఎదిగిందని, ప్రధాని మోడీ తర్వాత కూడా దేశ రాజకీయాలను, సామాజిక గమనాన్ని శాసించే స్థాయిలో ఆ సంస్థ మూలాలు ఉన్నాయని న్యూయార్క్ టైమ్స్ తన విశ్లేషణలో పేర్కొంది.

బర్త్‌డే పార్టీపై బజరంగ్‌దళ్ గూండాల దాడి

- చంపేస్తామంటూ బెదిరింపులు
- ఐదుగురు అరెస్టు

బరేలీ : ఉత్తరప్రదేశ్ బరేలీలో ఒక కేఫ్‌లో జరుగుతున్న పుట్టినరోజు పార్టీపై బజరంగ్‌దళ్ గూండాలు దాడిచేశారు. ఆ పార్టీలో ఇద్దరు ముస్లిం బాలురు వున్నారని, ఇది లవ్ జిహాద్ అంటూ పుట్టినరోజు జరుపుకుంటున్న బాలికతో సహా వచ్చిన అతిథులపై దాడి చేశారు. ఈనెల 27న జరిగిన ఈ ఘటనలో సిసిటివి ఫుటేజీ ఆధారంగా ఐదుగురిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఒక మైనర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడికి ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రిషబ్ ఠాకూర్ పరారీలో వున్నాడని పోలీసులు చెప్పారు. కేఫ్‌లోకి బలవంతంగా చొరబడిన కొంతమంది వ్యక్తులు సిబ్బందిపై, కస్టమర్లపై దూషణలకు దిగుతూ,

బాలిక బర్త్ డే పార్టీని అడ్డుకుంటున్న బజరంగ్‌దళ్ గూండాలు

వారిపై దాడి చేశారని, ఆ ఆవరణను ధ్వంసం చేశారని, ఎవరైనా అడ్డు చెబితే చంపుతామని బెదిరించారని ప్రేమ్‌నగర్ పోలీసులు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. రిషబ్ ఠాకూర్, దీపక్ పాథక్‌ల ఆదేశాల మేరకే ఈ రభస చోటు చేసుకుందని తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో ఘోరం

- బస్సు ప్రమాదంలో ఏడుగురి మృతి

అల్మోరా : ఉత్తరాఖండ్‌లో ఒక బస్సు లోయలోపడిన ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. 12 మంది గాయపడ్డారు. మంగళవారం ఉదయం 9 గంటలకు అల్మోరా నుంచి నైనిటాల్ జిల్లాలోని రామ్‌నగర్‌కు బయలుదేరి ఒక ప్రైవేటు బస్సు కొద్ది సేపటికే ప్రమాదానికి గురయింది. అల్మోరా శివారుల్లోని 200 మీటర్ల లోతుగా ఉన్న లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. తీవ్రంగా గాయపడిన వారిలో ముగ్గుర్ని ఎయిమ్స్ రిషికేశ్‌కు, మరో ముగ్గుర్ని రామ్‌నగర్‌కు తరలించారు. మిగిలిన వారికి భికియాసైన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఎస్‌పి దేవేందర్ పించా మీడియాతో మాట్లాడుతూ రోడ్డుపై ఒక మలుపు వద్ద రహదారికి 200 మీటర్ల దిగువన ఉన్న లోయలో బస్సు పడిపోయిందన్నారు. డ్రైవర్ మలుపు నుంచి బస్సును పక్కకు తిప్పలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. దీనిపై విచారణ కోసం అధికారుల్ని ఆదేశించామన్నారు

ఇథనాల్ ప్లాంట్‌ను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రాజస్థాన్ రైతులు (ఫైల్)

ఇథనాల్ ప్లాంట్ తరలింపు

రైతుల ఆందోళనతో దిగొచ్చిన రాజస్థాన్ ప్రభుత్వం

జైపూర్ : రైతుల ఆందోళనల కారణంగా రాజస్థాన్‌లోని హనుమాన్‌ఘర్ జిల్లాలోని రాథిఖెరా గ్రామంలో నెలకొల్ప తలపెట్టిన ఇథనాల్ ప్లాంట్ ప్రాజెక్టును మధ్యప్రదేశ్‌కు తరలిస్తున్నారు. రూ.450 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్లాంట్ నుండి వచ్చే వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాల వల్ల సాగు భూమి , భూగర్భ జలాలు కలుషితమవుతాయి. తమ పంటలు దెబ్బతింటాయని, తాగునీటి వనరులు సైతం కలుషితమవతాయని తెలిసిన రైతులు ఆందోళన బాటపట్టారు. వారాల తరబడి అన్నదాతల నిరసనలు కొనసాగాయి. కంపెనీకి మద్దతుగా పోలీసులు విరుచుకుపడటంతో నిరసనలు హింసాత్మకంగా మారాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, ఉద్యమం మరింత ఉధృతమైంది. ఈ పరిణామాలతో ప్రాజెక్టు పనులను యాజమాన్యం నిలిపివేసింది. మధ్యప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టును తరలించేందుకు లాంఛనప్రాయ చర్యలు పూర్తయిన తర్వాత హనుమాన్‌ఘర్ జిల్లాలో కంపెనీ తన కార్యకలాపాలకు స్వస్తి పలుకుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. చండీఘడ్‌కు చెందిన ప్రైవేటు కంపెనీ డూనె ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టిన ఈ ప్రాజెక్టుకు 2023లో అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చింది.

దానికి ఈ ఏడాది డిసెంబరులో సమస్యలు మొదలయ్యాయి. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఇక్కడ కార్యకలాపాలు కొనసాగించడం సాధ్యం కాదు. అందువల్ల తరలింపునకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు త్వరితంగా పూర్తిచేస్తామని కంపెనీ ప్రతినిధి ఒకరు చెప్పారు. 40 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టు 1320 కెఎల్‌పిడి ధాన్యం ఆధారిత ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాల్సి వుంది.

త్రిపుర విద్యార్థి హత్యపై ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

- హత్యను ఖండించిన సిపిఎం

న్యూఢిల్లీ : 'నేను చైనీయుడిని కాదు, భారతీయుడిని.' ..ఇవీ వర్ణవివక్ష మూక దాడిలో ఈ నెల 9న డెహ్రాడూన్‌లో చనిపోయిన 24 ఏళ్ల త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా చివరి మాటలు. స్థానికంగా ఏవో ఇంటికి కావాల్సిన వస్తువులు కొనుగోలుచేయడానికి సోదరుడితో కలిసి వెళ్ళిన చక్మా అన్యాయంగా బలయ్యాడు. తనపై వర్ణవివక్ష వ్యాఖ్యలు చేస్తున్న కొంతమందిని వారించడానికి అతను చేసిన ప్రయత్నమే ప్రాణాలను బలిగొంది. రాడ్‌లు, కత్తులతో అత్యంత కిరాతకంగా దాడి చేసి చంపారు. వెన్నెముక, తలకు తీవ్ర గాయాలు కావడం వల్లే చనిపోయారని డాక్టర్లు తేల్చారు. ఇందుకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేశారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

ఈ సంఘటనపై డెహ్రాడూన్ జిల్లా మేజిస్ట్రేట్‌కు, సీనియర్ ఎస్‌పికి జాతీయ మానవ హక్కుల కమిషన్ మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఇప్పటివరకు వచ్చిన ఆరోపణలపై కూలంకషంగా దర్యాప్తు చేపట్టాలని స్థానిక అధికారులను ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆదేశించింది. ఏడు రోజుల్లోగా తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరింది.

సిపిఎం ఖండన

త్రిపుర విద్యార్థి దారుణహత్యను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ అధ్యక్షుడు జితేన్ చౌదరి తీవ్రంగా ఖండించారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇటువంటి విద్వేష దాడులు బాగా పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై త్రిపురలోనే కాదు దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. రాహుల్ గాంధీ సహ పలువురు రాజకీయ నేతలు ఖండించారు.

పొగమంచుతో విమానాలు రద్దు

న్యూఢిల్లీ : దట్టమైన పొగమంచుతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కొనసాగుతుంది. మంగళవారం వందకు పైగా విమానాలను రద్దు చేయగా, 16 విమానాలను దారి మళ్లించినట్లు ఢిల్లీ విమానాశ్రయ అధికారులు మంగళవారం తెలిపారు. మరో 130 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని చెప్పారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజిఐఎ) ప్రతి రోజూ దాదాపు 1300 విమానాలను నిర్వహిస్తుంది. పొగమంచు, తక్కువ విజిబిలిటీ నేపథ్యంలో విమానాశ్రయంలో 16 విమానాలను దారిమళ్లించగా, విమానాశ్రయానికి వచ్చే 60 విమానాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే 58 విమానాలు రద్దు చేయబడ్డాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం విమానాశ్రయంలో 130 విమానాలు ఆలస్యంగా నడిచాయని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24.కామ్ తెలిపింది. విమానాల సగటు ఆలస్య సమయం 28 నిమిషాలు. విమానాల కార్యకలాపాల్లో అంతరాయం నేపథ్యంలో ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని విమానయాన సంస్థలను ఆదేశించినట్లు పౌరవిమానయాన శాఖ మంగళవారం తెలిపింది. విమానాలకు సంబంధించిన సమాచారం, ఒకవేళ విమానాలు ఆలస్యమైతే ప్రయాణికులకు భోజనం, రద్దు చేసినట్లయితే రీబుకింగ్, రీఫండింగ్, సామాను తరలించడం మరియు తక్షణ ఫిర్యాదుల పరిష్కారం వంటివి సకాలంలో అందించాలని పేర్కొంది.

నేడు గిగ్ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

న్యూఢిల్లీ : గిగ్ వర్కర్లు బుధవారం దేశవ్యాప్త సమ్మె చేయనున్నారు. జొమాటో, స్విగ్గీ, బ్లింకిట్, జెప్టో, అమెజాన్, ఫ్లిప్ కార్ట్‌లకు చెందిన గిగ్ వర్కర్లు సమ్మెలోకి వెళు తుండటంతో, న్యూ ఇయర్ వేడుకలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏడాదిలో అత్యంత ఎక్కువ అమ్మకాలు జరిగే ఏడాది చివరి రోజున వర్కర్లు స్ట్రైక్ చేస్తుండటంతో కస్టమర్ల ప్రణాళికలు దెబ్బతినే అవకాశం ఉంది. ఇయర్ ఎండ్ రెవెన్యూ టార్గెట్లను చేరుకోవడానికి డిసెంబర్ 31 డెలివరీలపై ఆధారపడే రిటైలర్లను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ నేటి సమ్మెకు పిలుపునిచ్చాయి.మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో కొన్ని యూనియన్లు కూడా దీనికి మద్దతు ఇచ్చాయి. పని గంటలు పెరుగుతున్నప్పటికీ, ఆదాయం తగ్గుతోందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, ప్రమాద బీమా, గౌరవం, భద్రత లేకపోవడం వంటి ప్రధాన సమస్యలను లేవనెత్తుతున్నారు. దేశ డిజిటల్ మార్కెట్‌కు వెన్నెముకగా నిలిచే డెలివరీ భాగస్వాములకు కంపెనీలు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిగ్ వర్కర్లు సమ్మెలో ఉండటంతో స్విగ్గీ, జొమాటో, ఫ్లిప్‌కార్ట్, బ్లింకిట్ వంటి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫారమ్స్‌పై తీవ్ర ప్రభావం పడుతుంది. ఢిల్లీ, ముంబై, బెంగళూర్, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, పూణే వంటి మెట్రో నగరాలతో పాటు టైర్-2 నగరాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. కొత్త సంవత్సర వేడుకల ముందు డెలివరీ ప్లాట్‌ఫారమ్స్ ప్రమోషనల్ ఆఫర్స్‌ను అమలు చేస్తున్నాయి. కస్టమర్లు తమ ఉత్పత్తుల్ని నిల్వ చేసుకోవాలని సలహా ఇస్తున్నాయి. గతంలో కన్నా డిసెంబర్ 31 రోజున డెలివరీ సమయం మరింత పెరిగే ఛాన్స్ ఉంది. అత్యవసర వస్తువుల కోసం క్విక్ కామర్స్ యాప్‌లపై ఆధారపడకపోవడమే మంచిది.

గాజాపై మళ్లీ దాడులు : ఇజ్రాయిల్ దాష్టీకం

గాజా : ఉత్తర గాజాలోని బెయిట్ లాహియా పట్టణంపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు మంగళవారం తాజాగా వైమానిక దాడులు నిర్వహించాయి. అదే సమయంలో మరోపక్క మఘజి శరణార్థ శిబిరం తూర్పు ప్రాంతాన్ని కూడా ఇజ్రాయిల్ విమానాలు లక్ష్యంగా చేసుకున్నాయి. అక్టోబరు 10న కుదిరిన కాల్పుల విరమణను ఉల్లంఘించి గాజా వ్యాప్తంగా ఇజ్రాయిల్ తాజాగా ఈ దాడులు చేపట్టింది. దక్షిణ గాజాలోని రఫా నగర పశ్చిమ భాగంలో అనేక ప్రాంతాల్లో వైమానిక, శతఘ్ని దాడులు జరిపింది. ఇప్పటికే ఇజ్రాయిల్ పలుసార్లు ఉల్లంఘనలకు పాల్పడిందని గాజా అధికారులు పేర్కొంటున్న తరుణంలో ఈ దాడులు జరిగాయి. ఇప్పటివరకు ఇజ్రాయిల్ బలగాలు 969సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడ్డాయని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం ఆదివారం తెలిపింది. ఈ దాడుల్లో 418మంది మరణించారని, 1100మందికి పైగా గాయపడ్డారని తెలిపింది. ఫ్లోరిడాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు భేటీ అయిన గంటల వ్యవధిలోనే ఈ దాడులు చోటు చేసుకోవడం గమనార్హం.

రూ. 79 వేల కోట్ల మిలిటరీ హార్డ్‌వేర్ కొనుగోళ్లకు ఆమోదం

న్యూఢిల్లీ : రూ. 79 వేల కోట్ల విలువైన మిలటరీ హార్డ్‌వేర్ కొనుగోళ్లకు కేంద్రం ఆమోదం తెలిపింది. సైనిక దళాల కోసం స్వదేశీ, విదేశీ సంస్థల నుంచి ఆయధ వ్యవస్థలతో సహా వివిధ అవసరాల కోసం రూ. 79 కోట్ల కొనుగోళ్లకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డిఎసి) సోమవారం ఆవశ్యకత అంగీకారానికి (ఎఓఎన్)కు ఆమోదం తెలిపింది. ఉదాహరణకు ఆర్మీ ఆర్టిలరీ రెజిమెంట్‌ల కోసం లోయిటర్ మునిషన్ సిస్టమ్, లో లెవల్ లైట్ వెయిట్ రాడార్లు, ఆస్త్రా ఎంకె-2 క్షిపణులు, ఎస్‌పిఐసిఇ-1000 లాంగ్ రేంజ్ గైడెన్స్ కిట్‌లు వంటి వాటికి డిఎసి ఆమోదం తెలిపింది. అలాగే నేవీ కోసం హై ఆల్టిట్యూట్ లాంగ్ రేంజ్ (హెచ్ఎఎల్ఇ) రిమోట్లీ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ (ఆర్‌పిఎఎస్) లీజు కూడా డిఎసి ఆమోదం తెలిపింది. కేంద్ర రక్షణ మంత్రి అధ్యక్షతన ఉండే డిఎసి రక్షణ రంగంలో పెట్టుబడుల వ్యయానికి, కొనుగోళ్లకు ఆమోదం తెలపడంలో కీలక బాధ్యత వహిస్తుంది. కొనుగోళ్ల ప్రక్రియలో మొదటి అడుగు ఈ ఎఓఎన్. రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం వివిధ ఆయుధాల కోసం సైన్యం చేసిన ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. భారత వైమానిక దళం కోసం ఆటోమేటిక్ టేక్ ఆఫ్ ల్యాండింగ్ రికార్డింగ్ సిస్టమ్, ఫుల్ మిషన్ సిమ్యులేటర్ వంటి ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు ఆమోదం లభించింది. అలాగే భారత నేవీ ప్రస్తుతం లీజుపై రెండు సీ గార్డియన్లను నిర్వహిస్తోంది. వీటి లీజు వ్యవధిని పొడిగించడానికి ఎఓఎన్ ఆమోదం తెలిపింది. కాగా, గతేడాది భారత్-అమెరికా మధ్య సైనిక ఆయుధాల కొనుగోళ్ల కోసం రూ 28 కోట్ల ఒప్పందంపై సంతకం చేశాయి.

మానవతా సాయంలో అమెరికా కోతలు

- ఐరాస సంస్థలకు హెచ్చరికలు
- అదే బాటలో పశ్చిమ దేశాలు

వాషింగ్టన్ : విదేశీ సాయానికి కోత పెడుతున్న అమెరికా...ఐక్యరాజ్యసమితి సంస్థలకు తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. 'స్వీకరించండి...తగ్గించుకోండి లేదా చావండి' అంటూ ఆయా సంస్థలకు స్పష్టం చేసింది. ఐరాస మానవతా సాయానికి రెండు బిలియన్ డాలర్ల సాయం అందిస్తానని హామీ ఇచ్చింది. గత సంవత్సరాలలో అమెరికా అందించిన సాయంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. ఈ స్వల్ప మొత్తం ఆపన్నులను భయపెడుతుంది. కార్యక్రమాలు, సేవల్లో కోతకు దారితీస్తుంది.

ఇటీవలి సంవత్సరాలలో ఐరాస మద్దతున్న కార్యక్రమాలకు సంప్రదాయపరమైన అమెరికా మానవతా సాయం ఏటా 17 బిలియన్ డాలర్ల వరకూ ఉంది. ఇందులో 8-10 బిలియన్ డాలర్లు స్వచ్ఛంద విరాళాలే. తన ఐరాస సభ్యత్వానికి సంబంధించిన వార్షిక బకాయిల నిమిత్తం అనేక బిలియన్ డాలర్లు కూడా అమెరికా చెల్లిస్తోంది. ఏదేమైనా పశ్చిమ దేశాల సాయంలో కోత విధిస్తుండడంతో లక్షలాది మంది ఆకలి, వ్యాధులతో బాధ పడే అవకాశం ఉంది. అమెరికా తన మానవతా సాయంలో కోత విధిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ సంస్థల సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంది. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే విదేశీ సాయాన్ని బిలియన్ల కొద్దీ తగ్గించింది. దీంతో ప్రభుత్వ సంస్థలు ఖర్చులు తగ్గించుకోవాల్సి వస్తోంది. ప్రాజెక్టుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. వేలాది ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్నారు.

అమెరికా మాత్రమే కాదు...బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ కూడా విదేశీ సాయాన్ని కుదించుకున్నాయి. ముఖ్యంగా అమెరికా సాయం తగ్గిపోవడంతో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్, ది వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం, శరణార్థుల సంస్థ యూఎన్‌హెచ్‌సీఆర్ వంటి ఐరాస అనుబంధ సంస్థలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి.

కొనసాగుతున్న అమెరికా ఆగడాలు

- కరేబియన్ జలాల్లో మరో నౌకపై దాడి, ఇద్దరు మృతి

వాషింగ్టన్ : వెనెజులా లక్ష్యంగా అమెరికా ఆగడాలు కొనసాగుతున్నాయి. కరేబియన్ జలాల్లో మరో నౌకపై సోమవారం దాడి జరిపింది. డ్రగ్స్ అక్రమ రవాణాను ఎదుర్కొనే సాకుతో అమెరికా జరిపిన దాడిలో ఇద్దరు మరణించారు. వార్ సెక్రటరీ పీట్ హెగ్‌సెత్ ఆదేశానుసారం జాయింట్ టాస్క్ ఫోర్స్ అంతర్జాతీయ జలాల్లో నౌకపై దాడులు చేపట్టినట్లు సదరన్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. దాడికి సంబంధించిన వీడియోను విడుదల చేసింది. ఆగస్టు 14 నుండి అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ దక్షిణ కరేబియన్‌లో నేవీని మోహరించడాన్ని పలు దేశాలు ఖండిస్తున్నాయి. వెనెజులాలో సహజ వనరులను కొల్లగొట్టే యత్నంగా పేర్కొన్నాయి. సెప్టెంబర్ 2 నుండి కరేబియన్, తూర్పు పసిఫిక్‌లో అమెరికా జరిపిన దాడుల్లో 30కి పైగా నౌకలు ధ్వంసం కాగా, సుమారు 107మంది మరణిం చారు. 2014లో హవానాలో జరిగిన కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికన్ అండ్ కరేబియన్ స్టేట్స్ (సిఇఎల్ఎసి) రెండో సమ్మిట్‌లో ప్రకటించినట్లుగా.. లాటిన్ అమెరికా, కరేబియన్‌లను 'పీస్‌జోన్'గా పరిరక్షించాల్సిన అవసరాన్ని పలు దేశాలు, మానవ హక్కుల సంస్థలు స్పష్టం చేశాయి. అమెరికా సైనిక విస్తరణ, శతృత్వం ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టిస్తోందని హెచ్చరించాయి.

ప్రియాంక గాంధీ కుమారుడి నిశ్చితార్థం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత, ఎంపి ప్రియాంక గాంధీ, వ్యాపారవేత్త రాబర్ట్‌వాద్రాల కుమారుడు రేహాన్ వాద్రా నిశ్చితార్థం జరిగింది. తన చిరకాల మిత్రురాలు అవీవా బేగ్‌తో రేహాన్ నిశ్చితార్థం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపాయ.

రేహాన్ వాద్రా, అవీవా బేగ్ ఏడేళ్లుగా స్నేహితులుగా ఉన్నారు. ఇరువురి పెళ్లికి ఇరు కుటుంబాలు ఆమోదం తెలిపాయి. అవీవా బేగ్ కుటుంబం ఢిల్లీలో నివసిస్తోంది. ఈ సమాచారంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది.

ఏమో.. గుర్రం ఎగరావచ్చు!



ఆ రోజు మాస్టారు తరగతి గదిలోకి రాగానే పిల్లలు కథ చెప్పమని అడిగారు. మాస్టారు కథ ప్రారంభిస్తూ 'ఇది ఒక ప్రాచీన కాలంలో జరిగిన సంఘటన. ఇది విన్న తర్వాత అందులో నీతి మీరు చెప్పాలి' అన్నారు.

'ఒక రాజు గారికి మంత్రిపై విపరీతమైన కోపం వచ్చింది. ఉరిశిక్ష వేసి చివరి కోరిక ఏమిటని మంత్రిని అడిగారు. నాకు ఆరు నెలల సమయం ఇస్తే మీ గుర్రానికి రెక్కలు వచ్చేలా చేస్తాను' అన్నాడు మంత్రి. రాజు గారు అనుమతి ఇచ్చారు. ఇంటికి వచ్చి మంత్రి తన భార్యకు విషయం చెప్పాడు. 'ఆరు నెలల సమయం కాకుండా రెండేళ్లు అడగాల్సింది' అని భార్య బాధ పడింది.

'ఈ ఆరు నెలల్లో గుర్రం చచ్చి పోవచ్చు. రాజు గారు యుద్ధంలో ఓడి రాజ్యం పోగొట్టుకోవచ్చు. అకస్మాత్తుగా జబ్బు చేసి మరణించవచ్చు. ఇంకా ఏమో... గుర్రం ఎగరా వచ్చు' అన్నాడు మంత్రి. భార్యకు అర్థమై సంతోషంగా నవ్వింది.

'పిల్లలూ ఇప్పుడు చెప్పండి. ఇందులో మీరు గ్రహించింది ఏంటి' అని మాస్టారు అడిగారు. పిల్లలు రకరకాలుగా చెప్పారు. అన్ని విని మాస్టారు ఇలా చెప్పారు.

'ఎంత కష్టమైనా ఎన్ని సమస్యలు వచ్చినా బెదరకుండా ధైర్యంగా ఉండాలి. సమస్య వచ్చిందని చావును కోరడం కంటే పట్టుదలతో, సమయస్ఫూర్తితో ఉంటే పరిష్కారం కన్పించవచ్చని మంత్రి మాటల్లో తెలుస్తుంది' అని మాస్టారు పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెంచే ప్రయత్నం చేశారు.

– శివలెంక ప్రసాదరావు,
సాలూరు, 91829 41028.

మొక్కలు పెంచుదాం

మొక్కలు పెంచిన తప్పును చిక్కులు
మొక్కను తుంచితే వచ్చును పెక్కులు

మొక్కల వలనే ఎంతో లాభం
మొక్కలే మనకు ప్రాణాధారం
మొక్కలు గాలిని తిండిని ఇచ్చును
మొక్కలు నీటిని మందుల నిచ్చును.

మొక్కలు పిచ్చివి కావమ్మా
పిచ్చి మొక్కలే లేవమ్మా
మొక్కలే మనకు స్నేహితులు
స్నేహం చేసిన ఇచ్చును లాభాలు

మొక్కలు ఇంటికి కలపను ఇచ్చును
మొక్కలు ఒంటికి దుస్తుల నిచ్చును

మొక్కలందరికి నీడను ఇచ్చును
కర్రగ ముదిమిని ఊతై నిలుచును

మొక్కని పచ్చగ ఉంచండి
నెలకొక మొక్కను నాటండి
నీళ్లను పోసి కాయండి
మొక్కల దీవెనలందండి

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

నేను గీసిన బొమ్మ

కె.ప్రణవ్,
6వ తరగతి,
అరవింద హైస్కూల్ సిబీఎస్ఈ,
కుంచనపల్లి, తాడేపల్లి మండలం
గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మహిళల అద్భుత విజయాలు..

అమ్మాయి కట్టుబొట్టు చుట్టూ నానా రాద్ధాంతం చేస్తున్న వారు అమ్మాయి సాధించిన, సాధిస్తున్న విజయాల గురించి ఒక్కసారైనా ఆరా తీయండి. ఎందుకంటే.. ఎవరు పట్టించుకున్నా, పట్టించుకోకపోయినా, అవమానించినా, ఆంక్షలు విధించినా ఆత్మవిశ్వాసంతో పైపైకి ఎగబాకుతోంది నేటి మహిళ. ఈ ఏడాది అలాంటి ఎందరో మహిళామణులు వివిధ రంగాల్లో అసమానమైన విజయాలు సాధించారు. అంతరిక్షం, ప్రయోగశాల, క్రీడామైదానం ఏ చోటైనా ఎంత క్లిష్టపరిస్థితులు ఎదురైనా పోరాడి నిలిచారు. తమకంటూ ప్రత్యేకస్థానం సంపాదించారు.

అంతరిక్షం మనిషి ముందున్న అతి పెద్ద సవాలు. అక్కడికి వెళ్లడం, పరిశోధించడం, తిరిగి భూమికి చేరడం అన్ని ప్రమాదాలే. ప్రాణాలు పణంగా పెట్టాలి. అలాంటి ప్రపంచంలో ఎందరో మహిళలు విజయపథాన రాణిస్తున్నారు. భారత మూలాలు ఉన్న సునీత విలియమ్స్ వారిలో ఒకరు. అయితే అమ్మాయిలు అంతరిక్షం వైపు చూసేంత పెద్ద కలలు కనేలా చేసింది మాత్రం సునీత ఒక్కరే.

హ్యాట్సాప్ సునీత..

నేవీ పైలట్‌గా కెరియర్ ప్రారంభించిన సునీత పురుషాధిక్య వ్యవస్థతో పోటీపడి నిలిచారు. అవరోధాలను అధిగమించేందుకు ఎంతో శారీరక శ్రమ పడ్డారు. కఠోర శిక్షణ తీసుకున్నారు. 2024–25లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) తలపెట్టిన మిషన్‌లో భాగస్వామ్యమైన సునీత తన ప్రయాణంలో మరో మెట్టు సాధించారు. సాంకేతిక లోపాలు, అనిశ్చిత పరిస్థితులతో తను వెళ్లిన అంతరిక్ష నౌక భూమికి చేరడం ఆలస్యమై నెలల తరబడి అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అయినా ఆమె భయపడలేదు. తన ఆత్మవిశ్వాసం చెక్కుచెదరలేదు. ఈ సమయంలో అంతరిక్షం నుండి తను మాట్లాడిన ప్రతి వీడియో ఎంతో స్ఫూర్తిదాయకం. 60 ఏళ్ల వయసులో తను చూపిన ధీరత్వం నేటి మహిళకి గొప్ప ఆదర్శం. 286 రోజుల ప్రయాణం తరువాత మార్చి 2025లో సునీత సురక్షితంగా భూమికి చేరుకున్నారు. ఆ బసతో కలిపి అంతరిక్షంలో ఆమె గడిపిన మొత్తం రోజులు 608కి చేరాయి. ఈ రికార్డు సాధించిన ఏకైక మహిళ ఆమె.

వైకల్యం అడ్డుకాదని..

కొంతమందికి జీవితం పుట్టుకతోనే పోరాటం. శారీరక, మానసిక వైకల్యంతో ఎన్నో పరిమితుల మధ్య వారు జీవించాలి. అయితే ఆ వైకల్యం చిన్నబోయేంతలా అనితరసాధ్యాలు సాధిస్తున్నారు ఎంతోమంది మహిళలు. పారా క్రీడాకారులుగా అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభని చూపుతున్నారు. అలాంటి వారిలో ఒకరు శీతల్ దేవి. పుట్టుకతోనే తనకి రెండు చేతులు లేవు. అయితేనేం కాళ్లనే చేతులుగా చేసుకుంది. చెట్లు ఎక్కింది. కొండలు, గుట్టలు ఎగబాకింది. తన చుట్టూ పెనవేసుకున్న పరిమితులని సవాళ్లుగా చేసుకుని ఆర్చరీలో శిక్షణ తీసుకుంది. అకుంఠిత దీక్షతో తను చేసిన సాధన నేడు అంతర్జాతీయ వేదికలపై పతకాలు తెచ్చిపెడుతోంది. 2025లో ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం సాధించిన ఏకైక మహిళగా శీతల్ నిలిచింది. వేదికలపై పతకాలు అందుకుంటున్నప్పుడు తన కళ్లల్లో కనిపించే సంతోషంలో ఎంతోమంది వైకల్య బాధిత మహిళల కలలు దాగున్నాయి.

క్రికెట్ రంగంలో ...

ఈ ఏడాది క్రికెట్ రంగంలో మహిళలు సాధించిన విజయాలకి ప్రపంచం వేనోళ్ల కీర్తించింది. 2025 ఉమెన్ క్రికెట్‌కి గొప్ప మైలురాయిగా నిలిచింది. ఎన్నో ఏళ్ల కల ఈ ఏడాది తీరింది. తుది పోరులో మహిళా క్రికెటర్లు చూపిన ఆట తీరు దశాబ్దాల తరబడి వారు కలలుగన్న లక్ష్యాన్ని ప్రతిబింబించింది. ఒకరికి ఒకరు నువ్వానేనా అన్నట్లు పోరాడారు. స్మృతిమంథాన, హర్మన్, దీప్తి, షఫాలి, రిచా, జెమీమా, శ్రీచరణి తదితరులకి ప్రపంచ క్రీడాభిమానులు జైజైధ్వానాలు పలికారు.

చరిత్ర లిఖించారు..

2025 నవంబరు నెలలో అంధ: మహిళా క్రికెటర్లు దేశచరిత్రలో లిఖించేంత ఘన విజయంతో దూసుకుపోయారు. వారికి బ్యాటు, బంతి కనపడదు. మైదానం ఎలా వుందో తెలియదు. అయినా లక్ష్యం సాధించారు. మారుమూల పల్లెలు, పేదింటి కుటుంబాల నుండి వచ్చిన ఈ మహిళలు సాధించిన ఈ విజయం ఎందరో అంధ: బాలికలకి కొండంత ఆశగా కనిపించింది. ప్రోత్సాహం ఇస్తే, సంకల్పం గట్టిగా ఉంటే, వైకల్యం, పేదరికం విజయానికి అడ్డుకాదని ఈ బృందం నిరూపించారు.

టెక్నాలజీతో సేవ

'టెక్నాలజీ లాభాల కోసమే కాదు, సేవారంగంలో కూడా ఉపయోగించవచ్చు' అని నిరూపించారు సామాజికవేత్త అమృత కృష్ణమూర్తి. బెంగళూరుకి చెందిన ఈ మహిళ ఆటిజం బాధిత వ్యక్తులకి అర్థమయ్యే రీతిలో టెక్నాలజీ ఆధారిత పరిష్కారాన్ని ఆవిష్కరించారు. ఈ ప్రయోగం లక్షలాది కుటుంబాలకి గొప్ప ఆశగా మారింది. ఈ ప్రయోగంలో సామాజిక సమస్యలపై పనిచేస్తున్న అమృత చుట్టూ ఎన్నో సవాళ్లు. మరెంతో నిర్లక్ష్యం. నిధుల లేమి. ప్రశ్నించే చూపులు. 'ఇది సాధ్యం కాదు' అన్న వెక్కిరింపు మాటలు.. అయినా ఆమె వెనుకడుగు వేయలేదు. తను దగ్గరుండి చూసిన సమస్యకి 'పరిష్కారం కనుగొనాల్సిందే' అన్నట్లు ప్రతినబూనారు. బాధని బలంగా మార్చుకుంటే ఎంత శక్తిమంతంగా ఉంటుందో నిరూపించారు. 2025 డిసెంబరు మొదటి వారంలో ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా నిర్వహించిన ప్రపంచ స్టార్టప్ పోటీల్లో అమృత ఆవిష్కరణకి బహుమతి లభించింది. ఎన్నో వడపోతల తరువాత, ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన పోటీదారుల మధ్య నిలిచి నెగ్గింది అమృత.

పరుగుపందెంలో..

విశాఖపట్నానికి చెందిన పరుగుల రాణి ఎర్రాజీ జ్యోతి ఈ ఏడాదిని విజయంతో ముగించింది. 100 మీటర్ల హర్డిల్స్‌లో ఇప్పటివరకు భారత్‌కి దక్కని బంగారు పతకాన్ని తన ఖాతాలో వేసుకున్న జ్యోతి ఇటీవల గుమిలో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని స్వర్ణం దక్కించుకుంది. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించడం జ్యోతికి కొత్త కాదు. 2015 నుండి పరుగు పోటీల్లో పాల్గొంటున్న జ్యోతి వాళ్ల నాన్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు. తల్లి ఇంటిపని కార్మికురాలు. పేదరికం తోడుగా జ్యోతి పరుగుపెట్టింది. ఆ పరుగు ఈ పదేళ్లల్లో ఎన్నో మైలురాళ్లని అధిగమించింది. దేశం గర్వించేంత స్థాయికి ఎదిగింది.

సునీత, శీతల్, హర్మన్, దీపిక, అమృత, జ్యోతి లాంటి ఎందరో సాధించిన, సాధిస్తున్న విజయాలు ఉన్నత విద్యలో, ఉన్నత కొలువుల్లో, గొప్ప గొప్ప లక్ష్యాలతో దూసుకుపోతున్న కోట్లాది మంది మహిళలకి గొప్ప స్ఫూర్తి. ఈ ఏడాది ఇచ్చిన ఈ స్ఫూర్తితో మరెంతోమంది మహిళామణులు భవిష్యత్తు లక్ష్యాల వైపు దూసుకుపోవాలని ఆశిస్తూ.. ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుదాం.

ఎం.విజయలక్ష్మి
విశాఖపట్నం.

మా చిరునామా రంగవల్లి

మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com,
వాట్సాప్ : 83329 25496

సంక్రాంతికి 'ఆర్‌యూ రెడీ' సాంగ్ విడుదల

అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేష్ నటించిన సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నుంచి ప్రచారంలో భాగంగా 'ఆర్ యూ రెడీ' అనే మాస్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్ది సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ..' అంటూ సాగే హుషారైన లిరిక్స్‌ను కాసర్ల శ్యామ్ రాశారు. ఈ పాటలో చిరంజీవి–వెంకటేష్ మంచి స్టెప్పులు వేశారు.

ఎఫ్‌డిసి జిఎంగా శ్రీనివాస నాయక్ బాధ్యతల స్వీకారం

రాష్ట్ర చలనచిత్ర టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎఫ్‌టివిటిడిసి) జనరల్ మేనేజర్‌గా ఎం.శ్రీనివాస నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు జనరల్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో శ్రీనివాస నాయక్ విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని ఎన్‌టిఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని ఎఫ్‌డిసి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన నాయక్ అంచెలంచెలుగా ఎదిగి జనరల్ మేనేజర్ స్థాయికి చేరుకున్నారు. జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి, ఎఫ్‌డీసీ ఎండీల సలహాలు సూచనలు మేరకు విధులు నిర్వర్తించి సంస్థ అభివృద్ధితో పాటు కళాకారుల సంక్షేమానికి అవసరమైన సేవలందిస్తానని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస నాయక్‌కు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎఫ్‌డిసి ఎండి కెఎస్ విశ్వనాథన్‌తో పాటు ఫిల్మ్, టెలివిజన్, నాటకరంగ ప్రముఖులు నాయుడు గోపి, రాందాసు నాయుడు, బాలు, సింగర కొండయ్య చౌదరితో పాటు మేనేజర్ చల్లా శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.





సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కథా నాయకుడు సిద్ధు జొన్నలగడ్డ ఆరో చిత్రం నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. కొత్త సినిమా సందర్భంగా రూపొందించిన పోస్టర్‌ను సిద్ధూ సోషల్‌మీడియాలో షేర్‌చేశారు. సిద్ధూ జొన్నలగడ్డ, సితార ఎంటర్‌టైన్ మెంట్స్ కలయికలో వస్తున్న మూడో చిత్రమిది. గతంలో వీరి కలయికలో వచ్చిన డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలు భారీ విజయం సాధించాయి. ఇప్పుడు వారు హ్యాట్రిక్ కోసం సన్నద్ధమవుతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్వరూప్ ఆర్ఎస్‌జే ఈ సినిమా కథ, కథనం, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను వెల్లడిస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది.

'సరస్వతి' పూర్తిచేశారు

వరలక్ష్మీ శరత్ కుమార్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'సరస్వతి' సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రకాశ్ రాజ్, రాధిక ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెప్టెంబర్ 'దోస డైరీస్' పేరుతో ఈ సినిమాని ప్రకటించారు. సింగిల్ షెడ్యూల్‌లో 30 రోజుల్లో చిత్రీకరణ పూర్తిచేశారు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఎ.ఎం. వీడ్విన్ సకే సినిమాటోగ్రఫీ సమకూర్చారు. ఈ సినిమాను చెల్లెలు పూజా శరత్ కుమార్‌తో కలిసి వరలక్ష్మీ శరత్ కుమార్ నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియనున్నాయి.

'మన శంకర వరప్రసాద్ గారు'ను ఆదరించండి : అనిల్ రావిపూడి

'సినీ కెరీర్‌లో నా కంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి నిరంతరం ఆదరిస్తున్న ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఇప్పటివరకూ నేను తీసిన సినిమాలన్నింటినీ బ్లాక్‌బస్టర్ హిట్ మూవీలుగా నిలిపారు. ఈ సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి–విక్టరీ వెంకటేష్ కాంబోలో మల్టీస్టారర్‌గా వస్తున్న సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. వచ్చే ఏడాది తొలి పండుగైన సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేస్తున్నాం. గతేడాది సంక్రాంతికి వచ్చిన మా సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాను బాగా ఆదరించారు. చిరంజీవి సినిమాను కూడా ఆదరించాలని కోరుతున్నా' అని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. చిరంజీవి, నయనతార జోడీగానూ, వెంకటేష్ ప్రత్యేక పాత్రలో నటించిన ఈ సినిమా జనవరి 12న సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారంనాడు ఉదయం దర్శకుడు అనిల్ రావిపూడి విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

గెలుపుతో ముగించారు

హర్మన్ కెప్టెన్సీ ఇన్నింగ్స్
శ్రీలంక మహిళలపై చివరి టి20లోనూ టీమిండియా విజయం

తిరువనంతపురం: నామమాత్రపు చివరి, ఐదు టి20లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(68) అర్ధసెంచరీతో రాణించగా.. చివర్లో అమన్‌జ్యోత్, అరుంధతి రెడ్డి మెరుపు ఇన్నింగ్స్‌తో భారతజట్టు 175పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఛేదనలో శ్రీలంక జట్టు చివరి వరకు పోరాడి నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 160పరుగులే చేసింది. దీంతో 15 పరుగుల తేడాతో నెగ్గిన హర్మన్‌ప్రీత్ సేన టి20 సిరీస్‌ను 5–0తో క్లీన్‌స్వీప్ చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు విఫలమైనా.. కెప్టెన్ హర్మన్ మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ స్కోర్ అందించింది. పవర్ ప్లేలోనే రెండు వికెట్లు పడిన దశలో క్రీజులోకి వచ్చిన హర్మన్‌ప్రీత్ భారీ షాట్లతో విరుచుకుపడింది. హర్లీన్ డియోల్, దీప్తి శర్మలు విఫలమైనా.. అమన్‌జోత్ కౌర్(21)తో కలిసి స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించింది. ఆరో వికెట్‌కు 61 పరుగులు జోడించింది. ఆఖరి ఓవర్లో అమన్‌జ్యోత్ కౌర్(21), అరుంధతి రెడ్డి(27) మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో రాణించడంతో భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 7వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్‌కు విశ్రాంతినిచ్చిన టీమిండియా.. పవర్ ప్లేలోనే ఓపెనర్లను కోల్పోయింది. ఈ టోర్నీలో హ్యాట్రిక్ అర్ధ శతకాలతో మెరిసిన షఫాలీ వర్మ(5) భారీ షాట్‌కు యత్నించి ఔటయ్యింది. అరంగేట్రం బ్యాటర్ కమలిని(12) తొలుత ఆత్మ విశ్వాసంతోనే కనిపించినా.. ఎల్బీగా వికెట్ పెవీలియన్‌కు చేరింది. దీంతో భారతజట్టు 27 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, హర్లీన్ డియోల్(13)తో ఇన్నింగ్స్ నిర్మించాలనుకుంది. కానీ, రష్మిక ఓవర్లో డియోల్ బౌల్డ్ కావడంతో 41 పరుగులవద్ద భారత్ మూడో వికెట్ కోల్పోయింది. అమన్‌జోత్ కౌర్(21), కెప్టెన్ కలిసి ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పరు. అయితే.. రెండో సిక్సర్‌కు యత్నించి అమన్‌జోత్ బౌండరీ వద్ద చిక్కింది. సెంచరీ కొట్టేలా కనిపించిన హర్మన్‌ప్రీత్ అనూహ్యంగా దిల్హరి ఓవర్లో క్లీన్ బౌల్డయ్యింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన అరుంధతి రెడ్డి(27 నాటౌట్) చివరి ఓవర్లో 4, 4, 6, 4 తో విరుచుకుపడింది. దాంతో. టీమిండియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో కవిశా దిల్హారి, ఆటపట్టు, రష్మికలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో శ్రీలంక జట్టు ఓపెనర్ పెరీరా(65), ఇమేషా దులాని(50 అర్ధసెంచరీలతో రాణించినా.. చివర్లో భారత బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేసి టీమిండియాను గెలిపించారు. దీప్తి శర్మ, అరుంధతి, స్నేహ్ రాణా, శ్రీచరణి, వైష్ణవి శర్మ, అమన్‌జ్యోత్ కౌర్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

ఇండియా మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (సి)దులానీ (బి)మధుశాని 5, కమిలిని (ఎల్‌బి)కవిషా దిల్హారి 12, హర్లిన్ డియోల్ (బి)రష్మిక సెవాండి 13, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి)కవిషా దిల్హారి 68, రిచా ఘోష్ (సి)కౌశాని (బి)ఆటపట్టు 5, దీప్తి శర్మ (సి)మధుషాని (బి)ఆటపట్టు 7, అమన్‌జ్యోత్ కౌర్ (సి)దిల్హారి (బి)రష్మిక సెవాండి 21, అరుంధతి రెడ్డి (నాటౌట్) 27, స్నేహ్ రాణా (నాటౌట్) 8, అదనం 9. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 175పరుగులు. **వికెట్ల పతనం:** 1/5, 2/27, 3/41, 4/64, 5/77, 6/138, 7/142 **బౌలింగ్:** మల్కీ మదర 4–0–37–0, మధుషాని 3–0–25–1, కవిశా దిల్హారీ 2–0–11–2, రణవీరా 4–0–39–0, రష్మిక సెవాండి 4–0–42–2, ఆటపట్టు 3–0–21–2.

శ్రీలంక మహిళల ఇన్నింగ్స్: పెరీరా (బి)శ్రీచరణి 65, ఆటపట్టు (సి)దీప్తి శర్మ (బి)అరుంధతి రెడ్డి 2, ఇమేషా దులాని (సి)షెఫాలీ వర్మ (బి)అమన్‌జ్యోత్ కౌర్ 50, నీలాక్షిక శిల్వ (ఎల్‌బి)దీప్తి శర్మ 3, కవిషా దిల్హారి (బి)వైష్ణవి శర్మ 5, హర్షిత (సి)హర్లిన్ (బి)స్నేహ్ రాణా 8, కౌషాని (రనౌట్) హర్మన్ ప్రీత్/స్నేహ్ రాణా 1, రష్మిక (నాటౌట్) 14, మలిక మదరా (నాటౌట్) 5, అదనం 7. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 160 పరుగులు. **వికెట్ల పతనం:** 1/7, 2/86, 3/100, 4/107, 5/132, 6/140, 7/140 **బౌలింగ్:** దీప్తి శర్మ 4–0–28–1, అరుంధతి రెడ్డి 2–0–16–1, స్నేహ్ రాణా 4–0–31–1, వైష్ణవి శర్మ 4–0–33–1, శ్రీచరణి 4–0–31–1, అమన్‌జ్యోత్ కౌర్ 2–0–17–1.

అర్జున్ చేతిలో ఓటమితో మళ్లీ అతిగా ప్రవర్తించిన కార్ల్‌సన్

ప్రపంచ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్

దోహా: నార్వేకు చెందిన ప్రపంచ నంబర్‌వన్, ఐదుసార్లు ప్రపంచ చెస్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్ మరోసారి సహనాన్ని కోల్పోయాడు. వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగైసి చేతిలో ఓటమిని జీర్ణించుకోలేక, అన్ ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాడు. అర్జున్ చేతిలో ఓడిన మ్యాగ్నస్ కోపంతో క్వీన్ పావును పడేశాడు. గ్రాండ్‌మాస్టర్ అర్జున్ తన టెక్నిక్‌తో చాంపియన్ ప్లేయర్ కార్ల్‌సన్‌కు షాక్ ఇవ్వడంతో అతను టెంపర్ కోల్పోయాడు. కార్ల్‌సన్ ఇలా అతిగా ప్రవర్తించడం ఇది కొత్తేమీ కాదు. ఈ ఏడాది జూన్‌లో నార్వేలో జరిగిన ఓ టోర్నీలో కూడా భారత యువ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ చేతిలో ఓటమి తర్వాత ఇలానే టేబుల్‌ను బలంగా కొట్టాడు. ప్రస్తుత టోర్నీలోనే రష్యా గ్రాండ్‌మాస్టర్ ఆర్టెమియేవ్ చేతిలో ఓటమి తర్వాత కూడా కోపంతో ఊగిపోయి, కెమెరాను తోసేశాడు. కార్ల్‌సన్ తరుచూ ఇలా ప్రవర్తించడం? ప్రస్తుతం చెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కార్ల్‌సన్‌పై చర్యలు తీసుకోవాలని అభిమానులు ప్రపంచ చెస్ ఫెడరేషన్‌ను డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, కార్ల్‌సన్‌పై విజయంతో వరల్డ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఎరిగైసి పాయింట్ల సంఖ్య 7.5కు చేరింది. తద్వారా ఎరిగైసి ఉజ్బెకిస్తాన్‌కి చెందిన నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌తో కలిసి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ టోర్నీలో అర్జున్ 8విజయాలు, రెండు మ్యాచ్‌లు డ్రా అవ్వగా, ఒక దాంట్లో ఓడిపోయాడు. 9వ రౌండ్‌లో కార్లసన్‌ను ఓడించడంతో అతను కీలక పొజిషన్‌లోకి వచ్చేశాడు. బ్లాక్ పీస్‌లతో అతను మ్యాగ్నస్‌ను ఓడించాడు. ఈ ఏడాది కార్ల్‌సన్‌ను రెండోసారి ఓడించాడు అర్జున్. నార్వే చెస్ టోర్నీలోని క్లాసికల్ ఫార్మాట్‌లో కార్ల్‌సన్‌ను ఓడించాడు.

వేలానికి బ్రాడ్‌మన్ బ్యాగీగ్రీన్ క్యాప్



సిడ్నీ: ఆస్ట్రేలియా దిగ్గజ మాజీ క్రికెటర్, సర్ డోనాల్డ్ బ్రాడ్‌మన్ ధరించిన అరుదైన బ్యాగీ గ్రీన్ క్యాప్‌ను వేలం వేయనున్నారు. 1947–48లో భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్ సందర్భంగా బ్రాడ్‌మన్ ఆ క్యాప్‌ను ధరించారు. భారతీయ ఆల్‌రౌండర్ శ్రీరంగ వాసుదేవ్ సోహానికి ఆ క్యాప్‌ను బ్రాడ్‌మాన్ గిఫ్ట్‌గా ఇచ్చారు. 1947లో భారతజట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. ఆ సందర్భంగా భారత ప్లేయర్‌కు బ్రాడ్‌మన్ ఆ క్యాప్ బహూకరించారు. బ్రాడ్‌మన్ టోపీలను చాలా వరకు క్యాప్‌లు మ్యూజియంల్లో, ప్రైవేటు కలెక్షన్ సెంటర్లలో పెట్టారు. కానీ శ్రీరంగ వాసుదేవ్‌కు గిఫ్ట్ ఇచ్చిన ఈ క్యాప్‌ను మాత్రం ఇప్పటి వరకు పబ్లిక్‌లో ప్రదర్శించలేదు. బ్రాడ్‌మన్‌కు చెందిన అతి ముఖ్యమైన వస్తువుల్లో ఇదొకటి అని 'లాయిడ్స్ ఆక్షన్ హౌజ్' పేర్కొంది. జనవరి 26న వేలం ప్రక్రియ ముగియనుంది.

నేవీ ఆయుధ డిపో వద్దంటూ రైతుల ధర్నా

ప్రజాశక్తి - కొయ్యలగూడెం (ఏలూరు జిల్లా)

నేవీ ఆయుధ కర్మాగార డిపో ఏర్పాటుకు వ్యతిరేకంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు మంగళవారం ధర్నా నిర్వహించారు. జోడిగూడెం పంచాయతీ పరిధిలో బయ్యనగూడెంలో నేవీ డిపో నిర్మాణానికి వ్యతిరేకంగా వారు నినదించారు. ఒకప్పుడు బీడు భూములుగా ఉన్న తమ పొలాలు పోలవరం కుడికాల్వ వల్ల రెండు పంటలు పండుతున్నాయని, డిపో ఏర్పాటు వల్ల ఆ భూములు కోల్పోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సేకరిస్తున్న 12 వందల ఎకరాల భూముల్లో నాలుగొందల ఎకరాలు సన్న, చిన్నకారు రైతులకు చెందినవేనన్నారు. కూరగాయల పంటలు పండిస్తూ బతుకుతున్న తాము భూములు కోల్పోతే కుటుంబాలతో సహా రోడ్డున పడతామని వాపోయారు. రైతులతో చర్చించకుండా, కనీసం గ్రామసభ నిర్వహించకుండా భూసేకరణ చేస్తున్నట్లు ప్రచారం దారుణమన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

మా పంటలను రక్షించండి

- ఇరిగేషన్ అధికారుల వద్ద విస్సాకోడేరు లంకటొడ్డి ప్రాంత రైతులు ఆవేదన

ప్రజాశక్తి - పాలకోడేరు (పశ్చిమ గోదావరి)

ఆక్వా చెరువుల వల్ల వరి పంట కలుషితమవుతుంది. చెరువులకు కనీసం మురుగుబోదె లేకపోవడంతో వరి చేల్లోకి నీరొచ్చి పంట సారం కోల్పోతుంది. దీనివల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని, తమ పొలాలను రక్షించండి మహాప్రభో అంటూ ఇరిగేషన్ అధికారుల వద్ద విస్సాకోడేరు లంకటొడ్డి ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లంకటొడ్డి ప్రాంతంలో 180 ఎకరాల వరి ఆయకట్టు ఉంది. దీనిపైనే ఎంతోమంది రైతులు, కౌలురైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీలు ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఈ ఆయకట్టుకు చేర్చి సుమారు వందెకరాలు ఆక్వా సాగు జరుగుతోంది. అయితే వాస్తవానికి రొయ్యలు సాగు చేసేందుకు అనుమతులు లేకపోయినప్పటికీ ఎక్కువశాతం రైతులు రొయ్యల పెంపకం చేస్తున్నారు. దీనికితోడు ఈ చెరువులకు కనీసం మురుగుబోదె లేకపోవడంతో చెరువుల్లోని కలుషిత నీరు గొరగనమూడి పంట కాల్వలోకి వదిలేయడంతో ఆ నీరంతా వరి చేల్లోకి చేరి పంట సర్వ నాశనమవుతోంది. ఈ నేపథ్యంలో తమ వరి పంటలను రక్షించాలని కోరుతూ ఇటీవల కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి పిజిఆర్ఎస్‌లో రైతులు ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ దుర్గాప్రసాద్ లంకటొడ్డి ప్రాంతంలో పర్యటించారు. ఇటు వరి పొలాలను, అటు ఆక్వా చెరువులను పరిశీలించారు. రైతుల వద్ద నుంచి పలు వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా వరి రైతులు అనేక సమస్యలను ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తమ వరి పొలాలను రక్షించి తమకు న్యాయం చేయాలని కోరారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం ఉండట్లేదన్నారు. తమ న్యాయమైన సమస్య పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని తెలిపారు. దీనిపై స్పందించిన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అధికారికంగా రొయ్యల చెరువులకు అనుమతి లేదని, కేవలం చేపల చెరువులకు మాత్రమే అనుమతి ఉందని, దీనిపై సమగ్ర నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/901/2024 10.11.2025

Canara Bank (e-Syndicate Bank), Buckinghampet Branch, Vijayawada, Krishna District
Versus
Sri Matha Prints & another

To
(CD-1) **Sri Matha Prints, Rep. by its Prop. Smt. Nandepu Subhashini, W/o Sri. Nandepu Benjimen,** D No.26-22-24/1, Gandhinagar, Vijayawada, Krishna District.
(CD-2) **Sri. Nandepu Benjimen, S/o N. Devid,** D No.42-68-25, Block No.17, Luna Centre, Ajith Singh Nagar, VIjayawada, Krishna District-520015.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/187/2023** an amount of **Rs.24,45,297.63 ps (Rupees Twenty Four Lakhs Forty Five Thousand Two Hundred Ninety Seven and Sixty Three Paise Only)** along with pendentellite and future interest @10.20 p.a compounded with monthly rests from the date of application i.e. **21.01.2023** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below :

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 10th November 2025)

**(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam**

PUB/1674

ప్రెస్ నోటిఫికేషన్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
రైల్వే భద్రతా కమిషన్

విజయవాడ (BZA) డివిజన్‌లోని VSKP BZA విభాగంలోని ఎలమంచిలి (YLM) స్టేషన్‌లోని టిఆర్. నం. 18189 (TATA-ERS) యుపి ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై 29.12.2025న చట్టబద్ధమైన విచారణ జరుగుతుంది,

సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ నుండి సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ శ్రీమతి మాధవి, పైన పేర్కొన్న సంఘటనపై 31.12.2025 మరియు 01.01.2026 తేదీలలో "ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (ETTC), విజయవాడ"లో చట్టబద్ధమైన విచారణను నిర్వహిస్తారు.

పైన పేర్కొన్న ప్రమాదం మరియు దానికి సంబంధించిన విషయాలకు సంబంధించి జ్ఞానం ఉన్న ప్రజా సభ్యులు మరియు ఆధారాలు అందించాలనుకునే వారు విచారణ తేదీన పైన పేర్కొన్న స్థలంలో అలా చేయవచ్చు లేదా ఈ క్రింది అధికారిక చిరునామాకు రాయవచ్చు.

రైల్వే సేఫ్టీ కమిషనర్, దక్షిణ మధ్య సర్కిల్, రైల్వే నిర్మాణ్ భవన్, సరోజిని దేవి రోడ్డు, సికింద్రాబాద్ 500025 లేదా ఆమెను 040-27820104 ఫోన్ నంబర్‌లో సంప్రదించండి.

జారీ చేసినది
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
దక్షిణ మధ్య రైల్వే

A2130

అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు

- 32 ద్విచక్ర వాహనాలు స్వాధీనం : డిఎస్‌పి రవిబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేయడంతోపాటు రూ.22.80 లక్షల విలువజేసే 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి రవిబాబు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐలు హరినాథ్, నీలకంఠేశ్వరతో కలిసి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కుందుర్పి మండలం బోదపల్లికి చెందిన బోయ పాతన్న (ఎనుములదొడ్డి గ్రామ పంచాయతీ), అనంతపురం మండలం పాపంపేటకు చెందిన బోయ చిన్నబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటకలోని పావగడ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు దొంగలించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిందితులను కుందుర్పి రోడ్డులోని బ్రహ్మయ్యస్వామి ఆలయం వద్ద అరెస్టు చేసి 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఎవరెస్ట్ బేస్ క్యాంపునకు రొంపిచర్ల విద్యార్థి

ప్రజాశక్తి - రొంపిచర్ల:

రాష్ట్రస్థాయిలో జరగనున్న ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు రొంపిచర్ల ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థి విక్రాంత్ ఎంపికైనట్లు ఎంఇఒ డి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం తిరుపతిలో జరిగిన జోనల్ లెవెల్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక అయ్యారని తెలిపారు. రొంపిచర్ల బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విక్రాంత్ ఎంపికకు కృషిచేసిన భవిత పాఠశాల ఉపాధ్యాయులు అమ్ములు, మానసను అభినందించారు. త్వరలో విజయవాడలో జరిగే ఎవరెస్ట్ బేస్ క్యాంపులో పాల్గొంటారని ఎంఇఒ తెలిపారు.

నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి

శెట్టూరు : కళ్యాణదుర్గం మండల పరిధిలోని తూర్పు కోడిపల్లి గ్రామంలో మంగళవారం నీటితొట్టిలో పడి చిన్నారి మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పు కోడిపల్లికి చెందిన రామాంజినేయులు, అశ్వినికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరిలో ఆఖరి కుమార్తె హితాక్షిశ్రీ (2) ఆడుకుంటూ ఇంటి సమీపంలో ఉన్న నీటి తొట్టిలో ప్రమాదవశాత్తు పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/899/2024 10.11.2025

Canara Bank, Main Branch, Hindu College High School Campus, Guntur District
Versus
M/s. Kumar Cotton Products & others

To
(CD-1) **M/s. Kumar Cotton Products, Rep. by its Partner Sri. G. Purnachandra Rao,** D No.4-5-29/133, 2/3, Vidhyanagar, Guntur District.
(CD-2) **Sri. G. Purnachandra Rao, S/o Sri. Venkata Galeswara Rao,** D No. 4-5-29/133, 2/3, Vidhyanagar, Guntur District.
(CD-3) **Sri. K. Sankara Rao, S/o Sri. Peda Mallaiah,** D No.4-4142/5B, Chandramouli Nagar, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/421/2018** an amount of **Rs.4,95,53,600.18 Ps (Rupees Four Crores Ninety Five Lakhs Fifty Three Thousand Six Hundred and Eighteen Paise Only) minus Rs.38,00,000/- Rs.4,20,40,000/-** (realized by the Bank) along with pendentellite and future interest @11.70 p.a compounded with monthly rests from the date of application i.e. **19.03.2018** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below :

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 10th November 2025)

**(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam**

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/353/2024 26.11.2025

Canara Bank (e-Syndicate Bank), Buckinghampet Branch, Vijayawada, Krishna District
Versus
Sri. Gorantla Venu Gopala Rao & others

To
(CD-1) **Sri. Gorantla Venu Gopala Rao, S/o Sri. Subbaiah,** R/o 501, RR Residency, Benz Circle Vijayawada, Krishna District.
(CD-2) **Smt. Gorantla Sarojini, W/o Sri. Venu Gopala Rao,** R/o 501, RR Residency, Benz Circle Vijayawada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/404/2022** an amount of **Rs.32,21,828.53/- (Rupees Thirty Two Lakhs Twenty One Thousand Eight Hundred Twenty Eight and Fifty Three Paise Only)** along with pendentellite and future interest @15.75% p.a compounded with monthly rests from the date of application i.e. **22.04.2022** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below :

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 26th November 2025)

**(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam**

kotak కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27బికెసి, సి-27, జి-బ్లాక్ బంద్ర కుర్ల కాంప్లెక్స్ బంద్ర (ఈస్ట్) ముంబై-400051.
శాఖా కార్యాలయం: లీగల్ డిపార్ట్‌మెంట్: 6-3-1109/2, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్-500 082.
కార్పొరేట్ నంబర్ L65110MH1985PLC038137, WWW.kotak.com.

స్థిరాస్తి యొక్క ఇ-వేలం మరియు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1) నిబంధనతో చదవబడింది. కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటర్")కి తనఖా పెట్టబడిన / వసూలు చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని (లు) సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి 04-04-2020న తీసుకున్నారని, **21-01-2026న "ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే", "ఎక్కడ ఉందో అలాగే" మరియు "నో రికోర్స్ బేసిస్" ఆధారంగా ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు), హామీదారు (లు) మరియు / లేదా తనఖాదారు (లు) కు నోటీసు ఇవ్వబడింది.** సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన చెల్లింపు/రియలైజేషన్ వరకు కాంట్రాక్టు రేట్ల ప్రకారం సంబంధిత రుణ ఖాతాలకు **01-02-2025 నాటికి రూ.4,11,20,214.00 (నాలుగు కోట్ల పదకొండు లక్షల ఇరవై వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)** సంబంధిత రుణగ్రహీత/తనఖాదారు/లు/గ్యారంటర్/లు అయిన **మెస్సర్స్ వేణు చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ (మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ తెల్లమేకల రామారావు), తెల్లమేకల రామారావు మరియు శ్రీమతి తెల్లమేకల భగ్య లక్ష్మి, దబ్ల్యు/ఓ. శ్రీ తెల్లమేకల రామారావు,** వారికి ఇచ్చిన మరియు ఇచ్చిన రుణాలకు సంబంధించి. వేలానికి ఉంచిన స్థిరాస్తుల వివరాలు/వివరణ, రిజర్వ్ ధర, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ మరియు వేలం షెడ్యూల్ క్రింద పేర్కొనబడ్డాయి:

క్ర. సంఖ్య	తనఖాదారు /ల పేరు	ఇ-వేలానికి ఉంచిన స్థిరాస్తి వివరాలు	ఆన్‌లైన్ బిడ్ దాఖలుకు చివరి తేదీ	ఇ-వేలం తేదీ మరియు సమయం	రిజర్వ్ ధర (రూ)	ధరావత్తు మనీ డిపాజిట్ (ఇఎమ్‌డి)(రూ.)
1	శ్రీ తెల్లమేకల రామారావు	గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, ప్రస్తుతం గుంటూరు న్యూ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం, డో.నెం.177 పరిధిలో ఉన్న వ్యవసాయేతర నివాస ఖాళీ స్థలం అంతా 6-00 సెంట్ల ఎకరాల్లో 2-02 సెంట్ల విస్తీర్ణంలో ఉంది, దీనిలో ప్లాట్ నెం.1 332 1/2 చదరపు గజాలు లేదా 278.00 చదరపు మీటర్ల ఖాళీ ఇంటి స్థలం సరిహద్దులుగా ఉంది: **తూర్పు:** ఇతర భూమి-50.0 అడుగులు **దక్షిణం:** ప్లాట్ నెం.2లోని స్థలం - 71.3 అడుగులు **పశ్చిమం:** 30 అడుగులు. రహదారి వెడల్పు - 34.0 అడుగులు మరియు **ఉత్తరం:** గాడే అపి రెడ్డి మరియు ఇతరుల భూమి - 75.0 అడుగులు. దానిపై ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలు మరియు దానిపై నిర్మించబడిన/నిర్మించబడిన భవనాలు మరియు నిర్మాణాలు సంబంధిత తనఖాల తేదీ నుండి/తర్వాత మరియు వాటికి సంబంధించిన అన్ని చేర్పులు మరియు భూమికి అనుసంధానించబడిన లేదా శాశ్వతంగా భూమికి అనుసంధానించబడిన దేనికైనా, ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటికీ బిగించబడిన అన్ని ఫిక్చర్‌లు, ఫర్నిచర్‌లు మరియు ప్లాంట్ మరియు యంత్రాలతో కలిపి.	మంగళవారం 20-01-2026 సాయంత్రం 04:00 గంటల వరకు	బుధవారం 21-01-2026 మధ్యాహ్నం 01:00 నుండి 02:00 వరకు	రూ. 36,00,000/- (ముప్పై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 3,60,000/- (మూడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)

కింద సంతకం చేసిన వ్యక్తి తన పూర్తి అభీష్టానుసారం మరియు కాబోయే కొనుగోలుదారుల అభ్యర్థన మేరకు, 10-01-2026న మధ్యాహ్నం 01:00 నుండి 02:00 గంటల మధ్య తన అధికృత ప్రతినిధి/ఏజెంట్ ద్వారా పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేయడానికి ఏర్పాటు చేసుకోవచ్చు.

సర్ఫాసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద తేది : 27-03-2023న అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం మెసెర్స్.పూనవల్లా ఫిన్‌కార్ప్ లిమిటెడ్, (ఇకపై అసలు రుణదాత (పిఎఫ్‌ఎల్) గా సూచిస్తారు (ఇకపై అసలు రుణదాత/ పిఎఫ్‌ఎల్ గా సూచిస్తారు) ఆర్థిక సౌకర్యాలు అందించిన తన సొంత/వ్యవహరిస్తున్న ఇఎఆర్‌సి- ట్రస్ట్-ఎస్‌సి-480 (ఇకపై "ఇఎఆర్‌సి" గా సూచిస్తారు) యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న ఈడెల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. ఇఎఆర్‌సి పిఎఫ్‌ఎల్ యొక్క షూస్‌లోకి అడుగుపెట్టింది, మరియు ఆర్థిక ఆస్తులకు సంబంధించి పిఎఫ్‌ఎల్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీ, అలాగే రుణగ్రహీతలు (లు) పొందే ఆర్థిక సహాయానికి సంబంధించి ఇఎఆర్‌సిలో ఉన్న అంతర్లీన సెక్యూరిటీ ఇంట్రస్ట్, హామీలు, ధరావత్తు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఇఎఆర్‌సి దాని అన్ని హక్కులను వినియోగించుకుంటుంది.
డిసెంబర్ 25న జరిగిన మునుపటి ఇ-వేలం బిడ్డర్ల కొరత కారణంగా విఫలమైంది మరియు అందువల్ల 15 రోజుల నోటీసు ఇవ్వబడింది. దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు ధరావత్తు క్రింద పేర్కొనబడ్డాయి.ఇంతకు ముందు జారీ చేసిన వేలం నోటీసును తక్షణమే వెనక్కి తీసుకుంటున్నాము/ఉపసంహరించుకుంటున్నాము మరియు ఈ నోటీసును పరిగణనలోకి తీసుకుంటాము.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ ఆస్తి వివరాలు:

క్ర. సం	రుణ ఖాతా నం/ అమ్ముతున్న సంస్థ	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	29-12-2025 నాటికి మొత్త బకాయి ఐఎన్‌ఆర్‌లలో	రిజర్వ్ ధర (రూపాయలలో)	ధరావత్తు (ఇఎమ్‌డి) రూపాయలలో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా విధం
1.	HL/0219/H/15/000067/పూనవల్ల ఫిన్‌కార్ప్ లిమిటెడ్	1) తుళ్ళూరి వెంకట రమణ (రుణగ్రహీత) 2) తుళ్ళూరి వెంకట కృష్ణ (సహ-రుణగ్రహీత)	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 480	Rs. 9,89,022.11/-	₹ 30,00,000/-	₹ 3,00,000/-	20-01-2026 & 12.00 Noon	భౌతికం

ఆస్తి వివరణ : టిఎస్.నం.779/4, పాత వార్డు నం.9, బ్లాక్ నం.11, ప్లాట్ నం.36, ఆనందపేట, 9 వ లైన్ ఎక్స్‌టెన్షన్, పొన్నూరు రోడ్డు, పాత పవర్ కార్యాలయం వెనుక, మసీదు దగ్గర, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతము, జిల్లా-గుంటూరు, ఆంధ్రప్రదేశ్ పిన్-522001 కవర్‌చేయబడిన విస్తీర్ణత 111 చ.గజాలు లేదా 92.80 చ.మీటర్ల ఖాళీ స్థలం సైట్ సరిహద్దు:తూర్పు: 15 అ.గు.లు.; వెడల్పు రోడ్డు, 29 అ.డు.గు.లు.; దక్షిణం: ప్లాట్ బేరింగ్ నం.37 జె.గిర్జ మాలతి కు చెందినతి, 35 అ.గు.లు.; పడమర: 20 అ.గు.లు.; వెడల్పు రోడ్డు, 2 అ.గు.లు.; ఉత్తరం: ఇతరుల సైట్, 35 అ.గు.లు.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం :

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) "ఈడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్-ఇఎమ్‌డి ఖాతా" పేరుతో డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఆర్‌టిజిఎస్ ద్వారా చేసిన ఇఎమ్‌డి చెల్లింపులు: ఖాతా పేరు: ఈడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్-ఇఎమ్‌డి ఖాతా" ఖాతా సంఖ్య: 000405158602 బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్ ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: IFSC ICIC0000004	
3	బిడ్ల సమర్పణ చివరి తేది	వేలం తేదీకి 1 రోజు ముందు అందింది
4	బిడ్లు సమర్పించాల్సిన స్థలం	1వ అంతస్తు, ఈడల్వీజ్ హౌస్, సిఎస్‌టి రోడ్డు, కలిన, ముంబై- 400098
5	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
6	సంప్రదించాల్సిన వివరాలు	టోల్ ఫ్రీ నంబరు : 18002666540 వెబ్‌సైట్ - (https://auction.edelweissarc.in)
7	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం: గుంటూరు
తేది: 30.12.2025
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss Asset Reconstruction

డిసిబి బ్యాంక్ లిమిటెడ్

DCB BANK

జ్యోతి మ్యాజిస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

డిమాండ్ నోటీసు
సర్ఫాసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద

మీరు, దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) మీ స్థిరాస్తుల (సెక్యూరిటీలు)ను తనఖా పెట్టి డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి లోన్/ల సౌకర్యాన్ని పొందారు. మీ డీఫాల్టీల ఫలితంగా మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ది యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3(1) తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీపై సర్వీస్ ద్వారా ఇందులోని విషయాలు ఇక్కడ ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపబడిన డిమాండ్ నోటీసు మరియు క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి :

క్ర. సం.	రుణగ్రహీత, సహ రుణగ్రహీత/హామీదారుల పేరు మరియు చిరునామా, లోన్ అకౌంట్ నం., లోను మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి చిరునామా	1. డిమాండ్ నోటీసు తేది 2. బకాయి మొత్తం 3. ఎన్‌పిఎ తేది
1	1. మెసెర్స్.బోడి విజయ్ కుమార్, 2. శ్రీ.విజయ్ కుమార్ బోడి, 3. శ్రీమతి. అనూష బోడి అందరి చిరునామా : 3-50, లలిత అమ్మవారి వీధి, కంతారావు మార్కెట్ కొండపల్లి ఇబ్రహీంపట్నం, విజయవాడ-521228. లోన్ అకౌంట్ నం.: 12059200000073/12056500000019 మంజూరైన లోన్ మొత్తం : Rs.29,80,000/-	కృష్ణాజిల్లా, విజయవాడ (తూర్పు), పిన్ కోడ్ నం.520 004, ఎస్‌ఆర్‌ఓ గుణదల పరిధి మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాగిర్ మాచవరం, మారుతీ నగర్, వీరయ్య వీధిలో ఉన్న డో.నం.31-2-5ఎ, ఎన్.టి.ఎస్.నం.35, బ్లాక్ నం.8, రెవెన్యూ వార్డు నం.16 లో "బోడి వీరయ్య ఎన్‌క్లేవ్" శైలి మరియు పేరు క్రింద నిర్మించబడిన ఆ అపార్టుమెంట్‌లోని 2వ అంతస్తులో ఫ్లాట్ నం.301 తో ప్లింత్ ఏరియా 840.0 చ.అ.లు., 100.0 చ.అ.లు. సాధారణ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ లో 100.0 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా తో అవిభక్త వాటా మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 35.10 చ.గ.లు. లేదా 29.34 చ.మీ.లు. బయట 526 2/3 చ.గ.లు. లేదా 440.37 చ.మీ.లు. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై (మున్సిపల్ రోడ్డు), ఉత్తరం : ఫ్లాట్ నం.302, దక్షిణం : ఓపెన్ టు స్కై. (సెక్యూర్డ్ అసెట్స్)	1. 01.12.2025 2. 01 డిసెంబరు, 2025 నాటికి రూ.27,92,499.04/- (ఇరవై ఏడు లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల తొంభై తొమ్మిది రూపాయల నాలుగు పైసలు మాత్రమే) 3. ఎన్‌పిఎ తేది : 25.09.2025
2	1. శ్రీ.జె ప్రకేశ్ రెడ్డి గుడే, 2. శ్రీ. గుడే జ్యోతి, 3. శ్రీ. గుడే ప్రతిభ. అందరి నివాసం : డో.నం.37-2-8/ఎ ప్లాట్ నెం 70 పి ఎన్ టి ఎస్ నెం 33, వార్డు నెం 11 బ్లాక్ నెం 2 బాడవ పేట విజయవాడ, విజయవాడ-520010 లోన్ అకౌంట్ నం.: DRMBVIA00429051 మంజూరైన లోన్ మొత్తం : Rs.10,00,000/-	విజయవాడ ఉపజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రేషన్ లోని విజయవాడ గ్రామం, బాడవ పేటగా తెలిసిన మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క బ్లాక్ నం.2, వార్డు నం.11, బేరింగ్ ఎన్.టి.ఎస్.నం.33 లో ఉన్న స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ తో పాటు అందులోని నిర్మాణాలు ప్లాట్ నం.70 పి, బేరింగ్ డో.నం.37-2-8ఎ తో మూల్యాంకనం నం.213735 మరియు క్రింది విధమైన హద్దులు : తూర్పు: ప్లాట్ నం.70 పి 29'.0", దక్షిణం: రోడ్డు 16'0", పడమర : ప్లాట్ నం.69పి 29'0", ఉత్తరం : ప్లాట్ నం.60పి 16'0". కొలతలు : 50.00 చ.గ.లు. లేదా 41.80 చ.మీ.లు. (సెక్యూర్డ్ అసెట్స్)	1. 02.12.2025 2. 02 డిసెంబరు, 2025 నాటికి రూ.6,47,566.71/- (ఆరు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయల డెభై ఒక్క పైసలు మాత్రమే) 3. ఎన్‌పిఎ తేది: 02.10.2025

మీరు రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని దీనితో చెల్లించవలసి ఉంటుంది. ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు పూర్తిగా పైన పేర్కొన్న విధంగా తదుపరి వడ్డీ విఫలమైతే దిగువసంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీల చట్టం అమలు క్రింద చర్య తీసుకోవలసి ఉంటుంది.
పైన పేర్కొన్న నిబంధనలో నిర్దేశించిన వ్యవధిలోపు సెక్యూర్డ్ అసెట్ రీడీమ్ చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు మీ దృష్టిని ఆహ్వానిస్తున్నాము. పేర్కొన్న చట్టం ప్రకారం సెక్షన్ 13(13) ప్రకారం పైన సూచించిన సెక్యూరిటీలను మా సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకుండా మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి.

తేది : 31.12.2025
ప్రదేశం : కృష్ణ, విజయవాడ
సం/- అధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/144/2025 — **ఫారం-సి** — **ది.24-12-2025**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రెవెన్యూ (ఎల్.ఎ) శాఖ

ఆర్.ఒ.సి. నెం.155/2025/ఎ — **తేది.20-12-2025**

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన పోలవరం మండలం, కోండ్రుకోట, మాధాపురం, కొత్తమామిడి గొంది, తల్లవరం, గాజులగొంది మరియు వాడపల్లి గ్రామములు ముంపునకు గురి అగుచున్నందున నిర్వాసితులకు శ్మశానవాటిక నిర్మాణం నిమిత్తం ఏలూరు జిల్లా, ఎల్.ఎన్.డి.పేట గ్రామం పోలవరం మండలంలోని ఎ. 4.00 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు — మండలం: పోలవరం — గ్రామం: ఎల్.ఎన్.డి.పేట

వ. సంఖ్య	సర్వే నెం.	వివరణ	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7				8
1	702/5	స.పుంజ	2.00	2.00	గంగు రామలక్ష్మి భర్త: అనిల్‌కుమార్	రి.స.నెం. 702/2	రి.స.నెం. 613	రి.స.నెం. 702/6	రి.స.నెం. 702/4	--
	702/6	స.పుంజ	2.00	2.00		రి.స.నెం. 613	రి.స.నెం. 613	రి.స.నెం. 625	రి.స.నెం. 702/5	--
మొత్తం:				4.00						

ఏదైనా పని రోజున పని గంటల (సమయంలో) స్పెసల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆర్.ఎమ్.సి. యూనిట్-1, కొవ్వూరు మరియు వారి సిబ్బందికి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింది పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన ఇతర చర్యలు చేయడానికి స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే అమ్మకం / కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏవిధమైన రుణ భారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే మరియు నష్టపరిహారం, సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న / ప్రభావిత వ్యక్తులందరి క్లయిములను, ఈ ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను రోజులు) లోపు భూమిపై లోపల ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **కె.సతీష్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
ఆర్.ఎం.సి. యూనిట్-1, కొవ్వూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

భీమవరంలో ఆట... పాట... మాట

- అంబరాన్నంటిన శ్రామిక పండగ
- పద పద విశాఖ అంటూ కార్మిక లోకానికి పిలుపు

తీన్మార్ డప్పు వాయిస్తున్న చిన్నారులు

దేశభక్తి గేయాలకు నృత్యం చేస్తున్న కళాకారిణి సిరి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో శ్రామిక ఉత్సవ్ సంబరాలు అంబరాన్నంటాయి. ఆట.. పాట...మాటలతో పద పద విశాఖ అంటూ కార్మికలోకం పిలుపునిచ్చింది. ఒకవైపు కార్మిక జీవిత గాధలతో కనువిప్పు కలిగిస్తూ.. మరోపక్క శ్రమ బాధను మరిచిపోయి సాగించిన నృత్య ప్రదర్శనలు ఆలోచింపజేశాయి. విశాఖలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభ సన్నాహాల్లో భాగంగా భీమవరం మున్సిపల్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రామిక ఉత్సవ్‌ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు ప్రారంభించారు. దేశభక్తి చరిత్ర పుటల్లో ఉన్న అంశాలను జోడించి భీమవరం పట్టణానికి చెందిన సిరి ప్రదర్శించిన భరతనాట్యం ఆలోచింపచేసింది. రిల్లీ బోయ్స్ తీన్మార్ డప్పుల శబ్దాలు, దేశభక్తి గేయాలు, చిన్నారుల డ్యాన్స్‌లు, గ్రూప్ సాంగ్స్ అలరించాయి. ఆటలు, పాటలు, మాటలతో మున్సిపల్ కాలనీ సందడిగా మారింది. కాలనీలో అంతా రెక్కల కష్టంపై జీవిస్తున్న కార్మికులే ఉండటం, వారంతా దీనికి తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. కార్మికులు, స్థానికులు వాళ్ల కష్టాలను, నష్టాలను మరిచి ఆనందంగా గడిపారు. అమరుల త్యాగాలతో ఎరుపెక్కిన పథం అంటూ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చైతన్య ప్రసాద్ ఆలపించిన గేయం కార్మికోద్యమ విశిష్టతను, సిఐటియు గొప్పతనాన్ని చాటిచెప్పింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బివాసుదేవరావు మాట్లాడుతూ.. అఖిలభారత మహాసభ ప్రాధాన్యత, విశిష్టతను వివరించారు. జనవరి నాలుగున నిర్వహించబోయే మహా ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంఠరావు, నీలాపు రాజు, చిన్న పెద్దిరాజు, వరలక్ష్మి, ఏసుబాబు, అప్పన్న, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సినీ నటి రోహిణి, వేదికపై మాదాల రవి, అప్పలనాయుడు, మురళి తదితరులు

చైతన్యమే ఆయుధం

- హక్కులకు 'విప్లవ శంఖం' మోగాలి
- బహుభాషా నటి రోహిణి
- 100 మిసైల్స్ కంటే కళ గొప్పది : మాదాల రవి
- వీనుల విందుగా నాలుగో రోజు 'శ్రామిక ఉత్సవ్'

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'శ్రామిక ప్రజల కష్టాలు, హక్కులపై జరుగుతున్న దాడుల వంటి విషయాలను ఈ వేదికపై మాట్లాడినందుకు చాలా ఆనందంగా ఉంది. అయితే నిజాలు మాట్లాడే వారిని చూసి పాలకులు భయపడుతున్నారు. నేటి (బుధవారం) నుంచి విశాఖలో ఐదు రోజులు జరుగబోయే సిఐటియు జాతీయ మహాసభ విజయవంతం కావాలి. సమాజంలో అతిపెద్ద మార్పునకు దోహదపడాలి. చైతన్యమే ఆయుధం.. హక్కుల కోసం విప్లవ శంఖం మోగాలి' అని బహుభాషా సినీ నటి రోహిణి అన్నారు. మంగళవారం సాయంత్రం విశాఖలోని ఎయు కన్వెన్షన్ సెంటర్ వెనుక గల ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'డ్రగ్స్‌ను వ్యతిరేకిద్దాం.. భవిష్యత్ తరాలను కాపాడుకుందాం' అనే థీమ్‌తో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అధ్యక్షతన జరిగిన 'శ్రామిక ఉత్సవ్'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'నేను కాలేజీ, యూనివర్శిటీల్లో చదువుకోలేదు. సమాజమే నాకు పెద్ద కాలేజీ' అని రోహిణి తెలిపారు. స్త్రీకి పురుషలతో సమానత్వం ఎందుకు లేదని, చిన్ననాటి నుంచే ఎలా మెలగాలో ఇంట్లో చెప్పే పద్ధతులపై ఆలోచన సాగిస్తూ పెరియార్, అంబేద్కర్ వంటి సంస్కరణవాదుల ఆలోచనలతో ప్రభావితమయ్యానన్నారు. అందరూ చదివేస్తే పనిచేసేదెవరని, అందరూ పల్లకీ ఎక్కేస్తే పల్లకీని మోసేది ఎవరనే సమాజంలో ఏనాటి నుంచో చూస్తున్నామని, అయితే పల్లకీ మోసేవారు ఎవ్వరు ? అనే ప్రశ్న కంటే అసలు పల్లకిలో ఆ కొంతమంది ఎందుకు ఎక్కాలి ? అందరూ కలిసే వెళ్లొచ్చు కదా! అని ప్రశ్నించానని ఆమె వివరించారు.

'డప్పుల శబ్దం ప్రజల గుండెల్లో మోగాలని, 'కళ' 100 క్షిపణుల కంటే శక్తివంతమైనదని, సమాజ చైతన్యమే దాని లక్ష్యమని ప్రముఖ సినీ అభ్యుదయ చైతన్యానికి ఆయుధమని కమ్యూనిస్టుల చేతుల్లోనే అది 'విప్లవ శంఖం'గా మోగుతుందన్నారు. తాను సినిమాల్లోకి రావడంతో కొంతమంది తనను వైద్యుడివి కదా సినిమాలు ఎందుకు? అని ప్రశ్నించగా 'ఒక వైద్యుడు మనిషి శరీరంలోని జబ్బును నయం చేస్తాడని, ప్రజా కళాకారుడు సమాజానికి పట్టిన జబ్బుకు వైద్యం చేస్తాడని' అందుకే తాను సినిమాల్లోకి వచ్చానంటూ సమాధానమిచ్చానన్నారు.

సభాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ.. 'ఎక్కడైనా ప్రజా, కార్మిక పోరాటాలు సాగిస్తున్నది ఎర్రజెండాయే'నని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజాగాయకుడు, కవి వంగపండు ప్రసాద్ తనయుడు వంగపండు దుష్యంత్ సభా వేదికపై 'యంత్రమెట్టా నడుస్తు ఉందంటే, పట్టర పట్టు హైలెస్సా..గుంజరా గుంజు హైలెస్సా!...జజ్జనకరి జనారే జనకు జనకు జనారే'! వంటి విప్లవ గీతాలు జనరంజకంగా ఆలపించడంతో చప్పట్లు మార్మోగాయి. శ్రమ అవార్డును ఉత్తరాంధ్ర కవి, రచయిత అట్టాడ అప్పలనాయుడకు రోహిణి, రవి అందజేశారు. సభా వేదికపై సిఐటియు కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి, అఖిల భారత కార్యదర్శి మీనాక్షి సుందరం, నాయకురాలు బేబీరాణి ఉన్నారు.

మహాసభ హాలును అలంకరిస్తున్న కళాకారులు

నంద్యాల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

శ్రామికులారా కదలండి..విశాఖకు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'ఓ ఆటో, రిక్షా, శ్రామిక, కర్షక అన్నా'...మహాసభ విజయవంతానికి కృషి చేయండి అంటూ నంద్యాలలో సాగిన బైక్ ర్యాలీ నగర వాసుల్లో ఆలోచన, ఉత్తేజాన్ని నింపింది. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరిస్తూ, తమ తక్షణ కర్తవ్యాన్ని, సాధించుకోవాల్సిన హక్కుల గురించి వివరించారు. ర్యాలీ సాగిన ప్రతి సెంటర్‌లోనూ కార్మికుల్లో ఉత్తేజాన్ని నింపారు. జవనరి నాలుగన విశాఖలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు ఆఫీసు నుంచి సాగిన ర్యాలీ జనరల్ హాస్పిటల్, తహశీల్దార్ ఆఫీస్, పద్మావతి నగర్ ఆర్చి, మున్సిపల్ ఆఫీసు, ఆర్‌టిసి బస్టాండు, బంగారు అంగళ్లు వీధి, గాంధీ చౌక్ సెంటర్ మీదుగా ఆత్మకురు బస్టాండు గంగాహోటల్ వరకు సాగింది. ఈ ప్రదర్శనలో సిఐటియు జెండాలు, ఎర్రకండువాలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శన పట్టణ ప్రజలను ఆలోచింపజేసింది.

కాకినాడలో భానుగుడి సెంటర్ వద్ద కార్మికుల ర్యాలీ

శ్రామిక మహిళల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మహాసభ జయప్రదానికి తాము సైతం అంటూ శ్రామిక మహిళలు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. సిఐటియు జెండాలను ద్విచక్ర వాహనాలకు కట్టుకుని 'సిఐటియు జిందాబాద్', 'హలో కార్మిక...చలో విశాఖ' అంటూ నినదిస్తూ ముందుకు సాగారు. కాకినాడ జిల్లాలో జరిగిన ఈ ర్యాలీలు కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపాయి. కాకినాడలో భానుగుడి సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జగన్నాథపురం, దేవాలయం వీధి, బాలాజీ చెరువు సెంటర్ల మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడు మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు.

CITU
18th ALL INDIA CONFERENCE
2025 DEC 31 2026 JAN 4, VISAKHAPATNAM

మేము సైతం అంటూ అంగన్‌వాడీల ప్రచారం

ప్రజాశక్తి-అనకాపల్లి (అనకాపల్లి జిల్లా)

సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ అనకాపల్లిలో అంగవ్‌వాడీ వర్కర్లు ప్రచారం చేశారు. ఈ మహాసభల్లో అంగన్‌వాడీల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపొందించనున్నారని, అందుకు తగ్గట్లు తమ వంతు కృషి, మహాసభ విజయవంతానికి విశాఖకు తరలిరావాలని యూనియన్ నాయకులు కోరారు. జనవరి నాలుగన భారీ బహిరంగ సభకు అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రచారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

విశాఖ ఎయిర్‌పోర్టులో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి క్రిస్టస్ చరలాంబస్‌కు సాదర స్వాగతం పలుకుతున్న సిఐటియు అఖిల భారత నాయకులు స్వదేశ్ దేవరాయ్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు.

ఆటో ర్యాలీ

ప్రజాశక్తి - దత్తిరాజేరు

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలో ఆటో, బైక్ ర్యాలీలు నిర్వహించారు. దారి పొడవునా సిఐటియు మహాసభ ఆవశ్యకతను తెలియజేస్తూ ముందుకు కదిలారు. పద పద కార్మిక...విశాఖకు అంటూ...కార్మికుల్లో ఉత్తేజాన్ని నింపారు. జనవరి నాలుగన జరిగే ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. దత్తిరాజేరు మండలం మానాపురం నుంచి కోమటిపల్లి జంక్షన్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. గరివిడి మండలంలో గరివిడి గేటు సెంటర్ నుంచి చీపురుపల్లి ఆర్‌డిఒ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్కవరపుకోట, బొబ్బిలి, సంతకవిటి, భోగాపురం మండలాల్లోని పలు గ్రామాల్లో ఆటోల ద్వారా ప్రచారం చేశారు. పార్వతీపురం మన్యంజిల్లా గరుగుబిల్లిలో పంచాయతీ కార్మికులు, గ్రామ రెవెన్యూ సహాయకుల ఉమ్మడి సమావేశం నిర్వహించి, చలో విశాఖకు సమాయత్తం చేశారు.

దత్తిరాజేరు మండలంలో ఆటో ర్యాలీ

ప్రమాదాల్లో కొండంత అండ

- కార్మికులకు ధీమాగా సిఐటియు
- ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి మహాసభకు కదులుతున్న కార్మికులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కార్మిక వర్గానికి సిఐటియు కొండంత అండగా నిలుస్తోంది. కార్మికులు నిత్యం ఎదుర్కొనే సమస్యలతోపాటు పరిశ్రమల ప్రమాదాల్లో కార్మికులు మరణించినప్పుడు బాధిత కుటుంబాల తరపున సిఐటియు అలుపెరుగని పోరాటం చేస్తోంది. యాజమాన్యాల తలలు వంచి ఆయా కుటుంబాలకు పరిహారం అందించేందుకు పోరు సాగిస్తోంది.

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు తొమ్మిది లక్షల వరకూ కార్మికులు ఉన్నారు. సిఐటియు చేస్తున్న పోరాటాలు కార్మికుల్లో ఎనలేని విశ్వాసాన్ని, ఆత్మస్థయిర్యాన్ని నింపుతున్నాయి. దీంతో సిఐటియు మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావడానికి వీరు సిద్ధమవుతున్నారు. గడిచిన నాలుగేళ్లలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలోని పరిశ్రమల్లో అనేక ప్రమాదాలు జరిగి దాదాపు 18 మందికిపైగా కార్మికులు మృతి చెందారు. వీరికి న్యాయం చేయడానికి సిఐటియు అలుపెరగని పోరాటం చేసింది. 2022 ఏప్రిల్ 14న ఏలూరు జిల్లా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలోని ఫోరెస్ (పారాసిట్మల్ కెమికల్ ఫౌడర్ తయారీ) కంపెనీలోని రియాక్టర్ పేలుడుతో పది మంది కార్మికులు మృతి చెందారు. సిఐటియు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ అనేక రోజులపాటు అలుపెరగని పోరాటం సాగింది. దీంతో దిగొచ్చిన ప్రభుత్వం యాజమాన్యంతో మాట్లాడి ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం అందించింది. 2022 డిసెంబర్ 21న పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం శివారు పెంటపాడు మండలం పత్తిపాడు గ్రామ పరిధిలో ఉన్న ఫుడ్‌ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిగంట్ల మల్లికార్జునరావు అనే కార్మికుడు కాలి బూడిదైపోయాడు. సిఐటియు సాగించిన పోరుతో ఆ కుటుంబానికి యాజమాన్యం రూ.50 లక్షలు పరిహారం ఇచ్చింది. 2024లో ఉంగుటూరు మండలం ఎర్రమిల్లిపాడులోని సుగుణ చికెన్ ఫీడ్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో బీహార్‌కు చెందిన వలస కార్మికుడు ధర్మేంద్రకుమార్ మృతి చెందాడు. దీంతో సిఐటియు సాగించిన పోరాటంతో రూ.15.59 లక్షల పరిహారం దక్కింది. చింతలపూడి మండలం సీతానగరంలో 2023లో గోద్రెజ్ పామాయిల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ ఒడిశ్శాకు చెందిన కార్మికుడు సోహైల్‌శెట్టి మరణించారు. సిఐటియు పోరాట ఫలితంగా రూ.7.40 లక్షల పరిహారం మృతుని కుటుంబానికి అందింది. నెక్కలగూడెం కుశలవ పరిశ్రమలో కె.శ్రీనివాస్ ప్రమాదవశాత్తూ మరణించడంతో కార్మికుని కుటుంబానికి రూ.40 లక్షల పరిహారం సిఐటియు అండతో లభించింది. ముదినేపల్లి మండలం చిగురుకోటలోని పరిశ్రమలో పని చేస్తూ అనారోగ్యంతో కార్మికుడు హాస్పటల్‌లో మృతి చెందగా కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియు సాగించిన ఆందోళనతో రూ.ఏడు లక్షల పరిహారం యాజమాన్యం ఇచ్చింది. జంగారెడ్డిగూడెం ప్రాంతంలో శ్రీనివాస సామిల్లు పరిశ్రమలో విద్యుదాఘాతానికి మృతి చెందిన కార్మికుని కుటుంబానికి సిఐటియు పోరాట ఫలితంగా రూ.ఐదు లక్షలు పరిహారం అందింది. నూజివీడు మండలం గొల్లపల్లి పామాయిల్ ప్యాక్టరీలో విద్యుదాఘాతంతో మృతి చెందిన కార్మికునికి రూ.పది లక్షలు పరిహారం ఇప్పించేలా సిఐటియు కృషి చేసింది. నిడమర్రు మండలం బువనపల్లి ఐస్ ఫ్యాక్టరీలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన కార్మికునికి కుటుంబానికి రూ.ఐదు లక్షల పరిహారం వచ్చేలా సిఐటియ కృషి చేసింది. రెండు జిల్లాల్లో ప్రమాదంలో మరణించిన అనేక కార్మిక కుటుంబాలకు సిఐటియు కొండంత అండగా నిలుస్తూ ముందుకు సాగుతోంది. ఇవే కాకుండా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతోంది. ఈ కృషిని కార్మికులు ప్రస్తుతం గుర్తుచేసుకుంటున్నారు. సిఐటియు అఖిలభారత మహాసభ ర్యాలీలో పాల్గొనేందుకు కార్మికులంతా తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

ఎఫ్‌ఎఫ్‌ఎఫ్ ప్లాంట్‌లో ఎగసిపడిన మంటలు

తాడేపల్లిగూడెంలోని ఎఫ్‌ఎఫ్‌ఎఫ్ పరిశ్రమలో దగ్ధమైన ప్లాంట్

గుంటూరులో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - గుంటూరు

సిఐటియు జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తూ గుంటూరులో సిఐటియు నేతలు విస్తృత ప్రచారం చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఎదుర్కొంటున్న ఇక్కట్లు తెలియజేస్తూ నేటి నుండి విశాఖలో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు, తాడేపల్లి, మేడికొండూరు తదితర ప్రాంతాల్లో సిఐటియు మహాసభ ఆవశ్యకతను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టారు. గుంటూరు జిల్లా తెనాలిలో జాతాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

కర్నూలులో కార్మిక హోరు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహాసభ జయప్రదం కోరుతూ ఉద్యమ నినాదంతో కార్మికులు ముందుకు కదిలారు. మహాసభల్లో తామూ భాగస్వాములం అవుతామంటూ సిఐటియు జెండాలు చేతబట్టుకుని శ్రామికులు సంసిద్ధమయ్యారు. మహాసభ విజయవంతానికి కర్నూలులో చేపట్టిన జీతాకు కర్షకుల నుంచి విశేష స్పందన లభించింది. సోమవారం కర్నూలు కొత్త బస్టాండులో ప్రారంభమైన జీపు జాతా గూడూరు, కోడుమూరు, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, ఆస్పరి, దేవనకొండ, వెల్దుర్తి మండలాల మీదుగా మంగళవారం కర్నూలు చెన్నమ్మ సర్కిల్ వద్ద ముగిసింది. ముగింపు జాతానుద్దేశించి నాయకులు చేసిన ప్రసంగం కార్మికుల్లో ఉత్తేజాన్ని నింపింది. కార్మికులు సాధించుకున్న హక్కులను నాలుగుకోడ్లుగా మార్చడాన్ని కార్మికులకు, ప్రజలకు అర్థమయ్యేలా నాయకులు వివరించారు. సిఐటియు ఉద్యమ ప్రస్థానాన్ని, పోరాడి సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు వెన్నంటే ఉంటామని కార్మికులు, ప్రజలు నినాదాలు చేశారు.

కర్నూలు చెన్నమ్మ సర్కిల్‌లో జాతా ముగింపు సందర్భంగా మాట్లాడుతున్న సిఐటియు నేత సాయిబాబా

హలో కార్మికా చలో విశాఖ

అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేటలోని అల్లూరి సమాధి నుంచి ప్రారంభమైన అల్లూరి స్మారక జ్యోతి యాత్ర

'అల్లూరి స్మారకజ్యోతి' యాత్ర ప్రారంభం

- తొలి రోజు కృష్ణదేవి పేట నుంచి అనకాపల్లి వరకూ..

ప్రజాశక్తి - అనకాపల్లి జిల్లా విలేకరులు

బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన విప్లవ జ్యోతి అల్లూరి నడియాడిన నేలపై ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ అల్లూరి స్మారక జ్యోతి యాత్రను అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి సీతారామరాజు పార్కు నుంచి మంగళవారం ప్రారంభించారు. యాత్ర ప్రారంభానికి ముందు స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సమాధి వద్ద ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ.. ఈ స్మారక జ్యోతి యాత్ర పలు మండలాల గుండా సాగుతూ.. ప్రజలను ఉత్తేజం చేస్తూ విశాఖపట్నంలో గల మహాసభ ప్రాంగణానికి చేరుకుంటుందన్నారు. భవిష్యత్తు పోరాటాలకు ఉత్తేజాన్ని కలిగించేందుకు ఈ అల్లూరి స్మారక జ్యోతి యాత్రను చేపట్టామన్నారు. నర్సీపట్నంలో ముఠా కార్మికులు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాకవరపాలెం, కశింకోట మండలాలగుండా సాగి రాత్రికి అనకాపల్లి చేరుకుంది. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివి.శ్రీనివాసరావు, ఆర్.శంకరరావు, ప్రజా సంఘాల నాయకులు ఈరెల్లి చిరంజీవి, కె.రామకృష్ణ, సామ్రాజ్యం, దాకారపు శ్రీనివాసరావు, డిడి.వరలక్ష్మి, గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.

కదిలిన జాతాలు జ్యోతులు

నెల్లూరు నుండి పెంచలయ్య స్మారక జ్యోతి

ప్రజాశక్తి - నెల్లూరు

గంజాయిపై చేసిన పోరాటంలో అమానుష హత్యాకాండకు గురైన పెంచలయ్య స్మారక జ్యోతి నెల్లూరు నుండి విశాఖ సిఐటియు మహాసభకు బయలుదేరింది. గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతను చైతన్య పరిస్తూ నలుగురిలో స్ఫూర్తినింపిన పెంచలయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చిన సిఐటియు రాష్ట్ర కమిటీ దానికి చిహ్నంగా పెంచలయ్య స్మారక జ్యోతిని మహాసభ వద్దకు తీసుకుపోవాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంగళవారం నెల్లూరు ఆర్‌డిటి కాలనీలోని ఆయన స్వగృహం నుంచి స్మారక జ్యోతిని తీసుకువెళ్లారు. ముందుగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు జ్యోతిని వెలిగించారు. వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండా ప్రసాద్, పెంచల నరసయ్య, సురేష్, సుధాకర్, అబ్దుల్ అజీజ్, కోటేశ్వరరావు, ఖాజావలి, షాహినా బేగం, మౌళి, చైతన్య , రాజా తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులోని ఆర్‌డిటి కాలనీ నుంచి జ్యోతిని తరలిస్తున్న సిఐటియు నాయకులు

వీర గున్నమ్మ స్థూపం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

మందసలో వీర గున్నమ్మ జాతా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పీడన, దోపిడీ, వెట్టిచాకిరీపై జమీందారులకు వ్యతిరేకంగా పోరాడి, బ్రిటిష్ పోలీసులను ప్రతిఘటించిన వీరనారి సాసుమాను గున్నమ్మ పోరాట స్ఫూర్తితో సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా జీపు జాతా చేపట్టారు. తొలుత శ్రీకాకుళం జిల్లా మందసలోని విప్లవ వీరనారి వీర గున్నమ్మ స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జాతాను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ జాతా మందస, పలాస, టెక్కలి, కోటబొమ్మాళి, నరసన్నపేట, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో సాగింది. సారంగపురం, మందస బస్టాండ్, కాశీబుగ్గ బస్టాండ్, టెక్కలి కారు స్టాండ్, కోటబొమ్మాళి, నరసన్నపేట, శ్రీకాకుళం పాతబస్టాండ్, చిలకపాలెం కూడలి, రణస్థలం సాయి జూనియర్ కళాశాల, పైడిభీమవరంలోని అరబిందో పరిశ్రమ వద్ద సభలు నిర్వహించారు. ప్రచార జాతాకు కార్మికుల నుంచి విశేష స్పందన లభించింది. జాతాలో సిఐటియు సీనియర్ నాయకులు మట్ట ఖగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మహాలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం

తరతరాల చరిత్రలో..

శ్రామిక ఉత్సవ్‌లో ఆకట్టుకుంటున్న కళారూపాలు

ప్రజాశక్తి - భీమునిపట్నం (విశాఖపట్నం)

సిఐటియు అఖిల భారత మహాసభ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శ్రామిక ఉత్సవ్‌లో భాగంగా తలపెట్టిన కళా, సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నాగభైరవ కోటేశ్వరరావు రాసిన, ప్రజానాట్య మండలి కళాకారులు అప్పన్న ఆధ్వర్యంలో కళాకారులు పాడిన 'ఇదే ఇదే నా దేశం, ఇదే ఆంధ్ర దేశం, తరతరాల చరిత్రలో తడిసిన సందేశం' పాట సభికులను ఉత్సాహ పరిచింది. శాతవాహనుల శౌర్యం, కాకతీయుల సంగ్రామం, త్యాగరాజు గానం తదితర అంశాలను జోడించి పాడిన పాట ఆలోచింపజేసింది. హంపి, అమరావతి, గోదావరి, కృష్ణ విశిష్టత.. కూచిపూడి నృత్యం ప్రత్యేకత..సంస్కృతీ సౌరభం వెల్లివిరిసిన నేపథ్యాన్ని ఈ పాటలో పొందుపరిచారు. జివిఎంసి, విశాఖ డప్పు కళాకారుల 'తీన్‌మార్' ఆకట్టుకుంది. విశాఖ జిల్లా ఆశా కార్యకర్తలు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది రాజేశ్వరి బృందం చిన్నారులు ప్రదర్శించిన క్లాసికల్ డ్యాన్స్ అబ్బురపరిచింది. అంగన్‌వాడీ ఉద్యమాన్ని ఉదహరిస్తూ జగన్ పాడిన 'పట్టు పట్టక్క.. జెండా పట్టక్క.. సిఐటియు నీకు నాకు అండ దండక్క' పాట సిఐటియు విశిష్టతను వివరించింది.

'పట్టు పట్టక్క.. జెండా పట్టక్క.. సిఐటియు నీకు నాకు అండ దండక్క'

విశాఖకు చేరుకున్న హర్యానా, బెంగాల్ ప్రతినిధులు

'కష్టజీవి'కి తోడుగా ఉంటాం

చర్చాగోష్టిలో మాట్లాడుతున్న ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు

- చర్చాగోష్టిలో కవులు, రచయితలు

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి

'కష్టజీవువి'కి కుడి, ఎడమ నిలిచేది కవులేనని పలువురు రచయితలు పేర్కొన్నారు. ఈ విషయాన్ని శ్రీశ్రీ ఎంతో చక్కగా చమత్కరించారని గుర్తు చేశారు. వీరి భావాలను జనాల్లోకి తీసుకెళ్లిన వారే నిజమైన కళాకారులేనని అభిప్రాయపడ్డారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా విశాఖలోని ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కార్మిక ఉత్సవ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన శ్రామిక సాహితీవేదికపై 'అభ్యుదయ సాహిత్య భావధార' అనే అంశంపై మంగళవారం చర్చా గోష్టి నిర్వహించారు. విశాఖ జిల్లా అరసం అధ్యక్షులు ఉప్పల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సభలో సినీ నటుడు, నిర్మాత, మా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాదాల రవి, ప్రముఖ బహుభాషా సినీ నటి, తమిళనాడు అభ్యుదయ రచయితల సంఘం గౌరవాధ్యక్షులు రోహిణి, అట్టాడ అప్పలనాయుడు, కవి, రచయిత డాక్టర్ జివిఎస్ జయపాలరావు, అరసం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు సర్వసిద్ధి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ.. కళ కోసమో, కాసుల కోసమో కాదని, ప్రజల్లో సామాజిక చైతన్యం కోసమని అభిప్రాయపడ్డారు. 'తెలుగు వీరలేవరా'... అంటూ మహా కవి శ్రీశ్రీ విశాఖ నుంచే ప్రజలను చైతన్య పర్చారని గుర్తుచేశారు. రోషిణి మాట్లాడుతూ... శ్రమ విలువ, కష్టం సమాజానికి తెలియజేయడమే కళాకారుల ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. ఈ విషయం తెలియజేసేందుకే శ్రామిక ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విశాఖ వచ్చానని అన్నారు. నిజం నిప్పులాంటిదని, దాన్ని దాయడం ఎవ్వరి తరమూ కాదని అన్నారు. తాను కూడా సందర్భానుసారంగా శాస్త్రీయ దృక్పథంతో ప్రచారం చేసేందుకు వెనుకాడబోనని అన్నారు.

విజ్ఞానం.. వికాసం

'శ్రామిక ఉత్సవ్' లో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఆనందపురం విలేకరులు

మతం ముసుగులో మూఢత్వం చెలరేగుతున్న వేళ, కార్మిక లోకం విజ్ఞాన వికాసంపై దృష్టి సారించింది. సిఐటియు మహాసభ సందర్భంగా శ్రామిక ఉత్సవ్‌లో ప్రత్యేకంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌ను చేసేందుకు. విశాఖలోని పలు కళాశాలలు, స్కూళ్లకు చెందిన విద్యార్థులు బారులు తీరుతున్నారు. తగరపువలస ఎన్‌ఆర్‌ఐ విద్యార్థులు, మెడికల్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన లైవ్ డెమోలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సిఐటియు ప్రథమ మహాసభ నుంచి నేటి వరకూ జరిగిన మహాసభల్లో ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శుల వివరాలను తెలియచేస్తూ రైలు ప్రాజెక్టును తయారు చేశారు. ఐక్యత, శక్తిని వివరిస్తూ అన్ని గాజు పెంకులనూ సమూహంగా ఏర్పాటు చేసి నడిస్తే ఎలాంటి హానీ జరగదని, ఒక్క గాజు పెంకుపై నడిస్తే మాత్రం ప్రమాదం జరిగే అవకాశం ఉందని జెవివి ప్రతినిధులు వివరించారు. మేకులను సమూహంగా అమర్చి వాటిపై కూర్చుంటే హాని కలగదని, ఒక్క మేకుపై కూర్చుంటే ప్రమాదం జరుగుతుందనే ప్రయోగాలు.. ఐక్యత ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేశాయి. గాజు పెంకులపై నడిచేందుకు, మేకులపై కూర్చునేందుకు యువత ఆసక్తి కనబరిచారు. 'మాయ లేదు, మంత్రం లేదు' అనే సందేశంతో నిర్వహించిన మ్యాజిక్ షో అందరినీ ఆకట్టుకుంటోంది. జన విజ్ఞాన వేదిక నాయకులు మ్యాజిక్ షో నిర్వహించి, అందులోని రహస్యాలను శాస్త్రీయంగా వివరిస్తూ ప్రేక్షకుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తున్నారు. నీళ్లు లేకుండానే సీసాలో నీళ్లు రావడం, గాలిలో నుంచి పూలు పుట్టించడం, కాగితాలు తానుగా మండటం, తెల్ల కాగితాలపై అక్షరాలు కనిపించడం వంటి ప్రయోగాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు శాస్త్రీయ అవగాహన అవసరమని జెవివి ప్రతినిధులు తమ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ప్రింటింగ్‌లో నూతన పోకడలు రోజు రోజుకూ వస్తున్న నేపథ్యంలో 3డి ప్రింటింగ్ మిషన్‌ను ఇక్కడ ఏర్పాటు చేసి అది ఏ విధంగా పనిచేస్తుందో అవగాహన కల్పించారు. పెట్రోల్, డీజిల్ వినియోగం వల్ల ప్రయోజనం ఉన్నప్పటికీ, అధికంగా వీటిని వినియోగిస్తే వచ్చే కాలుష్యం మానవాళికి హానికరమని, దీనికి ప్రత్యామ్నాయం ఉందని నిరూపించే విధంగా కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ఏర్పాటు చేసిన కస్పర్సెన్ ఎనర్జీ యూనిట్ ప్రాజెక్టు విజ్ఞానదాయకంగా నిలుస్తోంది. గాయత్రి పరిషత్ జివిపి మెడికల్ కాలేజీ విద్యార్థులు మానవ శరీరంలో వివిధ భాగాలు ఏ విధంగా పనిచేస్తాయనే ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థ, మెదడు, శరీరంలోని వివిధ భాగాల పనితీరును విద్యార్థులు చక్కగా వివరిస్తున్నారు. గుండె జబ్బులు అధికంగా రావడానికిగల కారణాలు గురించి వివరించే ప్రాజెక్టు తగరపువలస ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కాలేజీ విద్యార్థులు ఏర్పాటు చేశారు. సుగర్ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వచ్చిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సైన్స్ ప్రాధాన్యతను కళ్లకు కట్టినట్టు ఈ ఎగ్జిబిషన్ తెలియచేస్తోంది.

సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న నగర వాసులు, విద్యార్థులు

విశాఖ సాగర తీరంలో కదం తొక్కుతున్న రెడ్ డ్రెస్ వలంటీర్లు

విశాఖ తీరాన ఎర్రదండు కవాతు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖ సాగర తీరం అరుణమయమైంది. సిఐటియు 18వ అఖిల భారత మహాసభను పురస్కరించుకుని విశాఖ సాగర తీరంలో తలపెట్టిన రెడ్‌డ్రెస్ వలంటీర్ల కవాతుతో బీచ్ రోడ్డు ఎరుపు రంగును పులుముకుంది. స్థానిక కాళీమాత గుడి వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమం మహాసభ ప్రాంగణమైన ఎయు కన్వెన్షన్ హాల్ వరకు సాగింది. సూర్యోదయం వేళ ఒకవైపు ఎర్రని భానుడు, మరోవైపు క్రమశిక్షణతో కదులుతున్న ఎర్ర సైన్యం.. రెండింటినీ ఇలా చూడటం గొప్ప అనుభూతిని ఇచ్చిందని ప్రజానీకం కొనియాడారు. ఈ కవాతులో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, కోశాధికారి కెఆర్‌కె.మూర్తి, నేతలు కె.లోకనాథం, కె.శ్రీనివాస్, పి.మణి, ఐద్వా జాతీయ నాయకులు డి.రమాదేవి పాల్గొన్నారు.

4న మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలి

కవాతులో పాల్గొన్న వారిని ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా జనవరి నాలుగన విశాఖలో జరిగే కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు అఖిల భారత మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68